

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వర్జీనియా పొగాకు కొనుగోలుపై మంత్రి కింజరాపు సమీక్ష



10



## ఎంటర్‌ప్రెన్యూర్లుగా రైతు కుటుంబాలు

- అదనపు ఆదాయం పొందేలా పారిశ్రామికీకరణ
- ఆ దిశగా ఎదిగేలా పెట్టుబడులను ఆకర్షించాలి
- ఇథనాల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రోత్సహించాలి
- పర్యాటకంలో 100 టూరిస్ట్ స్పాట్లలో
- ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటయ్యేలా చూడాలి
- 19వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.9,076 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 10,531 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం

3

రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేలా ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగేందుకు పారిశ్రామికీకరణ జరగాలని..ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా ఇథనాల్ తయారీ రంగంలో వచ్చే అన్ని పెట్టుబడులను ప్రోత్సహించాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11 ప్రాజెక్టులకు సంబంధించి రూ.9,076.11 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. దీంతో 10,531 ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయి.



# ల్యాండ్ పూలింగ్ రైతులకు భారీ ఊరట

- రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ
- జనవరి 6లోపు తీసుకున్న వారికి వర్తింపు
- కొత్తగా భూమిలిచ్చే వారికి రూ.40 వేలు కౌలు
- గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి
- నెలకు రూ.10 వేలకు అద్దె భత్యం పెంపు
- టౌన్‌షిప్‌లలో పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మాణం
- సీఆర్డీఏ 63వ అథారిటీలో కీలక నిర్ణయాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం

2

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 63వ అథారిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2024 జూన్ 12వ తేదీ నుంచి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతులకు ఎకరానికి రూ.40 వేల వరకు ఏడాదికి కౌలు ఇచ్చేందుకు ఆమోదించారు. ట్రంక్ రోడ్ల నిర్మాణం కారణంగా గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయే కుటుంబాలకు ఒక సంవత్సరం పాటు అద్దె భత్యాన్ని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ అథారిటీ ఆమోదం తెలిపింది. వివిధ ప్రాజెక్టుల కోసం కొత్తగా ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతుల కుటుంబాలకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ వర్తింపజేయాలని నిర్ణయించారు.

# ఏపీలో ఈవీ సెమీ కండక్టర్స్ హబ్




దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా మూడోరోజు మంత్రి నారా లోకేష్ ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. హ్యుందాయ్ మోబిస్, శాంసంగ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, అపాక్ట్, ఎల్జీ కెమ్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈవీ సెమీ కండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ మోబిస్ ప్రతినిధులను విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఒక డిస్‌ప్లే ఫ్యాబ్‌ను ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని శాంసంగ్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో కోరారు.

- తిరుపతి/అనంతపురం సమీపంలో బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం
- డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలి
- హ్యుందాయ్ మోబిస్,


4

- శాంసంగ్ ప్రతినిధులతో లోకేష్ కీలక చర్చలు
- మూడోరోజు దక్షిణకొరియా పర్యటన
- అంతర్జాతీయ సంస్థలతో వరుస భేటీలు

## రేపు బనగానపల్లెకు సీఎం చంద్రబాబు

మీ భూమి- మీహక్కు కార్యక్రమానికి హాజరు

రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



3

మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. రీ సర్వే ప్రక్రియ పూర్త యిన గ్రామాల్లోని రైతులు, భూ యజమానులకు బనగానపల్లెలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారు.

## షెడ్యూల్ ప్రకారమే పోలవరం



14



2


## దేశంలోనే బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా భోగాపురం



# ల్యాండ్ పూలింగ్ రైతులకు భారీ ఊరట

- **రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ**
- **జనవరి 6లోపు తీసుకున్న వారికి వర్తింపు**
- **కొత్తగా భూములిచ్చే వారికి రూ.40 వేలు కౌలు**
- **గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి**
- **నెలకు రూ.10 వేలకు అద్దె భత్యం పెంపు**
- **టౌన్‌షిప్‌లలో పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మాణం**
- **సీఆర్డీఏ 63వ అథారిటీలో కీలక నిర్ణయాలు**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం**

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్ష తన సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 63వ అథారిటీ సమా వేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ల్యాండ్ పూలింగ్ రైతులకు కౌలు యాన్యుటీ పెంపు, కొత్తగా పూలింగ్‌లో భూముల చ్చే రైతులకు రుణమాఫీ, గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయే వారికి మెరుగైన పునరావాసం-అద్దెభత్యం, టౌన్‌షిప్‌లలో అంత ర్జాతీయ పాఠశాలలు, ఆసుపత్రుల ఏర్పాటు వంటి అంశాలకు ఆమోదం లభించింది. సమావేశం అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వివరాలను వెల్లడించారు.



**ప్రతి ఏడాది రైతులకు కౌలు పెంపు**

ప్రభుత్వం ఏర్పడిన 2024 జూన్ 12వ తేదీ నుంచి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతులకు ఎకరానికి రూ.40 వేల వరకు ఏడాదికి కౌలు అందించేందుకు ఆమోదించారు. భూము లు అప్పగించిన తేదీ నుంచి పదేళ్ల పాటు ఈ యాన్యుటీ అమలులో ఉంటుంది. ప్రతి ఏడాది జరీబు భూములకు ఎకరానికి రూ.5 వేల చొప్పున, మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున యాన్యుటీ పెరగనుంది. 2014 నుంచి 2019 మధ్య భూములు ఇచ్చిన రైతులకు గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు రాజధాని అభివృ ద్ధి నిలిచిపోవడంతో నష్టపోయారు. అందుకే వారికి గతంలో నిర్ణయించిన 10 ఏళ్ల యాన్యుటీని మరో ఐదేళ్లు పొడిగించి మొత్తం 15 సంవత్సరాల పాటు కౌలు అందించేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

**భూములు కోల్పోయే వారికి అద్దెభత్యం పెంపు**

ట్రంక్ రోడ్ల నిర్మాణం కారణంగా గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయే కుటుంబాలకు అదే గ్రామంలో సమాన విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ప్లాట్లు కేటాయిస్తారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు ఒక సంవత్సరం పాటు అద్దె భత్యాన్ని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ అథారిటీ ఆమోదం తెలిపింది.

**వ్యవసాయ రుణాల మాఫీకి నిర్ణయం**

ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ ఇండస్ట్రీస్ తదితర ప్రాజెక్టుల కోసం కొత్తగా ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతుల కుటుంబాలకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ వర్తింపజేయాలని నిర్ణయించారు. గతంలో అమలు చేసిన నిబంధనలనే కొనసాగిస్తూ 2026 జనవరి 6లోపు తీసుకు న్న వ్యవసాయ రుణాలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుంది.

**దేవాదాయ శాఖకు రూ.159 కోట్ల పరిహారం**

ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ పరిధిలోని 307 ఎకరాల ఇనాం దేవాదాయ శాఖ భూముల బదిలీ కోసం దేవాదాయ శాఖకు రూ.159 కోట్ల పరిహారం చెల్లించేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. కోర్టు అనుమతులతో ఈ ప్రక్రియ పూర్తి చేసి భూము లను సీఆర్డీఏకు బదిలీ చేయనున్నారు.

**పలు సంస్థలకు భూ కేటాయింపులు**

అమరావతిలో ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక అక్వేరి యం, కార్యాలయం నిర్మాణానికి రెండు ఎకరాల భూమి కేటా యించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు మొత్తం 7.42 ఎకరాలు, ఈశా ఫౌండేషన్‌కు భూమితో పాటు పార్కు వినియోగ హక్కులు, పార్కు నిర్వహణ బాధ్యతలు, సీఐఐకు నాలుగు ఎకరాల భూమి కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న 25 టౌన్‌షిప్‌లలో ప్రతి టౌన్‌షిప్‌లో ఒక జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయి పాఠశాల, ఒక ఆధునిక ఆసుపత్రి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**సీడ్ యాక్సిస్ రోడ్డుకు భూములివ్వకపోతే భూసేకరణ**

సీడ్ యాక్సిస్ రోడ్డుకు అవసరమైన భూముల విషయంలో ప్రభుత్వం ఇక ఆలస్యం చేయబోదని స్పష్టం చేసింది. ఇప్పటికే 12.5 ఎకరాల భూమిలో ఎక్కువ భాగం రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. మిగిలిన 2.5 ఎకరాల సేకరణకు మంగళవారంతో గడువు ముగిసింది. గడువులోగా ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇవ్వని వారికి బుధవారం నుంచి భూసేకరణ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుని పరిహారం జమ చేయనుంది.

## తెలుగు నాటక రంగానికి గుర్తింపు తెచ్చారు

***గుమ్మడి గోపాలకృష్ణకు సీఎం అభినందన - కేంద్ర నాటక అకాడమీ అవార్డుపై ప్రశంసలు***



అమరావతి (చైతన్యరథం): ఇటీవల కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుకు ఎంపికైన ఏపీ నాటక అకాడమీ చైర్మన్, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబును సచివాల యంలో గోపాలకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంగస్థలం నటనకు తొలిసారి కేంద్ర సంగీ త నాటక అకాడమీ అవార్డు రావడం సంతోషకరమని గుమ్మడి గోపాలకృష్ణకు అభినందనలు తెలిపారు. గోపాలకృష్ణ వేసే నాటకా లన్నీ బాగుంటాయని, తన ప్రదర్శనలతో తెలుగు నాటక రంగానికి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని ప్రశంసల వర్షం కురిపించారు.

## దేశంలోనే బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా భోగాపురం

**త్వరలోనే ప్రధాని చేతులమీదుగా ప్రారంభం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**




విజయనగరం (చైతన్యరథం): భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను వేగంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం తుది మెరుగుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎంఆర్‌తో కలిసి బ్రహ్మాండమైన ఎయిర్‌పోర్టును నిర్మించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడికి వచ్చారని.. అనుకున్న సమయానికంటే ముందుగానే నిర్మాణం చేపట్టాలని ఆదేశించారని అన్నారు. ఆ ఆదేశాలు మేరకు అనుకున్న సమయానికే జీఎంఆర్ సంస్థ ఎయిర్‌పోర్టును నిర్మించిందని చెప్పారు. ఎయిరో డ్రో లైసెన్స్ కూడా వచ్చిందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు ప్రారంభమైన వారం తర్వాత ఆపరేషన్స్ నిర్వహిస్తామని వివరించారు. మోదీ షెడ్యూల్ ఖరారైన తర్వాత తేదీ ప్రకటిస్తామని వెల్లడించారు. విశాఖ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను భోగాపురానికి తరలిస్తామని చెప్పారు.

చైతన్యరథం

# ఎంటర్‌ప్రెన్యూర్లుగా రైతు కుటుంబాలు

- అదనపు ఆదాయం పొందేలా పారిశ్రామికీకరణ
- ఆ దిశగా ఎదిగేలా పెట్టుబడులను ఆకర్షించాలి
- ఇథనాల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రోత్సహించాలి
- పర్యాటకంలో 100 టూరిస్ట్ స్పాట్‌లలో
- ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటయ్యేలా చూడాలి
- 19వ ఎస్‌ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- 11 ప్రాజెక్టులకు ఆమోదం, రూ.9,076 కోట్ల పెట్టుబడులు
- 10,531 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం





అమరావతి (చైతన్యరథం): రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేలా ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగేందుకు దోహ దం చేసేలా పారిశ్రామికీకరణ జరగాలని... ఆ దిశగా పెట్టుబడు లను ఆకర్షించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా భవిష్యత్‌లో పెరిగే ఇథనాల్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఇథనాల్ బ్లెండింగ్ 40 శాతానికి పెంచితే... మొక్కజొన్న రైతుల కు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఇథనాల్ తయారీ రంగం లో వచ్చే అన్ని పెట్టుబడులను ప్రోత్సహించాలన్నారు. పెట్రోలు, డీజిల్‌లో మిక్స్ చేసేందుకు ఇథనాల్ భారీగా అవసరం కానుంద న్నారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఫ్యూయల్‌కు సంబంధించి పాలసీ తీసుకురావాలని ఆదేశించారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని నిర్దేశిం చారు. సచివాలయంలో మంగళవారం 19వ రాష్ట్రస్థాయి పెట్టుబ డుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11 ప్రాజెక్టులకు సం బంధించి రూ.9,076.11 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపా రు. దీంతో 10,531 ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయి.

## 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల ఏర్పాటు లక్ష్యం

పర్యాటక రంగంలో అపార అవకాశాలు ఉన్నాయి. తిమ్మమ్మ మర్రిమాను సహా రాష్ట్రవ్యాప్తంగా 100 టూరిస్ట్ స్పాట్‌ల దగ్గర ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.

పోలవరం, దిండి, గండికోట, కంభం చెరువు, లంబసింగి లాంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. లంబసింగి, అరకు సమీపంలో రిసా ర్ట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేస్తోంది. ఏటికొప్పా క, కొండపల్లి, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడ, పొందూరు కళారూపాలను కూడా తీర్చిదిద్దాలి. ఇందుకోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. నేచర్, వాటర్, అమ్యూ జ్‌మెంట్ పార్కులను అనుసంధానించాలి. సూర్యలంక మాస్టర్ ప్లాన్ త్వరిత గతిన రూపొందించాలి. కుప్పంలో కంగుంది కోట, చిత్తూరు జిల్లాలో ఎలిఫెంట్ సఫారీ వంటివి అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా పర్యాటక రంగం నుంచి జీఎస్‌డీపీకి వాటా పెరిగేలా చూడాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అవసరమైన హోటల్ గదులు పెద్దఎత్తున వస్తున్నాయని తెలిపా రు. 2024లో 4,390 హోటల్ రూములు ఉంటే.. ఈ రెండేళ్లలో 9,364 హోటల్ రూముల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నా రు. దీంతో రాష్ట్రంలో 13,753 హోటల్ రూములు అందుబా టులోకి వస్తుండగా..ఇందుకు కృషి చేసిన అధికారులకు అభినం దనలు తెలిపారు.

## సోలార్ సెల్స్ తయారీలో అగ్రగామి కావాలి

రెన్యువబుల్ ఎనర్జీ విస్తృతం కావడంతో సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలను ఆహ్వానించాలని అధికారులకు స్పష్టం చేశారు. సోలార్ సెల్స్‌లో ఏపీ అగ్రగామిగా నిలవాలన్నారు. ఇంకా ఏర్పా టు చేయాల్సిన 38 ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారం భించాలని నిర్దేశించారు. రైల్వే టెర్మినల్స్‌కు ఎంఎస్ఎంఈ పార్కు లను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లతో యువతకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమ లకు గ్రీన్ ఎనర్జీ వినియోగించేలా చూడాలని స్పష్టం చేశారు. బీపీసీఎల్, ఆమ్కా ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ అయ్యేలా సంప్ర దింపులు జరపాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, దుర్గేష్, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ రెండేళ్లలో ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా 339 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపా రు. వీటితో రాష్ట్రానికి మొత్తం రూ.11,86,271 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 10,41,821 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

### 19వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు:

1. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ సంస్థ నెల్లూరు జిల్లాలో రూ.139.92 కోట్ల పెట్టుబడితో 4 స్టార్ హోటల్ ఏర్పాటు చేయనుంది. 180 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.
2. మాధవి లీజర్ అండ్ స్టేస్ ప్రైవేట్ లిమిటెడ్ వైఎస్సార్ కడప జిల్లాలో రూ.52.10 కోట్ల పెట్టుబడితో 3 స్టార్ హోటల్ ఏర్పాటు చేయనుంది. 400 మంది ఉపాధి పొందే అవకాశం ఉంది.
3. శ్రీనివాసం అమ్యూజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైఎస్సార్ కడప జిల్లాలో రూ.68.69 కోట్ల పెట్టుబడితో సమగ్ర అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయనుంది. 690 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి.
4. వజ్ర హాస్పిటాలిటీ ఎల్ఎల్‌పీ విజయవాడలో రూ.62.40 కోట్ల పెట్టుబడితో హోటల్, బ్యాంక్వెట్, ఎగ్జిబిషన్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. తద్వారా 450 మందికి ఉపాధి లభించనుంది.
5. నెక్సస్ ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చిన్నఎట్టిపాకంలో రూ.255 కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయనుంది. 400 మందికి పైగా ఉపాధి లభించనుంది.
6. అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనకాపల్లి జిల్లా పరవాడలో రూ.1,600 కోట్ల పెట్టుబడితో సోలార్ సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ నెలకొల్పనుంది. 750 మందికి ఉపాధి లభించనుంది.
7. బెర్రీ అలాయ్స్ లిమిటెడ్ బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో రూ.1,200 కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ మాంగనీస్ సిన్టర్, డీఆర్ఐ, కార్బన్ పేస్ట్ ప్లాంట్ నెలకొల్పనుంది. 831 మందికి ఉపాధి లభించనుంది.
8. జియో మైసూర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో రూ.689 కోట్ల పెట్టుబడితో స్వర్ణగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ చేపట్టనుంది. 1,750 మందికి ఉపాధి కలగనుంది.
9. ఈకో బాక్స్ ఇండస్ట్రియల్స్ అసెట్ ×౦ ప్రైవేట్ లిమిటెడ్ (గూగుల్ వేర్ హౌస్ పార్టనర్స్) విశాఖపట్నంలో రూ.1,008 కోట్ల పెట్టుబడితో లాజిస్టిక్స్, లైట్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనుంది. 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
10. అదానీ ఫౌండేషన్ విశాఖపట్నం జిల్లా కపులుప్పాడలో రూ.2,200 కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టు నెలకొల్పనుంది.
11. మోండెలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లా శ్రీ సిటీలో రూ.1,801 కోట్ల పెట్టుబడితో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పనుంది. 80 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి.

# రేపు బనగానపల్లెకు సీఎం చంద్రబాబు

- మీ భూమి- మీహక్కు కార్యక్రమానికి హాజరు
- రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

అమరావతి (చైతన్యరథం): మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కోసం ముఖ్యమం త్రి చంద్రబాబు ఈ నెల 9వ తేదీన నంద్యాల జిల్లాలో పర్యటిం చనున్నారు. రీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లోని రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి బనగానపల్లె నియోజ కవర్గంలో పర్యటించనున్నారు. జూలై 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాలతో కలిపి ఇప్పటివరకూ ప్రభుత్వం 29 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ట్టు అవుతుంది. ఇప్పటివరకు 6,887 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసి 29.04 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రించి పంపిణీ చేసింది. ఈ నెలరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 428 గ్రామాల్లో 2.48 లక్షల పట్టాదారు పాసు పుస్తకాల పరిశీలనను రెవెన్యూ శాఖ పూర్తి చేసింది. నంద్యాల జిల్లాలో 8,412 ఖాతా పుస్తకాలు, బనగానపల్లె నియోజకవర్గంలోని 1,125 పాసు పుస్తకాలను రెవెన్యూ శాఖ సిద్ధం చేసింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 9,929 గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇంకా 64.53 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. మీ భూమి మీ హక్కు సమావేశం అనంతరం బనగానపల్లె పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు.

## సీఎం బనగానపల్లె పర్యటన వివరాలు

అమరావతి నుంచి 9 తేదీన ఉదయం 10 గంటలకు బనగా నపల్లెకు బయలుదేరి వెళ్లనున్నారు. 11.20కి బనగానపల్లె చేరు కుని స్థానిక తహసీల్దారు కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడ ప్రజలకు అందుతున్న సేవలను నేరుగా పరిశీలించి పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం మధ్యా హ్నం 12.30 గంటలకు మీ భూమి- మీ హక్కు పేరిట పట్టాదా రు పాసుపుస్తకాల పంపిణీ, బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.35 గంటలకు బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత ఆయన అమరావతికి బయలుదేరి వెళ్లనున్నారు.

# ఏపీలో ఈవీ సెమీ కండక్టర్స్ హబ్

- తిరుపతి/అనంతపురం సమీపంలో బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం
- విశాఖపట్నంలో హ్యుందాయ్ మోబిస్
- ఆర్అండ్‌డీ/ఇంజనీరింగ్ విభాగం
- ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు ప్రతిపాదనలు
- సంస్థ బృందంతో లోకేష్ కీలక చర్చలు







సియోల్ (సౌత్‌కొరియా): దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ మాడ్యూల్స్, కాంపోనెంట్స్, ఎలక్ట్రిఫికేషన్ పరికరాల తయారీ సంస్థ హ్యుందాయ్ మోబిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ బిన్ కిమ్, వైస్ ప్రెసిడెంట్ హన్సోక్ పార్క్, జంగ్‌హో సియోలతో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. ఏఐ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతు న్న ఆంధ్రప్రదేశ్‌లో ఈవీ సెమీ కండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి/అనంతపురం సమీపంలో ఈవీ కాంపోనెంట్స్/బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం, విశాఖపట్నంలో హ్యుందాయ్ మోబిస్ ఆర్అండ్‌డీ/ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రతిపాదించారు. ఆటానమస్ డ్రైవింగ్/ ఏడీఏ ఎస్/ స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిష్కారాలు, పరిశోధనలపై ఆర్‌టీఐహెచ్‌కు మార్గదర్శకత్వం వహించాల్సిందిగా సూచించారు. అనంతపురాన్ని ఆటోమొబైల్ హబ్‌గా మార్చ డానికి టైర్-1 సరఫరాదారుల సమావేశాన్ని నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వామ్యం వహించాలని కోరారు. భారతదేశంలో హ్యుందాయ్ మోబిస్ విస్తరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. హ్యుందాయ్ మోబిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ బిన్ కిమ్ మాట్లాడుతూ భారత్‌లోని చెన్నై, అనంతపురంలో మాడ్యూ ల్స్, కీలక విడిభాగాలను తమ సంస్థ తయారు చేస్తుందని తెలిపారు. గురుగ్రామ్ ఆఫ్టర్ మార్కెట్ విడిభాగాల కేంద్రంగా ఉందని, చెన్నై లాజిస్టిక్స్ కేంద్రం నుంచి హ్యుందాయ్/కియా సర్వీస్ విడి భాగాలను ఎగుమతి చేస్తుందని చెప్పారు.

కొత్తగా హైదరాబాద్‌లో ఆర్ అండ్ డీ కేంద్రం, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతపురంలోని తయారీ కేంద్రం ద్వారా హ్యుందాయ్ సంస్థ కియా ఇండియా కోసం మాడ్యూల్స్, కీలక విడిభాగాలను ఉత్పత్తి చేస్తుందని, ఎయిర్‌బ్యాగ్‌లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ల వంటి కీలక భాగాలను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# మూలపేటలో నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని పరిశీలించండి

## కాకినాడ సమీపంలో పాలీస్టైరీన్ తయారీ సముదాయం - ఎల్జీ కెమ్ ప్రతినిధితో భేటీలో మంత్రి లోకేష్ విజ్ఞప్తి




సియోల్ (సౌత్ కొరియా): ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్, ఎల్జీ ఓవర్సీస్ హోల్డింగ్ కంపెనీస్ హెడ్ యున్-జు కోహ్‌తో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరీన్ తయారీ కేంద్రం/ సముదా యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దక్షిణకొరియాలోని ఎల్జీ కెమ్ అధునాతన కార్యకలాపాలను నమూనాగా తీసుకుని మూలపేటలో ప్రపంచస్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. భారతదేశంలో సమ గ్రమైన ఈవీ, బ్యాటరీ పవర్ స్టోరేజి పర్యావరణ వ్యవస్థను సృష్టిం చేందుకు సమీకృత క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్, సెల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. మూలపేటలో ఎస్ఏఎఫ్, బయో-ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారిం చి జీవ ఇంధనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచిం చారు. ప్లాస్టిక్ వ్యర్థాలను వాల్యూ యాడెడ్ వనరులుగా మార్చేం దుకు, ప్లాస్టిక్ రీసైక్లింగ్, పైరోలిసిస్ ప్లాంట్లను ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్-జు కోహ్ మాట్లాడుతూ ఎల్జీ పాలిమర్స్ విశాఖపట్నం ప్లాంట్ (గోపాలపట్నం) ద్వారా గతంలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భారతీయ కార్యకలాపాలకు, ఇతర తయారీదారులకు (పాలీస్టైరీన్) కీలకమై న పాలిమర్ భాగాలను సరఫరా చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం శ్రీసిటీలో యాక్రిలోనిట్రైల్ బ్యూటాడైన్ స్టైరీన్ కాంపౌండ్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన తాజా ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.





# విశాఖపట్నంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సెంటర్













## ●శ్రీసిటీ ప్రాంతంలో విడిభాగాల తయారీ కేంద్రం

## ●గ్లోబల్ సీఈవో, ఇండియా సీఈవోలతో లోకేష్ చర్చలు

సియోల్ (సౌత్ కొరియా): ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్‌లతో మంత్రి నారా లోకేష్ సియోల్‌లోని ఎల్‌జీ ట్విన్ టవర్స్‌లో విడివిడిగా భేటీ అయ్యారు. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ నోయి డా, బెంగళూరు ప్రాజెక్టులను విస్తరిస్తూ విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్/జీసీసీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీ, దాని పరిసర ప్రాంతాల్లో డిస్‌ప్లే మాడ్యూల్స్, సెన్సార్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ మొదలైన వాటి విడిభాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు.

ఐఓటీ, రోబోటిక్స్‌పై ఇన్నోవేషన్ ల్యాబ్‌లను అభివృద్ధి చేయడానికి ఆర్‌టీ ఐహెచ్‌తో కలిసి పనిచేయాలని కోరారు. క్యారియర్ సంస్థ తరహాలో వాణిజ్య ప్రయోజనాల కోసం చిల్లర్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్ మాట్లాడుతూ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ భారతదేశ రిఫ్రిజిరేటర్ మార్కెట్‌లో సుమారు 28%, వాషింగ్ మెషీన్లలో 33.5% వాటాను కలిగి ఎయిర్ కండిషనర్లలో రెండవ స్థానంలో ఉందని తెలిపారు. 1997లో భారతదేశ మార్కె ట్‌లోకి ప్రవేశించిన ఎల్‌జీ ఇండియా గ్రేటర్ నోయిడా (యూపీ), రంజన్ గావ్, పూణే (మహారాష్ట్ర)లలో ప్లాంట్లను నిర్వహిస్తోందని వివరించారు. కొత్తగా ఏపీలోని శ్రీసిటీలో రూ.5,000 కోట్ల వ్యయంతో మూడవ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మిస్తోందని తెలిపారు. దీనిద్వారా సుమారు 1,500 మందికి ఉద్యోగావకా శాలు లభిస్తాయని వివరించారు. ఈ ఏడాది చివరినాటికి శ్రీసిటీ యూనిట్ ద్వారా వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీనిద్వారా ఏసీ కంప్రెసర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు ఉత్పత్తి చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో ఎల్‌జీ ఇండియా సీఎఫ్‌వో డాంగ్ మ్యుంగ్ సియో, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ కన్నా, శ్రీసిటీ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ లీడర్ హెయో సుంగ్ పాల్గొన్నారు.



చైతన్యరథం








# సియోల్‌లో అతిపెద్ద మాగోక్ సైన్స్‌పార్క్‌లో లోకేష్

*అనుభూతి కలిగించిందని మంత్రి ప్రశంసలు*







సియోల్ (సౌత్ కొరియా): సియోల్ నగరంలో ప్రధాన పరిశోధన అభివృద్ధి, ఆవిష్కరణల కేంద్రమైన ప్రతిష్టాత్మక మాగోక్ సైన్స్ పార్క్‌ను మంత్రి నారా లోకేష్ సందర్శించారు. సియోల్ గాంగ్‌సియో-గు ప్రాంతంలో ఒక మిలియన్ చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కు దక్షిణకొరియాలోనే అతిపెద్ద సాంకేతిక అనుసంధాన ప్రాంతంగా ఉంది. ఇక్కడ భారీ పరిశోధనా కేంద్రాలు, స్టార్టప్‌లు, సియోల్ బొటానిక్ పార్క్, టడావో ఆండో రూపొందించిన ఎల్‌జీ ఆర్ట్ సెంటర్ వంటివి ఉన్నాయి. 8 ఎల్జీ అనుబంధ సంస్థల నుంచి సుమారు 20,000 మంది పరిశోధకులు, భాగస్వామ్య సంస్థలు, స్టార్టప్‌లు ఇక్కడ కొలువై ఉన్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద కార్పొరేట్ పరిశోధనా క్యాంపస్‌లలో ఈ పార్క్ ఒకటిగా ఉంది. మాగోక్ సైన్స్ పార్క్‌ను "కొరియా సిలికాన్ వ్యాలీ" అని పిలుస్తారు. ఎల్జీ ఇన్నోవేషన్ గ్యాలరీ (ఐఎస్‌సీ, 3వ అంతస్తు)లో రోబోట్ జోన్, ఓఎల్‌ఈడీ డిస్‌ప్లే జోన్, మొబిలిటీ, మెటీరియల్స్ ప్రదర్శనలను మంత్రి లోకేష్ తిలకించారు. ఇక్కడ ప్రస్తుతం ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం ఉంది. ప్రజలకు ప్రస్తుతానికి ప్రవేశం లేదు. ఇంటిగ్రేటెడ్ సపోర్ట్ సెంటర్ (ఐఎస్‌సీ) ముదురు రంగులతో కూడిన వాస్తుశిల్ప కేంద్రం. ఇది లీడ్ ప్లాటినం ల్యాండ్‌మార్క్‌గా ఉంది.

## బొటానిక్ పార్క్ సందర్శన

ఎల్జీ ఆర్ట్ సెంటర్ అండ్ ఎల్జీ డిస్కవరీ ల్యాబ్ సమకాలీన ప్రదర్శనలు ప్రత్యక్ష సైన్స్ అనుభవాలను కలిగిస్తున్నాయని లోకేష్ తెలిపారు. ఇక్కడకు సమీపంలోని సియోల్ బొటానిక్ పార్క్, మాగోక్ కల్చరల్ హాల్, హాన్ నది పార్క్‌లను కూడా లోకేష్ సంద ర్శించారు. కొరియా భవిష్యత్ టెక్నాలజీని ఒకేచోట చూడటం తన కు సరికొత్త అనుభూతిని కలిగించిందని తెలిపారు. ఓఎల్‌ఈడీ, రోబోటిక్స్, బ్యాటరీలు, మెటీరియల్స్, బయోటెక్, ఫ్యూచర్ టెక్ గ్యాలరీలు అన్నీ పక్కపక్కనే ఉండటం కొరియా భవిష్యత్ తరం సాంకేతిక తకు అద్దం పట్టిందని కొనియాడారు. ఎల్‌జీ గ్రూప్ ఆధ్వర్యంలో సుమారు వి4 బిలియన్ డాలర్ల వ్యయంతో 6 వేల మంది కార్మికులు 33 నెలల పాటు నిర్మించిన ఈ పార్కును 2018లో ప్రారంభించారు. మాగోక్ సైన్స్ పార్కు మాస్టర్‌ప్లాన్, ఆర్కిటెక్చర్‌ను గ్లోబల్ సంస్థ హెూక్ రూపొందించగా కొరియన్ ఆర్కిటెక్ట్‌లు గాన్సామ్, చాంగ్-జోల పర్యవేక్షణలో దీనిని నిర్మించా రు. పరిశోధకులకు సాధికారత కల్పించడం, సమ్మిళిత సమన్వ యాన్ని ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్త ప్రతిభను ఆకర్షించడం, స్టార్టప్‌లతో కలిసి ఎదగడం, సుస్థిరంగా ఆవిష్కరణలు చేయడం ప్రధాన లక్ష్యాలుగా ఎల్‌జీ సంస్థ ఈ పార్కు నిర్మాణం చేపట్టింది. డిస్‌ప్లేలు, ఏఐ అండ్ రోబోటిక్స్, బ్యాటరీలు/ఈఎస్ఎస్, బయో, మెటీరియల్స్, గ్రీన్-క్యాంపస్ టెక్‌లపై ఇక్కడ ఆవిష్కరణలు జరి గాయి. పారదర్శకమైన రోలబుల్ ఓఎల్‌ఈడీ స్క్రీన్‌లు, ప్రపంచం లోనే అగ్రగామి ఈవీ బ్యాటరీ సెల్‌లు, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, రెడ్, గ్రీన్ బయోటెక్ వంటి ప్రత్యేకతలు ఈ పార్కులో ఉన్నాయి. గ్రీన్ ఇంజనీరింగ్ ద్వారా నీటిపారుదల కోసం 100 శాతం వర్షపు నీరు, సోలార్ రూఫ్‌లు, గ్రౌండ్-సోర్స్ హీట్ పంపులు, ఐస్-స్టోరేజ్ కూలింగ్ పరికరాలను వాడటం ద్వారా విద్యుత్ వినియోగాన్ని 88 శాతం ఐఎస్‌సీ/ల్యాబ్‌లలో 50 శాతం వరకు తగ్గించారు.

చైతన్యరథం



# ఏపీలో సెమీకండక్టర్ తయారీ యూనిట్

- **నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించాలి**
- **అపాక్ట్ సీఈవోను కోరిన మంత్రి లోకేష్**

సియోల్ (సౌత్ కొరియా): సెమీకండక్టర్స్, ఓఎస్ఏటీ (అసెంబ్లింగ్, ప్యాకేజింగ్, టెస్టింగ్) రంగంలో పేరెన్నికగన్న అపాక్ట్(ఏపీఏసీటీ) కంపెనీ సీఈవో సియాంగ్ డాంగ్ లీతో మంత్రి నారా లోకేష్ సియోల్‌లో సమావేశమయ్యారు. ఏఎస్ఐపీ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అపాక్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయ డానికి నిర్ణయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అపాక్ట్‌తో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు పరిశీలిస్తున్న హనా మైక్రాన్‌తో పాటు ఇతర ఓఎస్ఏటీ సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అనుసం ధానించాలని అపాక్ట్ సీఈవోను కోరారు. ఓఎస్ఏటీ సెమీ కండక్టర్ కార్యకలాపాలకు సంబంధించి యువతలో నైపుణ్యాభి వృద్ధిని పెంపొందించడం కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో భాగ స్వామ్యం కుదుర్చుకోవాలని ప్రతిపాదించారు. భారతదేశంలో అపాక్ట్ కార్యకలాపాల విస్తరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. అపాక్ట్ సీఈవో సియాంగ్ డాంగ్ లీ స్పందిస్తూ హైదరాబాద్ కోసం ఫిబ్రవరి 2024లో ప్రకటించిన ఏఎస్ఐపీ





టెక్నాలజీస్ జాయింట్ వెంచర్‌కు, విశాఖపట్నం కోసం 2025 ఆగస్టు 12న ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద ఆమోదం లభించిందని తెలిపారు. రూ.468 కోట్లతో (US$56 మిలియన్లు), సంవత్సరానికి 96 మిలియన్ల పరికరాలను తయారుచేసే లక్ష్యంతో ఏర్పాటు కానున్న విశాఖ యూనిట్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ASIP-APACT వైజాగ్ ఓఎస్ఏటీ జాయింట్ వెంచర్ ఆంధ్రప్రదేశ్‌కు లభించిన ఒక ప్రతిష్టాత్మక సెమీకండక్టర్ విజయ మని ఆయన అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం అందించిన ప్రతి పాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు.

# ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్‌ను ఏర్పాటు చేయండి

***బహుళ విభాగాల డెడికేటెడ్ సిటీ నిర్మించాలి - శాంసంగ్ సీనియర్ డైరెక్టర్‌తో లోకేష్ చర్చలు***







సియోల్ (సౌత్ కొరియా): శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సౌత్ కొరియా సీనియర్ డైరెక్టర్, అపాక్ ఎంఎక్స్ బిజినెస్ హెడ్ హెలెనా పార్క్, డైరెక్టర్ బీ టూ బీ బిజినెస్ హీసూ యాంగ్, ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ గ్లోబల్ సేల్స్ హెడ్ వీపీ జున్‌లతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఏపీలోని డేటా-సెంటర్ పైప్‌లైన్ ను కేంద్రంగా చేసుకుని డేటా సెంటర్లు, సర్వర్ తయారీ, సర్వీ సింగ్‌తో కూడిన ఫుల్ ఏఐ-కంప్యూట్ స్టాక్ కోసం ఏపీని శాంసం గ్ భారతదేశ స్థావరంగా మార్చాలని కోరారు. అష్యూర్డ్ గ్రీన్ పవర్, సిద్ధంగా ఉన్న భూమి, సింగిల్-విండో క్లియరెన్స్‌లతో ఏపీలో ఏఐ-రెడీ హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను సంయుక్తంగా అభివృద్ధి చేయండి. ఏపీలో ఏఐ-సర్వర్ తయారీని స్థానికీకరించి దానికి అనుబంధంగా ఒక లోకల్ సర్వర్ సర్వీసింగ్, పునరుద్ధరణ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీలో ఒక డిస్‌ప్లే ఫ్యాబ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఐఎస్ఎం 2.0, ప్రత్యేక సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ ద్వారా మద్దతునిస్తామని చెప్పారు. విశాఖపట్నంలోని ఐఎస్ఎం ఓఎస్ఏటీ క్లస్టర్ కేంద్రంగా ఏపీలో కన్స్యూమర్ ఎలక్ట్రా నిక్స్, మొబైల్స్ కోసం ఒక ఓఎస్ఏటీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు.

## మొబైల్, డివైస్ బ్యాటరీ తయారీ కేంద్రానికి ప్రతిపాదన

రాష్ట్ర పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహానికి అనుసంధానంగా ఆంధ్రప్రదేశ్‌లో మొబైల్, డివైస్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ఏర్పా టు చేయాలని లోకేష్ ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 133-క్యూబిట్ ఐబీఎం క్వాంటం సిస్టమ్ టూపై పరిశోధన చేయడానికి, శాంసంగ్ ఆర్‌డడీ విభాగాన్ని అమరావతి క్వాంటం వ్యాలీలోకి తీసుకురావాలని కోరారు. అమరావతి రాజధాని నగరం, పారి శ్రామిక మౌలికసదుపాయాల నిర్మాణంలో అవకాశాలను అన్వేషిం చడానికి శాంసంగ్ హెవీ ఇంజనీరింగ్, దుగరాజపట్నంలో ఒక నౌకా నిర్మాణ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి శాంసంగ్ హెవీ ఇండస్ట్రీస్ నిపుణులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీ అవసరాలకు అనుగుణంగా భూమి, సింగిల్-విండో క్లియరెన్స్, విధానపరమైన సహకారాన్ని అందిస్తూ శాంసంగ్ తన బహుళ విభాగాలకు నిలయంగా ఉండే డెడికేటెడ్ శాంసంగ్ సిటీని నిర్మించాలని కోరారు. శాంసంగ్ సీనియర్ డైరెక్టర్ హెలెనా పార్క్ స్పందిస్తూ ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

చైతన్యరథం

# ఎల్-నినోపై యుద్ధ సన్నద్ధం!



- నైరుతి రుతుపవనాల సవాళ్లపై శాఖల హైఅలర్ట్
- ప్రజల ప్రాణాలు, జీవనోపాధి పరిరక్షణే లక్ష్యం..
- వాతావరణ హెచ్చరికల ఆధారంగా ముందస్తు చర్యలు
- 'జీరో లాస్' లక్ష్యంగా శాఖలన్నీ పని చేయాలి
- జిల్లా కలెక్టర్లు వ్యక్తిగత సన్నద్ధత, ప్రతిస్పందన చర్యలను పర్యవేక్షించాలి
- హోం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ప్రస్తుతం నెలకొన్న ఎల్-నినో పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల కాలంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు ముందస్తు ప్రణాళికలతో పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కౌసర్ బానో, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి నైరుతి రుతుపవనాల పరిస్థితులు, వర్షపాతం లోటు, కరవు ప్రభావం, విపత్తు నిర్వహణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "జీరో లాస్" లక్ష్యంతో పనిచేస్తోందని, ప్రాణనష్టాలు సంభవించకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విపత్తులు సంభవించిన తరువాత స్పందించడం కంటే, వాతావరణ అంచనాల ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టడం అత్యంత కీలకమన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలలో ప్రత్యేక అధికారులతో 24/7 కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలని, భారత వాతావరణ శాఖ, ఆర్టీజీఎస్, ఏపీఎస్‌డీఎంఏ అందించే వాతావరణ హెచ్చరికల ఆధారంగా క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రంనుంచి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏపీఎస్‌డీఎం ద్వారా సీఏపీ, ఎస్ఎంఎస్, వాట్సాప్, సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియావంటి అన్ని వేదికల ద్వారా వాతావరణం, వరదలు, పిడుగులకు సంబంధించిన హెచ్చరికలను ప్రజలకు వేగంగా చేరవేయాలని సూచించారు.

నైరుతి రుతుపవనాల కోసం రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానాలను అన్ని శాఖలు కచ్చితంగా అమలు చేయాలని, ప్రతిరోజూ చేపట్టిన సన్నద్ధత చర్యలపై ఏటీఆర్ (యాక్షన్ టేకెన్ రిపోర్ట్స్)ను ఏపీఎస్‌డీఎంఏకు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ఏపీఎస్‌డీఎంఏ, జిల్లా యంత్రాంగం, పోలీసు, రెవెన్యూ, ఫైర్ సర్వీసులు, జలవనరులు, ఆరోగ్యం, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సహా అన్ని శాఖలు నిరంతర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

## కరవు పరిస్థితులపై ప్రత్యేక దృష్టి...

ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున 688 మండలాల్లో 105 మండలాలు తీవ్రంగా, 208 మండలాలు మధ్యస్థస్థాయిలో ప్రభావితమయ్యే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య జిల్లాలు తీవ్ర ప్రభావానికి గురయ్యే అవకాశముండగా, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, వైఎస్సార్ కడప, తిరుపతి, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో మధ్యస్థస్థాయి ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యామ్నాయ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డైరెక్ట్ సీడెడ్ రైస్, సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్, ఏపీసీఎన్ఎఫ్ నమూనాల అమలును ప్రోత్సహించాలని, గ్రామస్థాయిలో వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు అందించాలని సూచించారు. ఉద్యానవన శాఖ తేమ కొరతవల్ల నష్టపోయే తోటలను రక్షించే చర్యలు చేపట్టాలని, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్‌వంటి పద్ధతులను ప్రోత్సహించాలన్నారు.

## పశుసంవర్ధక, మత్స్య, తాగునీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు...

పశుసంవర్ధక శాఖ పశుగ్రాసం, దాణా, తాగునీటి ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయడంతోపాటు పశు వైద్య సేవలను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే పశు వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే, మత్స్యశాఖ సముద్ర వాతావరణ హెచ్చరికలను ప్రతి మత్స్యకార గ్రామానికి సకాలంలో చేరవేయాలని, సముద్రం అల్లకల్లోలంగా ఉన్న సమయంలో చేపల వేటను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు.

ప్రతి చేపల వేట పడవలో భద్రతా పరికరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక, గ్రామీణ నీటి సరఫరా శాఖలో సమస్యాత్మక గ్రామాల్లో నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని, పనిచేయని పథకాలను 48 గంటల్లో పునరుద్ధరించాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

## పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి...

పంచాయతీరాజ్ శాఖ గ్రామాల డ్రైన్లు, కాలువలు, చెరువుల పూడికతీత పనులను పూర్తి చేయాలని, గ్రామస్థాయి విపత్తు నిర్వహణ కమిటీలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిపాలన శాఖ పట్టణాల్లో వర్షపు నీటి కాలువల పూడికతీత పనులు వెంటనే పూర్తి చేసి, డీ-వాటరింగ్ పంపులు, అత్యవసర యంత్రాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పట్టణాల్లో నీటిమునిగే పరిస్థితులు రాకుండా నిరంతర పర్యవేక్షణతోపాటు దోమల నివారణ చర్యలు, సురక్షిత తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

## జలవనరులు, విద్యుత్, రోడ్ల నిర్వహణపై ఆదేశాలు...

జలవనరుల శాఖ రిజర్వాయర్లు, నదుల నీటిమట్టాలను 24 గంటలూ పర్యవేక్షించాలని, బలహీనమైన గండ్లు, కరకట్టలు బలోపేతం చేయాలని, దిగువ ప్రాంతాలకు ముందుగానే వరద హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాల శాఖ దెబ్బతిన్న రహదారులను అత్యవసరంగా పునరుద్ధరించాలని, జేసీబీలు, క్రేన్లు, ఇతర అత్యవసర పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎనర్జీ శాఖ ఆసుపత్రులు, తాగునీటి పథకాలు, కీలక మౌలిక సదుపాయాలకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడిన వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని ఆదేశించారు.

## ఆరోగ్యం, అత్యవసర సేవలు సిద్ధంగా ఉండాలి...

వైద్య ఆరోగ్య శాఖ మందులు, ఓఆర్ఎస్, ఐవీ ఫ్లూయిడ్స్, అత్యవసర వైద్య సామగ్రి తగినంతగా నిల్వ ఉంచాలని, అంబులెన్సులు, ర్యాపిడ్ మెడికల్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. పోలీసు, అగ్నిమాపక, ఏపీఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 24 గంటలూ అత్యవసర స్పందనకు సిద్ధంగా ఉండాలని, వరదలకు గురయ్యే జిల్లాల్లో రక్షణ బృందాలు, పడవలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రక్షణ పరికరాలు ముందుగానే మోహరించాలని సూచించారు. మాక్ డ్రిల్లులు నిర్వహించి శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

## విపత్తు ఉపశమన చర్యలు -నిధుల విడుదల...

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి కింద 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.277.63 కోట్లు, 2026--27 ఆర్థిక సంవత్సరంలో రూ.479.01 కోట్లు విడుదల చేసినట్టు సమావేశంలో వివరించారు. 2024 జూన్ 1నుంచి 2026 జూన్ 30 వరకు పిడుగుపాటువల్ల మరణించిన 141మంది కుటుంబాలకు రూ.5.61 కోట్లు ఎక్స్‌గ్రేషియా, పశువుల నష్టానికి రూ.30.81 లక్షలు ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి కింద దీర్ఘకాలిక ఉపశమన ప్రాజెక్టులకు రూ.521.17 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో అదనంగా రూ.83.70 కోట్లు ఆమోదించినట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్డీఎంఎఫ్ కింద రూ.531.33 కోట్ల విలువైన ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించినట్లు అధికారులు వివరించారు.

## యువ ఆపదమిత్ర పథకం...

రాష్ట్రంలో కమ్యూనిటీ ఆధారిత విపత్తు నిర్వహణను బలోపేతం చేసేలక్ష్యంతో ఈఏడాది 1,214మంది యువ ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో 1,114 మంది ఎన్‌సీసీ, 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లున్నారు. అదనంగా 52మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చామని, జూలై -సెప్టెంబర్ 2026మధ్య చిత్తూరు,తిరుపతి, వైఎస్సార్ కడపజిల్లాల్లో మరో 300మంది ఎన్‌సీసీ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు.సమావేశం ముగింపులో మంత్రి మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల కాలం ముగిసే వరకు ప్రతిశాఖ హై అలర్ట్‌లో ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సన్నద్ధత, ప్రతిస్పందన చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణతోపాటు అత్యవసర సేవలను వేగంగా పునరుద్ధరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

సకాలంలో ముందస్తు హెచ్చరికలు, సమర్థవంతమైన ప్రతిస్పందన, వేగవంతమైన పునరుద్ధరణ ద్వారా విపత్తుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు.

## వర్షపాతం లోటుపై ఆందోళన...

ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలో వర్షపాతం పరిస్థితులపై వివరించారు. జూన్ నెలలో రాష్ట్రంలో -25 శాతం వర్షపాతం లోటు నమోదవగా, జూలైలో ఇప్పటివరకు -41 శాతం లోటు నమోదైందని తెలిపారు. ప్రస్తుత అంచనాల ప్రకారం జూన్‌నుంచి నవంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తం -27 శాతం వర్షపాతం లోటుతో ముగిసే అవకాశం ఉందని వెల్లడించారు.

అవేర్-ఎస్‌డీఎంఏ బృందం ఈ సవరించిన అంచనాలను వ్యవసాయ శాఖకు వివరించగా, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,161 రైతు సేవా కేంద్రాలను అధిక ముప్పు ఉన్న కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే సమగ్ర పంపింగ్ ప్రణాళికకు మద్దతుగా పోలవరం వద్ద రాబోయే నీటి ప్రవాహాలు, శ్రీశైలం వద్ద నీటి లభ్యతపై అంచనాలు సిద్ధం చేయడానికి ఏపీడబ్ల్యుఆర్ఐఎంఎస్‌తో కలిసి పనిచేస్తున్నట్లు, కాలువలు, ఆయకట్టు నీటి నిర్వహణ కోసం రూపొందించిన డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (డీఎస్ఎం)ను జీడీఎస్, కేడీఎస్ వ్యవస్థల్లో అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సమీక్ష సమావేశంలో విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ రాష్ట్ర 10వ బెటాలియన్ కమాండంట్ ప్రసన్న కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ ఐజి రాజకుమారి, డైరెక్టర్ ఫైర్ సర్వీసేస్ మురళీమోహన్, ఏపిఎస్డీఎంఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కౌసర్ బానో, ఏవో రవికుమార్, సిబివో రామాయణపు తనూజతోపాటు పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లు

- 117 కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్లు
- వచ్చేవారం సీఎం చేతుల మీదుగా పనుల ప్రారంభం
- జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



ధవళేశ్వరం (చైతన్య రథం): ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతులు, 117 కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్లతో పనులను ప్రారంభిస్తున్నామని, వచ్చేవారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్టు జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. మంగళవారం ధవళేశ్వరం బ్యారేజ్‌పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ, రాష్ట్రానికి జలవనరుల శాఖ అత్యంత కీలకమన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో రూ.18 వేల కోట్ల బిల్లులు బకాయిలుగా మిగిలాయని ఆరోపించారు. అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించి ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల పరిస్థితిపై నిపుణులు హెచ్చరించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా 2024లో 19వ గేటు కొట్టుకుపోయి 105 టీఎంసీ నీరు వృథా అయిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం వేగంగా స్పందించి గేటును పునర్నిర్మించి 80 టీఎంసీ నీటిని కాపాడిందని వివరించారు. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.250 కోట్లు కేటాయించి పనులు చేపట్టగా, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల పనులను కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ గోదావరి జిల్లాల జీవనాడి అని, దీని ద్వారా తాగునీటితోపాటు సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. బ్యారేజీ గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని నిపుణులు హెచ్చరించినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.

2015లో సీఎం చంద్రబాబు హయాంలో 175 గేట్లలో 58 గేట్లను రూ.32 కోట్లతో మార్చిన విషయాన్ని గుర్తుచేసిన మంత్రి, ఇప్పుడు మిగిలిన 117 గేట్లను రూ.150 కోట్లతో పూర్తిగా పునర్నిర్మిస్తున్నట్టు తెలిపారు. వచ్చే సాగు సీజన్ నాటికి ఈ పనులను పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. గోదావరి జిల్లాల రైతులకు భద్రత, భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి విడుదల చేసిన 36 ప్రాజెక్టుల ఇరిగేషన్ క్యాలెండర్‌లో గోదావరి డెల్టా ఆధునికీకరణ కూడా ఉందన్నారు. ఉమ్మడి ఐదు గోదావరి జిల్లాల్లో డ్రెయిన్లు, కాలువల వ్యవస్థను రూ.14 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన మెరుగుపరుస్తామని మంత్రి వెల్లడించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా "జలధార–జలహారతి" కార్యక్రమాన్ని ప్రతిపాదించి అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో నీటి వనరుల సమర్థ నిర్వహణ, సాగునీటి భద్రత, తాగునీటి లభ్యతను నిరంతరం మెరుగుపరచాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మంత్రి వెంట ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 1నుంచి మార్కెట్లోకి 'స్వయం ఏపీ' బ్రాండ్

- 65 ప్రత్యేక ఉత్పత్తులకు సెర్ప్ గుర్తింపు
- గ్రామీణ మహిళా ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్
- ఎస్‌హెచ్‌జీ మహిళా కుటుంబాల్లో వివాహాలకు కళ్యాణ లక్ష్మి
- ఎస్‌హెచ్‌జీ సభ్యులకు పీఎంజెజెబీవై, పీఎంఎస్‌బీవై బీమా అమలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లోని మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులకు స్వయం ఏపీ బ్రాండ్ ద్వారా రాష్ట్రస్థాయి గుర్తింపు కల్పించి, విస్తృత మార్కెట్‌ను అందించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విజయవాడలోని సెర్ప్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి ఆయా ప్రాంతాల సంప్రదాయాలను ప్రతిబింబించేలా 65 ప్రత్యేక ఉత్పత్తులను సెర్ప్ గుర్తించిందని.. 587 మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారవుతోన్న ఈ ఉత్పత్తులను ఆగస్టు 1నుంచి మార్కెట్లోకి తీసుకు వస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ఈ ఉత్పత్తుల నిల్వ, ఆర్డర్ల నిర్వహణ, స్పీడ్ సరఫరా కోసం రెండు ఫుల్ ఫిల్‌మెంట్ సెంటర్లను కూడా ప్రారంభిస్తామన్నారు. విజయవాడలో బాపూజీ మ్యూజియం దగ్గర మరియు గొల్లపూడిలోని టీటీడీసీ ప్రాంగణంలో రెండు సిగ్నేచర్ స్టోర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఉత్పత్తులు అన్నీ నాణ్యతా ప్రమాణాల మేరకు ఉండేలా చూస్తున్నామని... ఈ విషయంలో మహిళా సంఘాలకు పూర్తి శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళా ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆదాయం పెంచడంతో పాటు స్వయం ఏపీ బ్రాండ్‌ను మరింతగా అభివృద్ధి చేయాలన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారి లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

కొత్తగా ఏర్పాటయ్యే పారిశ్రామిక సంస్థల సమర్థవంత పనితీరుకోసం ప్రతి నెలా సామాజిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎస్‌హెచ్‌జీ మహిళల ద్వారా ఆధునిక యాంత్రిక, లాండ్రీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సెర్ప్ అధికారులకు మంత్రి సూచించారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు వివాహ సంబంధిత అవసరాల కోసం తక్కువ వడ్డీతో, సులభంగా రుణం అందించేందుకు స్త్రీ నిధి "కళ్యాణ లక్ష్మీ" పథకం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎస్‌హెచ్‌జీ మహిళలందరిని ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలలో 100శాతం నమోదు చేసి జీవిత మరియు ప్రమాద బీమా రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. వెలుగు మార్టులు పనితీరు నిరంతరం పర్యవేక్షించడంతో పాటు నష్టాలతో మూతపడిన, సరిగా పనిచేయని మార్టుల విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సెక్రటరీ ౘ సీఈవో వాకాటి కరుణ, సెర్ప్ డైరెక్టర్లు, మార్కెటింగ్ సిబ్బంది, స్వయం ఏపీ బ్రాండ్ కన్సల్టెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## పొగాకు వేలం కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు


**వర్జీనియా పొగాకు కొనుగోలుపై మంత్రి కింజరాపు సమీక్ష**

అమరావతి (చైతన్య రథం): వర్జీనియా పొగాకు కొనుగోలు ప్రక్రియ, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే చర్యలపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సామాజిక సంక్షేమ, విద్యుత్, రెవెన్యూశాఖల మంత్రులతోపాటు పొగాకు బోర్డు చైర్మన్, పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆక్షన్ ప్లాట్‌ఫార్మ్‌ల పరిస్థితి, కొనుగోలు పురోగతి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి సమగ్రంగా చర్చించారు. ఈనెల 9న టొబాకో బోర్డు కేంద్ర సంయుక్త కార్యదర్శి ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న నేపథ్యంలో రైతులు, పొగాకు కొనుగోలు సంస్థల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధిక రిజెక్షన్ నమోదవుతున్న ఆక్షన్ ప్లాట్‌ఫార్మ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పొగాకు వేలం కేంద్రాలను సంబంధిత సహచర మంత్రులు స్వయంగా సందర్శించి రైతులతో మాట్లాడాలని, కంపెనీల సిండికేట్ వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఆక్షన్లలో పాల్గొనకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కంపెనీలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డు అధికారులను మంత్రి ఆదేశించారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా, వర్జీనియా పొగాకుకు న్యాయమైన ధరలు లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ, చైర్మన్ చిడిపోతు యస్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి గుమ్మిడి ఆదేశం**

అమరావతి (చైతన్య రథం): అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడమే కాదు, పెండింగ్ పనుల పూర్తికి ప్రత్యేక ఫోకస్ పెట్టాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు.



మంగళవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంపై సచివాలయంలోని 3వ బ్లాక్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఎం జన్‌మన్, డిఏ గుగా, ఆర్టికల్ 275, ఎంఎన్‌జీఆర్ఈఎస్, ఎస్ఏఎస్‌సీఐ పథకాల కింద మంజూరైన నిధులు, వాటి వ్యయం, పనుల పురోగతిపై అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఐటీడీఏల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులను సమీక్షిస్తూ.. నిధుల వినియోగం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐటీడీఏల అభివృద్ధిలో భాగంగా అరకు రూ.257 కోట్లు, సీతంపేట రూ.163 కోట్లు, పార్వతీపురం రూ.154 కోట్లు, పాడేరు రూ.134 కోట్లు, రంపచోడవరం రూ.112 కోట్లు, శ్రీశైలం రూ.44 కోట్లు, చింతూరు రూ.34 కోట్లు, నెల్లూరు రూ.19 కోట్లు.. మొత్తంగా రూ.1,049 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్టు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చర్చించారు. మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి, నాణ్యతతో పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు పురోగతి నివేదికలు సమర్పించాలని అధికారులకు మంత్రి గుమ్మిడి స్పష్టం చేశారు.

# పంటల బీమా పథకాలు కొనసాగింపు

- అర్హులైన ప్రతి రైతూ నమోదు చేసుకోవాలి
- రుణ రైతులకు ఆప్ట్-అవుట్ విధానం యథాతథం
- రుణేతర రైతులూ స్వచ్ఛందంగా నమోదు చేసుకోవచ్చు
- అగ్రిస్టాక్ ఫార్మర్ ఐడి, ఈ-పంట ధృవీకరణకు ప్రాధాన్యం
- రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం సబ్సిడీ భారం భరిస్తుంది
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని రైతులకు పంటల భద్రత కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాలను 2026-27 సంవత్సరానికి (ఖరీఫ్-2026, రబీ 2026-27) మరో ఏడాదిపాటు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, సహకార శాఖల ద్వారా సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. పంటల బీమా పథకాల ద్వారా ప్రకృతి వైపరీత్యాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఇతర అనుకోని కారణాలతో పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఖరీఫ్-2026 సీజన్‌లో నోటిఫై చేసిన ప్రాంతాల్లో నోటిఫై చేసిన పంటలను సాగు చేస్తున్న యజమాని రైతులు, కౌలు రైతులు, భాగస్వామ్య సాగుదారులు, పంటపై బీమా హక్కు కలిగిన వారు అందరూ పథకంలో నమోదు చేసుకోవచ్చని మంత్రి పిలుపునిచ్చారు.

### రైతులు గడువులోపు నమోదు చేసుకోవాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఖరీఫ్-2026 సీజన్‌లో వరి మినహా అన్ని నోటిఫైడ్ పంటలకు రుణ కాలం ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు ఉండగా, రుణ, రుణేతర రైతుల నమోదు గడువు జూలై 31గా నిర్ణయించబడిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వరి పంటకు రుణకాలం ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 15 వరకు ఉండగా, నమోదు గడువు ఆగస్టు 15గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రబీ 2026-27 సీజన్‌లో వరి మినహా అన్ని నోటిఫైడ్ పంటలకు రుణ కాలం అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 15 వరకు ఉండగా, నమోదు గడువు డిసెంబర్ 15గా నిర్ణయించారని, వరి పంటకు రుణ కాలం అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఉండగా నమోదు గడువు డిసెంబర్ 31గా నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే, పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఖరీఫ్-2026 సీజన్‌లో అన్ని నోటిఫైడ్ పంటలకు రుణ కాలం ఏప్రిల్ 1 నుంచి జూలై 15 వరకు ఉండగా, నమోదు గడువు జూలై 15గా నిర్ణయించారని చెప్పారు. రబీ 2026-27 సీజన్‌లో జీడిమామిడి పంటకు రుణ కాలం అక్టోబర్ 1 నుంచి నవంబర్ 15 వరకు ఉండగా, నమోదు గడువు నవంబర్ 15గా,టమాటా పంటకు రుణకాలం అక్టోబర్ 1నుంచి డిసెంబర్ 15వరకు ఉండగా, నమోదు గడువు డిసెంబర్ 15గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉభయ పథకాలలో నూరుణరైతులు నమోదు గడువుకు కనీసం ఏడు రోజుల ముందుగా ఆప్ట్-అవుట్ ప్రకటన సమర్పించాల్సి ఉంటుందని, బీమా చేసిన పంటలో మార్పులు ఉంటే ప్రీమియం డెబిట్‌కు రెండు పనిదినాల ముందే సంబంధిత సమా చారాన్ని అందించాలని తెలిపారు. అలాగే, బ్యాంకులు ప్రీమియం చెల్లించి నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయడం సహా సీజనాలిటీ నిబంధనలు యథాతథంగా కొనసాగుతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### రుణ రైతులకు 'ఆప్ట్-అవుట్' విధానంలో బీమా

సీజనల్ పంట రుణం లేదా కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మంజూరైన లేదా పునరుద్ధరించిన రైతులు సంబంధిత బ్యాంకు శాఖల ద్వారా ఆటోమేటిక్‌గా పంట బీమా పరిధిలోకి వస్తారని మంత్రి తెలిపారు. బీమా వద్దనుకునే రైతులు మాత్రమే నమోదు గడువుకు కనీసం ఏడు రోజుల ముందుగా రుణం మంజూరు చేసిన బ్యాంకు శాఖకు లిఖితపూర్వకంగా 'ఆప్ట్-అవుట్' ప్రకటన సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. అలాంటి ప్రకటన సమర్పించని రైతులందరూ స్వయంచాలకంగా బీమా పరిధిలోకి




వస్తారని స్పష్టం చేశారు. నోటిఫై చేసిన పంటలకు సంబంధించి రుణ రైతులకు బీమా వర్తింపజేయడం తప్పనిసరి అని పేర్కొన్న మంత్రి, బ్యాంకులు రైతు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను డెబిట్ చేసి, వాస్తవ సాగు విస్తీర్ణం ఆధారంగా పంటలవారీగా బీమా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ప్రీమియంతో కూడిన సమగ్ర వివరాలను బీమా సంస్థ లకు పంపించడంతో పాటు నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్(ఎన్‌సీఐపీ)లో అప్‌లోడ్ చేయాలని ఆదేశిం చారు. నిర్ణీత సమయంలో ప్రీమియం, రైతుల వివరా లను బీమా సంస్థలకు పంపించడంలో బ్యాంకులు లేదా ప్యాక్స్ (పీఏసీఎస్) విఫలమైతే, బీమా రక్షణ కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ఆయా బ్యాంకులదేనని స్పష్టం చేశారు.

### రుణేతర రైతులకు స్వచ్ఛంద నమోదు

రుణేతర రైతులు స్వచ్ఛందంగా పథకంలో నమోదు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఇందు కోసం యజమాని రైతులు రికార్డ్ ఆఫ్ రైట్స్, ల్యాండ్ పొజెషన్ సర్టిఫికేట్ లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇతర భూ రికార్డులను సమర్పించాల్సి ఉంటుంది. కౌలురైతులు, భాగస్వామ్య సాగుదారులు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఒప్పంద పత్రాలు లేదా సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. అద నంగా బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌బుక్ ప్రతులు, రైతు స్వీయ పంట సాగు ధ్రువీకరణ పత్రం సమర్పిం చాల్సి ఉంటుంది.పూర్తి వివరాలతో సమర్పించిన దర ఖాస్తులను పరిశీలించి ఎన్‌సీఐపీలో నమోదుచేస్తారని, అసంపూర్ణ దరఖాస్తులు లేదా అవసరమైన పత్రాలు లేని దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరని మంత్రి తెలిపారు.

### నమోదు చేసుకునేందుకు పలు మార్గాలు

రైతులు వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, కామన్ సర్వీస్ సెంటర్లు, ఎంపికైన బీమా కంపెనీలు, వాటి అధీకృత మధ్యవర్తులు లేదా ఏజెంట్లు,నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్,క్రాప్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్ ద్వారా నమో దు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. సీఎస్సీ కేంద్రాల ద్వారా నమోదు చేసుకునే రైతులనుంచి ఎలాంటి అద నపు రుసుము వసూలుచేయరనిఆయన వెల్లడించారు.

### అగ్రిస్టాక్ ఫార్మర్ ఐడీ, ఈ-పంట ధృవీకరణ తప్పనిసరి

కేంద్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు 2026-27 సంవత్సరానికి పీఎంఎఫ్‌బీవై, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ పథకాలలో నమోదుకు అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీ కింద చెల్లుబాటు అయ్యే ఫార్మర్ ఐడీతప్పనిసరి అని మంత్రి తెలిపారు.అయితే, ఈనిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరిందని, తుది ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని వెల్లడిం చారు. కేంద్రం నుంచి మినహాయింపు ఉత్తర్వులు అందేవరకు ఫార్మర్ ఐడీ నిబంధన మేరకే నమోదు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే, రైతుల నమోదు వివరాలను ప్రస్తుత సీజన్ ఈ-పంట (డిజిటల్ క్రాప్ సర్వే)వివరాలతో ధృవీకరించే విధానం కూడా 2026-27 సంవత్సరానికి కొనసాగుతుందని తెలిపారు. రైతులపై ప్రీమియం భారం తగ్గించే ఉద్దే శంతో రాష్ట్ర ప్రభుత్వం తనవాటా ప్రీమియం సబ్సిడీని అందిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రక టించిన గడువులోపు అర్హులైన రైతులందరూ పంటల బీమా పథకాలలో నమోదుచేసుకుని ప్రకృతి వైపరీత్యా లు, ప్రతికూల పరిస్థితుల నుంచి తమ పంటలకు ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# తాటి ఉత్పత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ

- నీరా, తాటి బెల్లానికి ప్రోత్సాహం
- కల్లుగీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ





రంపచోడవరం (చైతన్య రథం): రాష్ట్రంలోని తాటి ఉత్పత్తుల అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ చేపడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మరియు ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళ వారం రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన నీరా ప్రోత్సాహం -తాటి ఉత్పత్తుల అభివృద్ధి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ సిహెచ్. శ్రీధర్, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మ, పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయ,శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కె. సత్తిబాబు,గౌడ కార్పొరేషన్ చైర్మన్ కె.గురుమూర్తి, పెరికల సంఘం చైర్మన్ వి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తాడిబోర్డు ఏర్పాటుకు సీఎం ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. మడ అడవుల్లో తాడి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు, తాటి కల్లును నీరాగా, తాటి బెల్లంగా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చే కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చినట్లే, నీరాకు కూడా ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నీరా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజ పానీయమని, ప్రజల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రాన్ని 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఏర్పాటు చేశారని మంత్రి గుర్తు చేశారు. నిడదవోలు ఉద్యాన పరిశోధన కేంద్రంలో సంప్రదాయ పద్ధతిలో తాటి బెల్లం తయారీ జరుగుతుండగా, పందిరిమామిడి కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో తయారీ చేపడుతున్నట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, కల్లుగీత కార్మికుల జీవనోపాధి మెరుగు పడేలా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు.

పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన పరిశోధన కేంద్రం జిల్లాకు ఎంతో విలువైన ఆస్తులని అన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానంలో భాగంగా ప్రజలు పంచదారకు బదులుగా తాటి బెల్లం వినియోగించాలని సూచించారు. కల్లు నుంచి నీరా ఉత్పత్తిని పైలట్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న తాడి చెట్లపై సమగ్ర సర్వే నిర్వహించి, తాడి రైతులకు తాటి ఉత్పత్తులపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యుల లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీషదేవి మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తాటి బెల్లం, నీరావంటి ఉత్పత్తుల ప్రయోజనాలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం జిల్లాలో తాడి రైతులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 300కు పైగా తాడి జాతులు ఉన్నాయని, వాటి ద్వారా అనేక విలువైన ఉత్పత్తులు తయారవుతున్నాయని తెలిపారు. ఉద్యాన పంటల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ద్వారా వేలాది మందికి శిక్షణలు అందించామని, శాస్త్రీయ పరిశోధనలతో నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి కృషి చేస్తున్నామని వివరించారు.

శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కె. సత్తిబాబు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కల్లుగీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గీత కార్మికులకు 10 శాతం వైన్ షాపుల కేటాయింపు ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ కె గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని, గీత కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మంత్రి తాటి బెల్లం, నీరా, తాటి తాండ్ర, తాటి ముంజలు, తాటి పూలు, తాటి ఆధారిత పానీయాలు, తాటి ఆకులతో తయారైన హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి, మార్కెటింగ్ అవకాశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నీరా, తాటి బెల్లం తయారీ యంత్రాలను పరిశీలించి, ప్రజల్లో వాటి పోషక విలువలపై అవగాహన పెంచాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రంలోని తాడి ప్లాంటేషన్‌ను సందర్శించి, తాడి సాగు విస్తరణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా కల్లుగీత కార్మికులు, తాడి రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి, ఈఎస్ శ్రీలత, ఏఈఎస్ సుబ్రమణ్యం, అసిస్టెంట్ కమిషనర్ ఎం వినయ్ బాబు, ఓఎస్‌డీ జవాలీ ఆల్ఫాన్స్, రంపచోడ వరం ఆర్డీఓ కె.స్వాతి,శాస్త్రవేత్తలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# టెంపుల్ టూరిజం తరహాలో హస్తకళల పర్యాటకం

- గోదావరి పుష్కరాల్లో తోలుబొమ్మలాట ప్రదర్శనలు
- హస్తకళల పరిరక్షణ... కూటమి ప్రభుత్వ బాధ్యత
- కళాకారుల ఆరోగ్య పరిరక్షణకు క్లస్టర్లవారీ వైద్య శిబిరాలు
- కళాకృతులపై క్యూఆర్ కోడ్‌తో గుర్తింపునిస్తాం
- కళాకారుల కష్టాన్ని ప్రపంచానికి తెలియజేస్తాం
- వీబీ జీ రాం జీ పథకం కింద కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు
- ఏపీ హస్తకళా మహోత్సవం ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- స్టాల్స్ సందర్శించి.. కళాకారులకు భరోసానిచ్చిన పవన్ కళ్యాణ్
- అన్నా కొణిదల కోసం ఉప్పాడ చీరలు కొనుగోలు




విజయవాడ (చైతన్య రథం): ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం తరహాలో హస్తకళల పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కళాఖండాన్ని రూపొందించిన కళాకారుడికి ఆ గుర్తింపు దక్కే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాకారుల కష్టాన్ని ప్రపంచానికి పరిచయం చేసే విధంగా ప్రత్యేక డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వీబీజీ రామ్‌జీ పథకంకింద క్లస్టర్ల వారీగా కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హస్తకళల పరి రక్షణకు అన్నివిధాల చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హస్తకళాకారుల ఆరోగ్య పరిరక్షణకు క్లస్టర్ల వారీగా నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఏర్పాటు చేసిన 'ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం2026'ను పవన్‌కళ్యాణ్ ప్రారంభించారు. మంగళవారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటుచేసిన ఈ మహోత్స వంలో రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ హస్తకళాకారులు ఉత్పత్తి చేసిన కళారూపాలను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన రామాయ ణంలోని రావణ సంహార ఘట్టాన్ని తిలకించారు. సతీమణి శ్రీమతి అన్నా కొణిదల కోసం ఉప్పాడ జాందానీ చీరలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాల్‌ను సందర్శిస్తూ, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ కళాకారులకు తనవంతు ప్రోత్సాహం అందించారు. కళాకారులతో మమేకమవుతూ, వారి నైపుణ్యాన్ని అభినందించారు. కళాకారుల సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కళాకారుల కోరిక మేరకు క్లస్టర్ల వారీగా గ్రూపు ఫోటోలు దిగారు. మన రాష్ట్రానికే సొంతమైన హస్తకళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

### తోలుబొమ్మలాటలో ఆకట్టుకున్న రావణ సంహార ఘట్టం

ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవంలో మొదటి అడుగుగా కాకినాడకు చెందిన తోలుబొమ్మల కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పవన్ కళ్యాణ్ సందర్శించారు. సనాతన ధర్మ ఔన్నత్యాన్ని తెలియజేసే విధంగా రూపొందించిన రామాయణ, భారత, భాగవత కళారూపాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన రావణ సంహార ఘట్టం అందర్నీ ఆకట్టుకుంది. తరతరాలుగా తోలుబొమ్మలాటను నమ్ముకుని జీవనాధారం సాగిస్తున్న తమ కుటుంబాలు, నేడు అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు ఇచ్చే స్థితికి చేరుకున్నట్టు కళాకారులు వివరించారు. తోలుబొమ్మలాట ఔన్నత్యాన్ని చాటేలా రాబోయే గోదావరి పుష్కరాల్లో తోలుబొమ్మలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### అన్నా కొణిదలకు ఉప్పాడ చీరల కొనుగోలు

అనంతరం ఉప్పాడ చీరల స్టాల్‌ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. మూడు ఉప్పాడ జాందానీ పట్టు చీరలను సతీమణి శ్రీమతి అన్నా కొణిదల కోసం, తన కోసం కొన్ని వస్త్రాలు కొనుగోలు చేశారు. అరటిపీచుతో తయారు చేసిన హ్యాండ్ బ్యాగులు, ఫైల్స్ తదితర పర్యావరణహిత ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. తయారీ విధానాన్ని కళాకారులను అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి హ్యాండ్ బ్యాగ్ కొనుగోలు చేశారు.

### స్టాల్స్ సందర్శిస్తూ.. సాధకబాధకాలు తెలుసుకుంటూ...

తిరుపతి వుడ్ కార్వింగ్ కళాకారులు రూపొందించిన చెక్క బొమ్మల స్టాల్‌ను సందర్శించి, అద్భుత కళాఖండాలను మలచిన కళాకారులను ప్రశంసించారు. వారి నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రతిమను కొనుగోలు చేశారు. శ్రీకాళహస్తి కలంకారి వస్త్రాల స్టాల్‌లో పెన్ కలంకారీ ఆర్ట్‌తో రూపొందించిన వస్త్రాలు, దుప్పట్లు పవన్ కళ్యాణ్‌ని ఆకట్టుకున్నాయి. కలంకారీ చేనేత కళాకారుల కష్టం ప్రతి ఒక్కరు తెలుసుకునేలా వీడియో డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పెడన కలంకారీ స్టాల్ సందర్శనలో తమకు ప్రభుత్వం నుంచి ఇండిగో కలర్స్, కామన్ ఫెసిలిటీ సెంటర్ల ప్రస్తావన రాగా సౌకర్యాల కల్పనకు భరోసా ఇచ్చారు. నరసాపురం లేస్ స్టాళ్లు



సందర్శించిన సందర్భంలో వారికి వస్తున్న ఆరోగ్య సమస్యలను కళాకారులు ప్రస్తావించారు. కళాకారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. క్లస్టర్ల వారీగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

### మన కళలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెస్తాం

బ్యాటరీ సహాయం లేకుండా నడిచే సైంటిఫిక్ చెక్క బొమ్మల స్టాల్ పవన్ కళ్యాణ్‌ని ఆకట్టుకుంది. చెక్కతో చేసిన టెలిస్కోప్ తదితర ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. పంచాయతీల పరిధిలో ఉన్న ప్రతి స్కూల్లో ఈ సైంటిఫిక్ బొమ్మలు ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన సవర కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్‌లో సుదీర్ఘ సమయం గడిపారు. సంప్రదాయ సవర కళలో పురాణ కథలు, జాతీయ నాయకుల చిత్రాలతో కూడా రూపొందించాలని సూచన చేశారు. ఒక కళాఖండాన్ని తయారు చేసిన కళాకారుడికి గుర్తింపు దక్కే విధంగా ప్రతి ఆర్ట్ మీద ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అందులో కళాకారుడి పేరు, అతను రూపొందించిన కళకి సంబంధించిన స్టోరీ పొందుపరచాలని అధికారులకు సూచించారు. మన కళలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కాలని, జపాన్ తరహాలో ఆర్టిస్టులను గౌరవించాలని సూచించారు.

సవర కళాకారుల కోసం వీబీజీ రామ్‌జీ పథకం కింద ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నరసాపురం లేస్ కళాకారులు కళ్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. అలాగే చేనేతలకు కండరాలు, ఎముకలు, శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. కలంకారీలకు శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. ప్రతి కళాకారుడు ఏకాగ్రతతో ఆ కళను మలిచే క్రమంలో వచ్చే ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. హస్తకళాకారుల ఆరోగ్య పరిరక్షణకు క్లస్టర్ల వారీగా చర్యలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

అనంతరం మన హస్తకళలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇస్తున్న ప్రాధాన్యతను, కల్పిస్తున్న ప్రచారాన్ని తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ ఆయన్ను ఆకట్టుకుంది. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితర ప్రముఖులను కలిసిన సందర్భంలో పవన్ కళ్యాణ్ అందజేసిన కళారూపాలకు సంబంధించిన ఫోటోలు వివరాలతో సహా గ్యాలరీలో ప్రదర్శించారు. ఈ గ్యాలరీ ఉపముఖ్యమంత్రిని ఆకట్టుకుంది. వివిధ క్లస్టర్ల నుంచి మహోత్సవానికి వచ్చిన హస్తకళాకారులతో గ్రూపు ఫోటోలు దిగారు.

హస్తకళల అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఏలూరు కార్పెట్ కళాకారులు, అనంతపురం అరటిపీచు కళాకారుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద 30 మంది చొప్పున కళాకారులను ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు శిక్షణ అందిస్తారు.

గుంటూరు, కాకినాడల్లో పునరుద్ధరించిన లేపాక్షి షోరూంలు, రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నూతనంగా ఏర్పాటు చేసిన షోరూంను వర్చువల్‌గా ప్రారంభించారు.

### లేపాక్షి ఈ-కామర్స్ యాప్ ఆవిష్కరణ

హస్తకళా మహోత్సవం వేదిక నుంచి లేపాక్షి ఈ-కామర్స్ యాప్‌ను పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌తో పాటు యాపిల్ యాప్ స్టోర్‌లోనూ అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా మన రాష్ట్ర హస్తకళా ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్త మార్కెటింగ్ అవకాశాలు దక్కనున్నాయి. దీంతో పాటు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన 100 ఉద్యమ్ వర్క్‌షాపులను ప్రారంభించారు. 2 వేల మంది కళాకారులను అధికారిక పారిశ్రామిక వ్యవస్థలోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ వర్క్‌షాపులను నిర్వహిస్తున్నారు. అనంతరం సంప్రదాయ హస్తకళల పరిరక్షణ, ప్రచారంలో విశేష కృషి చేసిన పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, రాష్ట్ర చేనేత, హస్తకళల విభాగం సలహాదారు శ్రీమతి సుచిత్ర ఎల్లా, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పేదలందరికీ పక్కా గృహాలు

- చంద్రబాబు హయాంలో 8 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తి
- పీఎంఏవై కింద లక్షలాది ఇళ్లు మంజూరు.. వేగంగా నిర్మాణాలు
- పోలవరం నిర్వాసితులకు పునరావాస గృహాలు
- గృహ నిర్మాణ శాఖకు అదనపు సిబ్బంది కేటాయింపు
- సమాచార, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు అందించే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. పేదలకు పక్కా గృహాలు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు కేంద్రం నుంచి అధిక నిధులు సాధించి వారి సొంత ఇంటి కల నిజం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏపీ సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్య మొత్తం 13,04,516 ఇళ్లు మంజూరు చేస్తే రూ.10,194 కోట్లు ఖర్చు చేసి 8,04,853 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అందరికీ ఇళ్లు అందించాలన్న ఏకైక లక్ష్యంతో ఆనాడు రూ.10వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇళ్ల నిర్మాణంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.712.83 కోట్లు అదనపు ఆర్థిక సాయం అందించారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇంటికి రూ.50వేల చొప్పున, ఆదివాసీ గిరిజనులకు ఇంటికి రూ.75వేల చొప్పున అందించి వారికి చేయూతనివ్వడం జరిగిందని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.

గత ప్రభుత్వం పాలనలో పరిశీలిస్తే 18లక్షల 61వేల గృహాలు మంజూరు చేయగా ఆ ప్రభుత్వ పాలన పూర్తయ్యే నాటికి అనగా 2024 మే 31 నాటికి రూ.9,588 కోట్లు ఖర్చు చేసి కేవలం 6లక్షల 70వేల 636 ఇళ్లను మాత్రమే పూర్తి చేయగలిగారని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు. అన్నింటికన్నా అన్యాయం ఏమిటంటే, చంద్రబాబు ప్రభుత్వంలో ఇళ్లు మంజూరై స్వంత నిధులతో ఇంటి నిర్మాణాలు చేపట్టిన 4లక్షల 36వేల 907 మంది లబ్ధిదారుల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసిన గత ప్రభుత్వం పేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటి స్థలాల పంపిణీకి సంబంధించి గత ప్రభుత్వ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 1.50 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు వంతున మహిళా లబ్ధిదారుల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల 29వేల 450 ఇంటి స్థలాలు పంపిణీ చేయగా వాటిలో 7లక్షల 89వేల 550 మందికి గృహాలు మంజూరు చేయగా ఇంకా 12లక్షల 39వేల 900 ఖాళీ స్థలాల్లో ఇళ్లు మంజూరు చేయాల్సి ఉందని మంత్రి పార్థసారధి తెలిపారు.

2024 తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పక్కా గృహాల నిర్మాణాలను వేగవంతం చేసిందని మంత్రి పార్థసారధి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి కేంద్రానికి పంపించి మంజూరు చేయించుకోవడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకంలో




భాగంగా 57,600 గృహాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకంలో భాగంగా 684 ఇళ్లు, పీఎం-జనమన్ కింద 28,430 ఇళ్లు మొత్తం 86,714 ఇళ్లు మంజూరయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పీఎంఏవై అర్బన్, గ్రామీణ్ మరియు పీఎం-జనమన్ పథకాల కింద రూ.2,102 కోట్లు ఖర్చు చేసి 4లక్షల 56వేల 536 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పక్కా గృహాల నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు కోరగా దాదాపు 10,42,199 దరఖాస్తులు అందాయన్నారు. స్క్రూటినీ అనంతరం నిబంధనల మేరకు 9.50 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో మొదటి విడతగా కేంద్రం 74,812 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. భవిష్యత్తులో అర్హుల సంఖ్యను బట్టి కేంద్రం నుంచి పెద్ద సంఖ్యలో ఇళ్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

పీఎంఏవై అర్బన్ 2.0 పథకానికి యూనిట్ ధర రూ.2.50 లక్షలుగా నిర్ధారించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో రూ.1.50 లక్షలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష అందించనున్నాయన్నారు. అంతేకాకుండా అవసరమైతే ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో సభ్యులైన లబ్ధిదారులు బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. అలాగే అదనంగా స్వచ్ఛభారత్ మిషన్ నుంచి మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడానికి గృహ నిర్మాణ శాఖ కసరత్తు చేస్తుందన్నారు. అర్బన్ హౌసింగ్ పథకంలో ఇప్పటి వరకు 5,801 ఇళ్లు పూర్తి చేయడంతో పాటు రూ.178.95 కోట్లు ఖర్చు చేశామన్నారు. పీఎంఏవై గ్రామీణ్ పథకంలో భాగంగా యూనిట్ ధర రూ.2.39 లక్షలుగా నిర్ధారించడం జరిగిందన్నారు. ఇందులో రూ.72వేలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం రూ.48వేలు అందిస్తున్నాయన్నారు. అంతేకాకుండా రూ.80వేలు వడ్డీ లేని రుణాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.39వేలు అందిస్తున్నామన్నారు.

స్వర్ణ గ్రామం, వార్డుల్లో పని చేసే 370 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు కేటాయించడంతో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అవుతాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు మంత్రి పార్థసారధి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు వివిధ కార్పొరేషన్లలో పని చేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచడంతో గృహ నిర్మాణంలో నైపుణ్యం, విశేష అనుభవం ఉన్న దాదాపు 348 మంది వరకు విధుల్లో కొనసాగే అవకాశం ఉందని, వారి పర్యవేక్షణలో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం అవుతుందని చెప్పారు.

పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని గృహ నిర్మాణ శాఖ చేపడుతుందని మంత్రి పార్థసారధి తెలిపారు. ఇప్పటికే బుట్టాయిగూడెం, తాడువాయి తదితర ప్రాంతాల్లో వేగంగా గృహ నిర్మాణాలు చేస్తున్నామన్నారు. పునరావాసంలో భాగంగా పోలవరం పూర్తయ్యేలోపు నిర్వాసితులు అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు.

---

విజయవాడ నుంచి వారణాసి, కోల్‌కతాలకు

## కొత్త ఇండిగో విమాన సర్వీసులు

*ఆగస్టు 13నుండి మంగళ, గురు, శనివారాల్లో సర్వీసులు*

*పర్యాటక, వ్యాపార రంగాలకు ఊతమిస్తామన్న మంత్రి దుర్గేష్*



విజయవాడ(చైతన్యరథం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రయాణికుల కు ఇండిగో ఎయిర్‌లైన్స్ సరికొత్త శుభవార్త అందించింది. ఆగస్టు 13, 2026 నుంచి విజయవాడను ఆధ్యాత్మిక నగరమైన వారణాసి, మరియు చారిత్రక నగరమైన కోల్‌కతాతో అనుసంధానిస్తూ విజయవాడ నుంచి కొత్త విమాన సర్వీసులను ప్రారం భించనున్నట్లు ఇండిగో సేల్స్ ప్రతినిధులు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా విజయవాడ నుంచి వారణాసి, కోల్‌కతా నగరాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభంకావడం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షంవ్యక్తం చేశా రు. ఈ సర్వీసులు ప్రయాణికులకు ఎంతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, పర్యాటక, వ్యాపార రంగాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. వారంలో నిర్ణీత రోజుల్లో (మంగళ, గురు, శనివారాల్లో) ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఇండిగో ప్రతినిధులు పేర్కొన్నారు.

వివరాల్లోకి వెళ్తే 6ఈ 6502 నెంబర్ గల ఫ్లైట్ సాయంత్రం6.20కి విజయవాడ ఎయిర్‌పోర్ట్‌నుంచి ప్రారంభమై రాత్రి 8:15 గంటలకు వారణాసి చేరుతుందన్నారు. అంతకుముందు 6ఈ 6501 నెంబర్‌గల ఇండిగో ఫ్లైట్ వారణాసినుంచి సాయంత్రం 3.55కి బయలుదేరి సాయంత్రం 5.50కి విజయవాడ చేరుకుంటుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అదేవిధంగా విజయవాడ నుంచి సాయంత్రం 6.20కి ప్రారంభమై వయా వారణాసి మీదుగా రాత్రి 10.15 గంటలకు కలకత్తా ఒక సర్వీస్ చేరుతుం దని తెలిపారు. మధ్యాహ్నం 2.10 గంటల కు కలకత్తా నుంచి బయలుదేరి వారణాసి మీదుగా సాయంత్రం 5.50 గంటలకు మరో సర్వీస్ విజయవాడ చేరుతుందన్నా రు. కార్యక్రమంలో ఏపీ సేల్స్ మేనేజర్ మోహిత్ కృష్ణ,విజయవాడ అసిస్టెంట్ మేనే జర్ (ఆపరేషన్స్) సుభాని పాల్గొన్నారు.

---

## 'క్వాంటం'లో దేశానికే ఏపీ ఆదర్శం

- డిసెంబర్ నుంచి అమరావతి క్వాంటం కంప్యూటర్ ప్రారంభం
- రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ల తయారీ, ఎగుమతులే లక్ష్యం
- అమరావతి క్వాంటం ట్విన్ టవర్స్‌తో అత్యాధునిక వసతులు
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమల మంత్రి కొండపల్లి



అమరావతి (చైతన్య రథం): ఏపీని క్వాంటం సాంకేతిక పరిజ్ఞానంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయంలో ఎంఎస్‌ఎంఈ సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, శాస్త్రజ్ఞులతో వెండర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో మంత్రి మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 7న 'అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించడం ద్వారా రాష్ట్రం సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలిచిందన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టివంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఇక్కడ ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే రెండేళ్లలోనే అమరావతి నుంచే క్వాంటం కంప్యూటర్లను విదేశాలకు ఎగుమతి చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యాలకు అనుగుణంగానే తామంతా పని చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తీసుకున్న క్వాంటం మిషన్ రాష్ట్రాభివృద్ధికి, యువతకు ఎన్నో క్రియేటివ్ అవకాశాలను అందిస్తుందని, ఈ మిషన్ తయారీ రంగంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుందన్నారు. దీనివల్ల స్థానిక కుటుంబాలకు, యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి తెలిపారు. ఐటీ రంగం ఇప్పటికే ఏపీలో బలమైన పునాదిని కలిగి ఉందని, ఇప్పుడు క్వాంటం రంగం కూడా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. యువత మరియు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ సహకారంతో కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుని, తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని ఆయన సూచించారు.

అమరావతిలో ఏర్పాటు చేస్తోన్న భారతదేశపు మొట్టమొదటి క్వాంటం కంప్యూటర్ (133-క్యూబిట్ సామర్థ్యం) ఈ యేడాది డిసెంబర్‌కు అందుబాటులోకి రానుందని.. అమెరికా వెలుపల ఐబీఎం క్వాంటం సిస్టమ్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ప్రపంచంలోనే రెండో అత్యంత అధునాతన 156-క్యూబిట్ 'హెరాన్ ప్రాసెర్' తో భారతదేశ క్వాంటం లక్ష్యాలు 2030కంటే ముందే సాకారం కానున్నాయని మంత్రి తెలిపారు. అమరావతిలో నిర్మించే క్వాంటం ట్విన్ టవర్స్‌తో కంప్యూటింగ్, పరిశోధనలు మరియు సాంకేతిక సంస్థలకు అత్యాధునిక మౌలిక వసతులు లభిస్తాయని మంత్రి తెలిపారు. క్వాంటం స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, హార్డ్‌వేర్ తయారీ సంస్థలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ 2025-30 ప్రకారం ప్రత్యేక రాయితీలు, ప్యాకేజీలు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ డాక్టర్ జెబీవి రెడ్డి, క్యూబిట్ ఫోర్స్ కంపెనీ నుంచి వెంకట్, నేషనల్ ఫిజికల్ లాబరేటరీనుంచి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఏఐ పవర్డ్ టూరిజం స్టేట్‌గా ఏపీ

- సచివాలయంలో ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ, ఎక్స్‌ప్లర్జర్ మధ్య ఏంవోయూ
- రాష్ట్రవ్యాప్తంగా నివు ఏఐ విస్తరణ..
- 100కు పైగా పర్యాటక ప్రాంతాల్లో 'నివు ఏఐ' సేవలు..
- మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం
- లక్ష్యాల దిశగా వేగంగా అడుగులు: మంత్రి దుర్గేష్



అమరావతి (చైతన్య రథం): ఏపీని దేశంలోనే మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ చారిత్రాత్మక అడుగు వేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో ప్రముఖ ట్రావెల్ సంస్థ 'ఎక్స్‌ప్లర్జర్' రూపొందించిన 'నివు ఏఐ' ప్లాట్‌ఫారమ్ వినియోగానికి ఏపీ పర్యాటక అథారిటీ మూడేళ్ల వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఏపీటీఏ ఎండీ  అమ్రపాలి, ఏపీటీఏ సీఈఓ ఏఏఎల్ పద్మావతి ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రి కందుల దుర్గేష్ సంబంధిత అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. కీలక ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని 100కు పైగా ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాలలో పర్యాటకులకు బహుభాషా ఏఐ సహాయాన్ని అందించనుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పనితీరు బాగుంటే కాలపరిమితిని పొడిగించే అవకాశమున్నట్టు తెలిపారు. మొదటి ఏడాదిలో 30 ప్రధాన ప్రాంతాల్లో, మూడేళ్లలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నట్టు స్పష్టం చేశారు. దీనివల్ల పర్యాటకులకు ఎలాంటి ఖర్చు లేదని, ఇది పూర్తిగా ఉచితమని, ఎలాంటి ప్రత్యేక యాప్‌లు డౌన్ లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి దుర్గేష్ వివరించారు. పర్యాటకుల ప్రాధాన్యతలు, భాషలు, ప్రవర్తనా సరళిని విశ్లేషించి భవిష్యత్తు ప్రణాళికలు రచించడానికి ఏపీటీఏకు రియల్-టైమ్ అనలిటిక్స్ లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఈ టెక్నాలజీ ఎలా పని చేస్తుందో లైవ్‌లో టెస్ట్ చేసి చూపించారు. ఆస్క్ ఏఐ పేరుతో ఉన్న క్యూఆర్ కోడ్‌ని ఆవిష్కరించారు. మంత్రి దుర్గేష్, సెక్రటరీ అజయ్ జైన్ స్వయంగా ఏఐ టెక్నాలజీని వినియోగించి స్వయంగా సంభాషించారు. పర్యాటక ప్రాంతాల విశేషాలను మీడియా ప్రతినిధుల ఎదుట తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం ప్రకారం పర్యాటకులు రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని కోటలు, బీచ్‌లు, చారిత్రక కట్టడాలు మరియు దేవాలయాల వద్ద ఏర్పాటు చేసే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా 'నివు ఏఐ'తో నేరుగా సంభాషించవచ్చని వివరించారు. వాయిస్ లేదా టెక్స్ట్ రూపంలో 130కు పైగా భాషల్లో ఆయా ప్రాంతాల చరిత్ర, సంస్కృతి మరియు ప్రాముఖ్యతను పర్యాటకులు తెలుసుకోవచ్చన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి ముందు.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలలో పైలట్ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రతిరోజూ వందలాది భక్తులు ఏఐ సేవలను ఉపయోగించుకుంటూ, తమకు నచ్చిన భాషల్లో ఆలయ విశిష్టతను, పూజా విధానాలను తెలుసుకుని అద్భుతమైన స్పందన అందించారని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలోని 'స్వర్ణాంధ్ర విజన్-2047' లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. స్థానిక తెలుగు భక్తుల నుండి అంతర్జాతీయ పర్యాటకుల వరకు ప్రతి ఒక్కరికీ మన సంస్కృతి, వారసత్వాన్ని వారి సొంత భాషలోనే తెలుసుకునే అద్భుతమైన సాంకేతికత ఇది అని, తానే స్వయంగా ఈ 'నివు ఏఐ'ని తెలుగులో పరీక్షించానని, ఇది ఎంతో ఖచ్చితత్వంతో, గౌరవపూర్వకంగా సమాధానాలు ఇస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. గోదావరి పుష్కరాల్లో ఇది ఎక్కువగా భక్తులకు ఉపయోగపడనుందని తెలిపారు. రెండేళ్ల కాలంలో ఏపీ పర్యాటక రంగంలో తెచ్చిన వినూత్న సంస్కరణలు, టెక్నాలజీకి పెద్దపీట వేయడం మెచ్చి పలువురు ముందుకొస్తున్నారన్నారు.

పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ.. ఈ సాంకేతికత ద్వారా ఆంధ్రప్రదేశ్ టూరిజం సరికొత్త పుంతలు తొక్కడమే కాకుండా, ఇతర రాష్ట్రాలకు, దేశాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ టెక్నాలజీ సామాన్యుడికి, పర్యాటకుడికి సైతం అర్థమయ్యేలా ఉందన్నారు.

ఏపీటీఏ సీఈఓ ఏఏఎల్ పద్మావతి మాట్లాడుతూ.. "ఈ భాగస్వామ్యం రెండు అద్భుతమైన రంగాలను ఒకచోటకు చేరుస్తుందని, అందులో ఒకటి ఏపీ వారసత్వపు లోతుకాగా, రెండవది ప్రపంచస్థాయి భారతీయ సాంకేతికత అన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి సందర్శకుడు ఈ రాష్ట్రాన్ని సందర్శించే అనుభవాన్ని పూర్తిగా మార్చనున్నామన్నారు. ప్రపంచంలోనే మరెక్కడాలేని ఒక అపూర్వమైన ప్రక్రియగా కొనియాడారు. టెక్నాలజీకి ఏపీ పెద్దపీట వేస్తుందని.. వీరిని పీఎం కార్యాలయం సెలెక్ట్ చేసారని తెలిపారు. ప్రముఖ సినీనటుడు, సామాజిక సేవకర్త సోనూసూద్ ఎక్స్‌ప్లర్జర్ కంపెనీలో భాగస్వామి, వాటాదారుగా ఉన్నారని వివరించారు.

ఎక్స్‌ప్లర్జర్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జితిన్ భాటియా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం తమకు దక్కిన గౌరవమన్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ప్రతి ప్రధాన పర్యాటక ప్రాంతం ప్రతి సందర్శకుడితో, ప్రతి భాషలో మాట్లాడే మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవబోతోందని స్పష్టం చేశారు. తమపై నమ్మకం ఉంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీఏ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ వారసత్వం, చరిత్ర, ఆధ్యాత్మిక సంప్రదాయాలపై 'నివు ఏఐ'కి శిక్షణ ఇవ్వడానికి మా బృందాలు రేయింభవళ్లు శ్రమిస్తున్నాయి. మంగళగిరిలోని రెండు మహాక్షేత్రాలలో జరిగిన పైలట్ ప్రాజెక్ట్‌లో ప్రతిరోజూ వందలాది భక్తులు ఇప్పటికే నివు ఏఐతో మాట్లాడుతున్నారు. గౌరవంతో, శ్రద్ధతో రూపొందించిన ఈ సాంకేతికత సందర్శకులు ఆ ప్రదేశంతో కనెక్ట్ అయ్యే విధానాన్ని ఎంతగానో మెరుగుపరుస్తుందని ఇది మాకు నిరూపించింది. రాష్ట్రంలోని ప్రతి పర్యాటక ప్రాంతంలోనూ ఇదే విధమైన లోతైన అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అన్నారు. ప్రస్తుతం 75 దేశాలలో 22 మిలియన్లకు పైగా ఉన్న వినియోగదారులున్నారని, ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీకి తమ ప్లాట్‌ఫారమ్‌ను ప్రదర్శించడానికి ఎంపికైందని తెలిపారు.

# 'అగ్రి' బాధితులకు ఆరు నెలల్లో న్యాయం

- వైసీపీ హయాంలో అగ్రి గోల్డ్ ఆస్తుల పత్రాలు ధ్వంసం
- భూముల రికార్డులు నాశనం చేశారు..
- సీఐడీ దగ్గరున్న హార్డ్ డిస్క్‌లు సైతం మాయం
- ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాగింగ్ విధానం
- పక్షానికోసారి మంత్రుల కమిటీ సమీక్ష
- సబ్ కమిటీ భేటీ అనంతరం మీడియాతో మంత్రి నాదెండ్ల



అమరావతి (చైతన్యరథం): "అగ్రిగోల్డ్ వల్ల నష్టపోయిన ప్రతి బాధితుడికి న్యాయంజరగాలి. వచ్చే ఆరు నెలల్లో ఓ ప్రణాళిక ప్రకారం న్యాయపరమైన అన్నిఅంశాలను పరిష్కరించుకొని డిపాజిటర్ల డబ్బులు తిరిగి చెల్లించేలా ముందుకువెళ్తున్నాం. అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారానికి ఓ ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకున్నారు. కోర్టు ఆదేశాలను అనుసరించి, వచ్చే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ ఆస్తులను అమ్మి డిపాజిటర్లందరికీ న్యాయం చేస్తాం" అని అగ్రిగోల్డ్‌పై క్యాబినెట్ మంత్రుల సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖా మాత్యులు, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం సచివాల యంలో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారంకోసం నియమించిన మంత్రుల క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది.

హోంశాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా)లతో కలిసి మనోహర్ అగ్రిగోల్డ్ సమస్యలపై చర్చించారు. ప్రస్తుత కేసు పరిస్థితి, ఆస్తుల వేలం, ఇంకా ఎంత మంది బాధితులకు చెల్లింపులు జరగాలి, ప్రణాళిక ప్రకారం ముందుకువెళ్లే అంశాలనుఅధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి తెలియజేశారు.

భేటీ అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ముందుకు వెళ్తున్నాం.న్యాయపరమైన అంశాలు,చట్టం పరిధిలోని విషయాలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకొని, ప్రతి బాధితుడికీ సొమ్ములు తిరిగిచెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో డిపాజిటర్ల వేదనను పట్టించుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వం న్యాయపరమైన చిక్కులను మరింత జటిలం చేసింది. అగ్రిగోల్డ్‌లో ఎందరో బాధితులు.. బిడ్డల పెళ్లిళ్లు, చదువులు ఇతర అవసరాల కోసం డిపాజిట్ చేసిన సొమ్ములకు వైసీపీ పాలకులు సమాధానం చెప్పలేదు.

## అగ్రిగోల్డ్ ముసుగులో వైసీపీ భారీ అవినీతి

అగ్రిగోల్డ్ ఆస్తులను గత వైసీపీ ప్రభుత్వం పరిరక్షించడం మాట దేవుడెరుగు... కనీసం ఆస్తుల పత్రాలను కూడా రక్షించలేదు. ఆస్తుల గుర్తింపు, సర్వే నంబర్ల నిర్ధారణ కూడా చేయలేదు. వైసీపీ ప్రభుత్వ 5 సంవత్సరాల్లో అగ్రిగోల్డ్ భూములరికార్డులన్నీ ధ్వంసం చేశారు. ఆఖరికి సీఐడీ అధికారుల వద్ద ఉన్న హార్డ్ డిస్కులను కూడా మాయం చేశారు. ఆస్తులపై వైసీపీ పెద్దలు పెద్ద అవినీతి కుంభకోణం చేశారు. డిపాజిటర్లకు ఇచ్చిన రూ.882కోట్లలో కూడా వైసీపీ నాయకులు తప్పుడు పేర్లతో స్వాహా చేయాలని చూశారు. నిజమైన లబ్ధిదారులకు డబ్బులు చేరకుండా, దొంగ అకౌంట్లతో డిపాజిటర్ల సొమ్ము దిగమింగాలని చూశారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో డిపాజిటర్లంతా డబ్బులు వస్తాయని ఆశగా ఎదురుచూసి విసిగిపోయారు. 12 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న అగ్రిగోల్డ్ లబ్ధిదారులందరికీ తగిన న్యాయం చేస్తాం. ఈ రోజు ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాం. వచ్చే ఆరు నెలల్లో డిపాజిటర్లందరికీ న్యాయం చేసేలా ముందుకు వెళ్తాం.

## జియో ట్యాగింగ్ ద్వారా ఆస్తుల రక్షణ

అగ్రిగోల్డ్ డిపాజిటర్లు ఆరు రాష్ట్రాల్లో ఉంటే, అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. 11.57 లక్షల మంది డిపాజిటర్లకు అతి త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అన్ని శాఖలను సమన్వయం చేసుకొని, తగిన విధంగా ముందుకు వెళ్లేలా తగిన ప్రణాళికను రూపొందించాం. రాష్ట్రంలోని డిపాజిటర్లకు రూ.3,944 కోట్లు రావాల్సి ఉంది. దీంతోపాటు సీఐడీ దర్యాప్తులో రూ.2 వేల కోట్లకు సంబంధించిన బాండ్లు ఏజెంట్ల వద్ద ఉండిపోయినట్లు తేలింది. 30 రోజుల్లోపు వారి వద్ద ఉన్న బాండ్లను స్వాధీనం చేసుకుంటాం. మొత్తం అగ్రిగోల్డ్‌కు 8 రాష్ట్రాల్లో కలిపి 23,599 ఎకరాల భూములున్నట్లు గుర్తించాం. వీటిని సంరక్షించేలా గౌరవరెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్ భూములకు జియో ట్యాగింగ్ చేసేలా ఆదేశాలు ఇస్తారు. ఈ ఆస్తులను పరిరక్షించి, కోర్టుల ద్వారా వేలం వేసి డిపాజిటర్లకు తగిన న్యాయం చేస్తాం.

## 15 రోజులకోసారి సమీక్ష

అగ్రిగోల్డ్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, కోర్టు ఆదేశాలతో భూములను త్వరితగతిన వేలం వేసి, ఆ సొమ్మును డిపాజిటర్లకు అందజేసేలా పనిచేస్తాం. ప్రతి 15 రోజులకోసారి మంత్రుల సబ్ కమిటీ భేటీ ఉంటుంది. కేసుల పురోగతి, పరిష్కారం మీద సమీక్షించి తగిన విధంగా నిర్ణయం తీసుకుంటాం" అని చెప్పారు.

# షెడ్యూల్ ప్రకారమే పోలవరం

- 2027 పుష్కరాలకు ముందే ప్రాజెక్టు పూర్తి లక్ష్యం
- పోలవరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళిక
- ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధం
- వైకాపా హయాంలో కేవలం 2 శాతం పనులే..
- కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో 15 శాతం పనులు పూర్తి
- నిర్వాసితులకు ఇప్పటివరకు రూ.2,250 కోట్లు అందజేత
- మరో రూ.200 కోట్లు త్వరలో అందచేత
- గోదావరికి 70 ఏళ్లలో తొలిసారి జూలై 5న ఇన్‌ఫ్లోలేని పరిస్థితి
- నేడు పట్టిసీమ, తాటిపూడి పంప్‌హౌస్‌ల మోటార్లు ఆన్ చేస్తాం
- జనవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి
- క్షేత్రస్థాయిలో పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలన



పోలవరం (చైతన్య రథం): ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టుపనులు ఆశించిన రీతిలో షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం ఆయన ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించి, అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 2027 పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము పెట్టుకున్న లక్ష్యానికి అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం ప్రతి పని పక్కాగా జరుగుతోందన్నారు.

2014-19 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి కాగా 2019-24 మధ్య 5 ఏళ్ల వైకాపా హయాంలో కేవలం రెండు శాతం మాత్రమే తూతూమంత్రంగా జరిగాయన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో చేసిన పనులకు కేంద్రం నుంచి వచ్చిన రీయింబర్స్‌మెంట్ నిధులను కూడా దారి మళ్లించేసిన నీచ చరిత్ర జగన్‌దని అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో 15 శాతం పోలవరం పనులు పూర్తి చేశామన్నారు. జగన్ హయాంలో ధ్వంసం, విధ్వంసం కారణంగా పాడైన డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్‌ను రూ.990 కోట్ల వ్యయంతో 440 రోజుల్లో పూర్తి చేయడం తమ ప్రభుత్వ సమర్థతకు, చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్టతకు, సీపేజీ అరికట్టడానికి ఉద్దేశించిన బట్రస్ డ్యామ్ 100 శాతం పూర్తి చేశామని రామానాయుడు చెప్పారు. దీనివల్ల వర్షాకాలంలో కూడా పనులు ఆగవన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మెయిన్ డ్యామ్, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్‌కు సంబంధించి గ్యాప్-1 పనులను గత ఏడాది మేలో ప్రారంభించి సంవత్సరంలో 48 శాతం పూర్తి చేశామన్నారు. అలాగే గ్యాప్-2లో పనులు గత ఏడాది నవంబర్‌లో ప్రారంభించి ఇంకా సంవత్సరం పూర్తి కాకుండానే 29 శాతం పూర్తి చేశామన్నారు. రేపు వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా 8.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని నిల్వ చేసినట్లు మంత్రి చెప్పారు. అలాగే రాక్‌కు సంబంధించి 42.2 లక్షల క్యూబిక్ మీటర్లు అవసరం కాగా, 13 లక్షల క్యూబిక్ మీటర్లు సిద్ధం చేశామన్నారు.

ఇలా ప్రాజెక్టు పనులు ఒక క్రమ పద్ధతిలో.. ప్రణాళిక ప్రకారం పగడ్బందీగా, పారదర్శకంగా జరుగుతున్నాయని రామానాయుడు వివరించారు. అలాగే ప్రాజెక్టు కనెక్టివిటీకి సంబంధించి కుడి, ఎడమ కాలువల్లో నాలుగు టన్నెల్స్ నిర్మించాల్సి ఉండగా ఇప్పటికి మూడు పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులు మరో 10 రోజుల్లో పూర్తవుతాయన్నారు.

### పోలవరం నిర్వాసితులు త్యాగధనులు

పోలవరం ప్రాజెక్టుకి పొలాలను, స్థలాలను ఇచ్చిన నిర్వాసితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్యాగధనులుగా కొనియాడతారన్నారు. అందువల్లనే వారికి ఇప్పటివరకు తనచేతుల మీదుగా రూ.2,250 కోట్లు అందజేశారన్నారు. త్వరలో మరో రూ.200 కోట్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. అలాగే కాలనీల నిర్మాణం పూర్తి, సదుపాయాల కల్పన తదితర విషయాలను ఆయన గణాంకాలతో వివరించారు. పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిఅవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, కేంద్ర సహకారం కారణమన్నారు.

### టూరిజం హబ్‌గా పోలవరం

పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత గడువులోపల పూర్తి చేయడమే కాకుండా, ఈ ప్రాంతాన్ని అతిపెద్ద పర్యాటక కేంద్రంగా, టూరిజం హబ్‌గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారని రామానాయుడు చెప్పారు. అందులో భాగంగానే రూ.500 కోట్ల వ్యయం కాగల ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. కొన్ని పనులు కూడా ప్రారంభించామన్నారు. పోలవరం ప్రాజెక్టును సమీప పట్టణాలకు, నగరాలకు అనుసంధానించే రోడ్లు, ఐకానిక్ వంతెనలు నిర్మిస్తామన్నారు. భద్రాచలం వరకు పాపికొండల మీదుగా బోటు షికార్లు, కాటేజీలు అనేకం వస్తాయన్నారు.

### ఎల్‌నినో నేపథ్యంలో ముందస్తు చర్యలు

ఎల్ నినో, సూపర్ ఎల్ నినోల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరుణంలో, మన రాష్ట్రంలో ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఎల్ నినో లేని రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార-జల హారతి 100 రోజుల కార్యక్రమం చేపట్టారన్నారు.

అతివృష్టి, అనావృష్టి ప్రాంతాల్లో డ్రెయిన్లు, కాలువలు ఏర్పాటు చేసి వీటిని సమీప చెరువులకు అనుసంధానించడం ద్వారా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టవచ్చు అన్నారు. జలధార-జలహారతి కార్యక్రమంలో ఇప్పటికి 98రోజులు పూర్తయ్యాయని అన్నారు. ఈ పనులన్నీ సత్ఫలితాలు ఇవ్వబోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూమినే జలాశయంగా మార్చుకుని భూగర్భ జల సంపదను వృద్ధి చేయడమేనని ఆయన వివరించారు. భూగర్భ జల మట్టం ఒక మీటరు పెరిగితే 99 టీఎంసీల నీరు లభ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. అలాగే సమర్థ నీటి యాజమాన్యం వల్ల నీటి పొదుపును పాటించవచ్చు అన్నారు. ఉదాహరణకు మన కృష్ణానదిని తీసుకుంటే జూరాల, ఆల్మట్టి, శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో నీళ్లు లేవు. పులిచింతలలో మాత్రం ఈరోజు కూడా 28 టీఎంసీల నీరు ఉంచుకోగలిగామని మంత్రి వివరించారు.

70 సంవత్సరాల చరిత్ర తీసుకుంటే జూలై 5వ తేదీన కూడా గోదావరికి ఇన్‌ఫ్లో లేకపోవడం ఇదే మొదటిసారి అని మన ఇరిగేషన్ నిపుణులు చెబుతున్నారు. ఈరోజే 56,000 క్యూసెక్కుల నీరు వచ్చిందని, ఈ రాత్రికి పోలవరం దగ్గరకు లక్ష క్యూసెక్కులు రావచ్చని అంచనా వేస్తున్నట్లు రామానాయుడు చెప్పారు. రేపు బుధవారం ఉదయం పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల మోటార్లు ఆన్ చేసి, నీటిని విడుదల చేస్తామని ఆయన అన్నారు. ఇలా ప్రాధాన్యక్రమంలో అత్యవసరాల ప్రాతిపదికన నీటిని పొదుపుగా వాడుకుందామన్నారు. ఎల్ నినోను సమర్థంగా ఎదుర్కొందామన్నారు. ప్రతినిత్యం.. ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకి నీరు అందించాలని ఆలోచించే చంద్రబాబు ఉండటం మన అదృష్టంగా రామానాయుడు అభివర్ణించారు. అందువల్ల ఆయనే మనందరికీ భద్రత, భరోసా అని రామానాయుడు పేర్కొన్నారు.

పోలవరం ప్రధాన డ్యామ్ ఈసీఆర్‌ఎఫ్ పనుల పరిశీలన అనంతరం జలవిద్యుత్ కేంద్రం పనులను పరిశీలించి, పనుల పురోగతిని అధికారులు, మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈవారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్షనిర్వహిస్తారని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలన అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్, ప్రాజెక్టు పనుల పురోగతి, గోదావరి డెల్టా ప్రక్షాళన, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, గోదావరి డెల్టా సీఈ చిన్నబాబు, పోలవరం ఎస్ఈ రామచంద్రరావు, మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు సతీష్ బాబు, గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాల ఆవేదన కలచివేస్తోంది: మంత్రి అచ్చెన్న

- గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా రావాలని ప్రార్థిస్తున్నాం
- బాధిత కుటుంబాలకు తక్షణ సాయం రూ.10 లక్షలు
- సాయం అదించాలని వైజాగ్ కలెక్టర్‌కు మంత్రి ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకార పడవలోని ఆరుగురు మత్స్యకారుల ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలు ప్రస్తుతం అనుభవిస్తున్న వేదన, ఆందోళన, అనిశ్చితి తమను ఎంతగానో కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమఆత్మీయుల ఆచూకీకోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల మనోవేదనను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని, ఈ క్లిష్ట సమయంలో వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని హామీఇచ్చారు. గల్లంతైన మత్స్యకారులు క్షేమంగా తిరిగి తమ కుటుంబ సభ్యులవద్దకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ,వారి సురక్షిత రాక కోసం రాష్ట్ర ప్రజలందరితో కలిసి ప్రార్థిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీతోపాటు ఇతర సంస్థలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్ బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి వారికి ధైర్యం చెప్పారని, ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆరుగురు గల్లంతై 4 రోజులు గడుస్తున్నందున బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, ప్రభుత్వం వారి వెంటే నిలుస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలపట్ల ప్రభుత్వం సంపూర్ణ సానుభూతితో ఉందని పేర్కొన్న మంత్రి,వారికి తక్షణ సహాయంగా కమిషనర్ సూచనల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధితులు ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం అంద జేయాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషేక్ కిషోర్‌ను ఆదేశించినట్టు వెల్లడించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలబడటం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, వారి బాధను



పూర్తిగా తీర్చలేకపోయినా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను కొనసాగించడంతోపాటు బాధిత కుటుంబాల సంక్షేమానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# కూటమి పాలనలోనే బీసీ జీవితాల్లో వెలుగులు

- రాష్ట్రంలో నీరా పరిశ్రమ అభివృద్ధికి చర్యలు
- కల్లుగీత కార్మికుల జీవనోపాధికై మద్యం పాలసీలో రిజర్వేషన్ కల్పించాం
- నీరా పరిశ్రమతో కార్మికులకు ఉపాధి, సమాజారోగ్యం లక్ష్యంగా కృషి
- బీసీల అభ్యున్నతిపై కుట్రలు చేస్తే ఉపేక్షించేది లేదన్న కొల్లు

రాజమహేంద్రవరం (చైతన్య రథం): రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే.. వైసీపీ నేతలు ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా వ్యవహరించడం సిగ్గుచేటని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజమండ్రిలోని మంజీరా హోటల్లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ప్రధాని సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా సాగుతోందని, అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి బాటలో నడిపించేందుకు నాడు అన్న ఎన్టీఆర్ కృషి చేశారని, వారి స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కల్లుగీత వృత్తిపై ఆధారపడినవారికి అండగా నిలవడంలో లక్ష్యంగా మద్యం షాపుల్లో, బార్లలో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, లైసెన్సు ఫీజులో కూడా 50 శాతం సబ్సిడీ కల్పించామని గుర్తు చేశారు. వడ్డెర కార్మికులకు బిల్డింగ్ మెటీరియల్ మైన్స్‌లో 30 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. బీసీ వర్గాల్లోని వెనుకబాటుతనాన్ని నిర్మూలించే లక్ష్యంతో అధ్యయనం చేస్తున్నామని, అందులో భాగంగా నీరా పరిశ్రమను పరిశీలించామని చెప్పారు. 1986లో అన్న స్వర్గీయ ఎన్టీఆర్ రీసెర్చ్ సెంటర్‌కు భూమిపూజ చేశారని, బడుగు బలహీన వర్గాల్లోని భవిష్యత్ తరాలకు మేలు చేసేలా పని చేయాలని సూచించారని గుర్తుచేశారు. దేశంలోని నలుమూలల నుంచి 200కి పైగా తాడిచెట్లను తీసుకొచ్చి పెంచుతున్నామని, ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న నీరా పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నీరా పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా పలు రకాలైన ఉప ఉత్పత్తులు రూపొందించే అవకాశం ఉంటుందని, వాటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకునే వెసులుబాటు కలుగుతుందని మంత్రి తెలిపారు. కేరళలో కొబ్బరి నీరా, శ్రీలంకలో పలు పరిశ్రమలు ఉన్నాయని, తాటి ముంజల నుంచి తీసిన పిండి పదార్థాలను మైదాకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకునే వెసులుబాటు ఉందని చెప్పారు. ఉత్పత్తులన్నీ పరిశీలించిన తర్వాత ఆయా ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పిస్తే ఆయా వర్గాలకు తోడ్పాటు అందించే అవకాశం కలుగుతుందన్నారు.

నీరా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించడం, గీత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్లు అందించడం, చెట్టుపై నుంచి పడి ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయాలపాలైన వారికి ఆర్థిక తోడ్పాటు అందించామని మంత్రి తెలిపారు. గత ఐదేళ్లపాటు గీత కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, జీవోలు ఇవ్వడం తప్ప ఏ కార్మికుడి కుటుంబానికి కూడా పైసా చెల్లించలేదని విమర్శించారు. గీత కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిన రోజునే చంద్రన్న బీమాను పునరుద్ధరిస్తూ జీవో తీసుకురావడం అభినందనీయమని, కార్మిక శాఖ




నుంచి రూ.5 లక్షలు, ఎక్సైజ్ శాఖ నుంచి రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు 54 మంది చెట్లపై నుంచి పడి మరణించినట్లు గుర్తించామని, వారందరికీ త్వరలోనే ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే వైసీపీ నేతలు ప్రతిరోజూ ఏదో ఒక కుట్ర చేస్తూనే ఉన్నారని మంత్రి ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 మందికి దగా చేశారని, తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, అమర్‌నాథ్ గౌడ్ వంటి ఎంతోమంది బీసీలను కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. బీసీ నాయకత్వంపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని, గత ఐదేళ్లు బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడినప్పుడు నోరెత్తని వైసీపీలోని బీసీ నేతలు ఈరోజు ఏదో జరిగిపోతోందని అనడం సిగ్గుచేటని విమర్శించారు.

నిన్నటివరకు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నించారని, అమరావతే రాజధాని అని, తర్వాత మూడు రాజధానులు అని చెప్పిన వైసీపీ ఇప్పుడు నీచమైన రాజకీయాలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కుట్రలు చేస్తూ, రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని, ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేవారిని వెనకేసుకొచ్చి సమాజంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో రామతీర్థంలో రాముని శిరస్సు ఛేదించినవారిని వెనకేసుకొచ్చారని, అంతర్వేదిలో రథం దగ్ధం చేశారని, విజయవాడ కనకదుర్గ ఆలయంలో వెండి రథంలో సింహాలు దొంగిలించారని గుర్తుచేశారు.

మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లలో ఏకంగా రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడ్డారని, కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది రాష్ట్ర ఖజానా లూటీ చేశారని, కల్తీ మద్యంతో వేలాదిమంది ప్రాణాలు తీశారని మంత్రి ఆరోపించారు. కానీ నేడు మెరుగైన మద్యం పాలసీతో పొరుగు రాష్ట్రాలు సైతం మెచ్చుకునేలా మద్యం పాలసీ అమలు చేశామన్నారు. పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా తీసుకునే నిర్ణయాలను కూడా తప్పుబట్టడానికి సిగ్గుండాలని, విశాఖపట్నం, సూర్యలంకలో బీచ్ షాక్స్ ఏర్పాటు చేస్తే రాద్ధాంతం చేయడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇన్‌డోర్ షాప్స్ పెట్టడాన్ని తప్పుపట్టడం సరికాదని ప్రశ్నించారు.గత ఐదేళ్లలో వైసీపీ చేసిన దోపిడీ మొత్తం క్రమంగా బయటపడుతుండటంతో కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారని మంత్రి విమర్శించారు. ఈమధ్యే జోగి రమేశ్ కల్తీ దందా కేసులో అరెస్టయ్యారని గుర్తుచేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న దుర్మార్గాలన్నింటినీ ప్రజలు గుర్తించారని, వైసీపీ ఐదేళ్ల దుర్మార్గాలను గమనించి 11 సీట్లకు పరిమితం చేశారని, ఇంకా అవే విధానాలు, అవే అరాచకాలకు పాల్పడితే వైసీపీ భూస్థాపితం కావడం తథ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# వైసీపీ భూదందాపై ప్రజా ఫిర్యాదుల వెల్లువ

- కోర్టు తీర్పు తర్వాతా.. వేధింపులు కొనసాగుతున్నాయని ఫిర్యాదు
- రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లతో ఇబ్బందులు: బాధితుల వాపోత
- కొప్పెర్ల గ్రామంలో ఇళ్ల మంజూరుపై దీర్ఘకాలిక డిమాండ్

మంగళగిరి (చైతన్య రథం): ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన పలువురు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కోనాడకు చెందిన దంగా భూలోకం తన అర్జీలో– "కోనాడ గ్రామ సర్పంచ్‌గా మూడు పర్యాయాలు, ఎంపీటీసీగా ఒకసారి ఎన్నికల్లో గెలిచాను. ప్రస్తుతం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శిగా ఉంటున్నాను. మా గ్రామంలో 1997లో ముగ్గురు మహిళల పేరిట మొత్తం 7 సెంట్ల స్థలానికి పట్టాలు మంజూరయ్యాయి. అందులో కొంత భూమిలో ఇల్లు కట్టుకొని, మిగతా భూమిలో కొబ్బరి మొక్కలు వేసుకొని అనుభవిస్తున్నాం. 2020లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దురుద్దేశపూర్వకంగా కొందరు నాపై స్థానిక ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశారు. అప్పటి వైసీపీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ ఫారం-7 నోటీసు ఇచ్చారు. దీనిపై మేము హైకోర్టుకు వెళ్లగా, కోర్టు నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినా మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు ఆదేశాల ప్రకారం మళ్లీ ఫారం-6 ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. ఆయన అనుచరులు నేటికీ మమ్మల్ని వేధిస్తున్నారు" అని పేర్కొంటూ, దీనిపై సమగ్రంగా విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

వైఎస్సార్ కడప జిల్లా ఉత్తుకూరుకు చెందిన బైరెడ్డి చిన్న అంకాలరెడ్డి తన అర్జీలో– "మా గ్రామంలో నేను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన కొంత భూమి గతంలో షేక్ ఖైరున్ బీ పేరుతో 'డాటెడ్ ల్యాండ్' (రిజిస్ట్రేషన్‌కు నిలిపివేసిన భూమి) జాబితాలో ఉండేది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు 05-04-2022న ఈ భూమిని ప్రైవేట్ పట్టా భూమిగా మార్చారు. కానీ ఆ తర్వాత రెవెన్యూ అధికారులు పొరపాటున ఈ భూమిని మళ్లీ 'డాటెడ్ ల్యాండ్స్ ఫ్రీహోల్డ్ డేటా' జాబితాలో చేర్చారు. దీంతో నా భూమికి సంబంధించిన రికార్డుల్లో ఇబ్బందులు ఏర్పడి, రిజిస్ట్రేషన్‌తో పాటు ఇతర రెవెన్యూ సేవలు పొందడంలో సమస్యలు ఎదురవుతున్నాయి" అని పేర్కొంటూ, సమగ్ర విచారణ చేపట్టి ఫ్రీహోల్డ్ డేటా నుంచి ఆ భూమిని తొలగించాలని కోరారు.

ప్రకాశం జిల్లా, తాళ్లూరు మండలం, సోమవరప్పాడు గ్రామానికి చెందిన పుచకాయల వెంకటరావు తన అర్జీలో– "నా పూర్వీకుల ఆస్తి భూమి విషయంలో కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలతో అక్రమంగా మ్యుటేషన్లు చేయించుకున్నారు. దీనిపై రెవెన్యూ కోర్టును ఆశ్రయించాను. ఈ కేసుకు సంబంధించి అద్దంకి ఆర్డీఓ 28 ఫిబ్రవరి 2026న స్పష్టమైన తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నా భూమికి సంబంధించి ఇతరుల పేర్ల మీద జరిగిన అనధికారిక మ్యుటేషన్లు, వెబ్ ల్యాండ్ నమోదులను పూర్తిగా రద్దు చేశారు. ఏపీ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం 1971 నిబంధనల ప్రకారం రెండు నెలల వ్యవధిలో పునర్విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని తాళ్లూరు తహసీల్దార్‌ను ఆదేశించారు. అప్పటి వరకు ఆ భూమిని వివాదాస్పద భూముల రిజిస్టర్‌లో ఉంచాలని ఆదేశించారు" అని తెలిపారు. దీనిపై వేగంగా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన ఆకిరి ప్రసాద్ రావు తన అర్జీలో– "మండలంలోని కొప్పెర్ల గ్రామంలో తెలుగుదేశం సానుభూతిపరులకు ఇల్లు గానీ, ఇంటి స్థలం గానీ ఇప్పటివరకు మంజూరు కాలేదు. గత వైసీపీ ప్రభుత్వం కావాలనే తమపై కక్ష గట్టి ఇల్లు ఇవ్వలేదు. గ్రామంలో బడుగు బలహీన వర్గాలకుచెందిన సుమారు 80 కుటుంబాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం సేకరించిన భూమిలో కొంత భూమి ఖాళీగా ఉంది. ఈ ప్రభుత్వంలో ఆ భూమిలో ఇళ్లు నిర్మించాలని కోరుతున్నాం. అలాగే కొందరు ఇళ్లు అర్ధంతరంగా నిర్మించి ఆర్థిక సాయం లేక సగంలోనే నిలిపివేశారు. దీనిపై కూడా స్పందించి వారికి ఆసరా కల్పించాలి" అని అర్జీ ఇచ్చారు.వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు అందించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు తెలిపారు.





చైతన్యరథం

# ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

**నేడు సంబంధిత శాఖల కార్యదర్శులతో డిప్యూటీ సీఎం భేటీ**

అమరావతి (చైతన్య రథం): ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ సమస్యల పరిష్కారానికి తక్షణ కార్యాచరణ చేపడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఏళ్ల తరబడి సబ్సిడీలు పెండింగ్ ఉన్న అంశంపై బుధవారం ఎంఎస్ఎంఈ, ఆర్థిక, పరిశ్రమల శాఖల కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామన్నారు. మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ అంత్రపెన్యూర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. వారిని ఆప్యాయంగా పలకరించి, సమస్యలు సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



# వాటర్ టూరిజం అభివృద్ధి

**పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం**

**ఛైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడి**

**ఏపీటీడీసీ -ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ఉన్నతస్థాయి సమావేశం**



విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్న సీఎం చంద్రబాబు దూరదృష్టికి అనుగుణంగా, పర్యాటకులకు సురక్షితమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కృషి చేస్తుందని ఛైర్మన్ నూకసాని బాలాజీ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు లక్ష్యాల మేరకు మంగళవారం ఏపీటీడీసీ ప్రధాన కార్యాలయంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అధికారులతో ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ఛైర్మన్ శివప్రసాద్, ఏపీటీడీసీ వాటర్ ఫ్లీట్ జనరల్ మేనేజర్ నాంచారయ్య, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ మేనేజర్ కళ్యాణ్‌తోపాటు ఇరు సంస్థలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోటింగ్ సేవల భద్రత, సెక్యూరిటీ, బోట్ల ఫిట్‌నెస్, సాంకేతిక తనిఖీలు, లైఫ్ జాకెట్ల తప్పనిసరి వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థ, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, ప్రభుత్వ ఉత్తర్వులు, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ నిబంధనల అమలు, భద్రతా ప్రమాణాల బలోపేతంవంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంధనంగా తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఏపీటీడీసీ రాష్ట్రంలోని అన్ని పర్యాటక కేంద్రాల్లో ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. "వాటర్ టూరిజం అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యాటకుల భద్రత అంతకంటే ముఖ్యమైనది. భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. రాష్ట్రంలోని ప్రతి బోటింగ్ కేంద్రంలో అన్ని భద్రతా నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రతి పర్యాటకుడు సురక్షితమైన, ఆహ్లాదకరమైన అనుభూతితో తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ఛైర్మన్ శివప్రసాద్ మాట్లాడుతూ.. ఏపీటీడీసీతో పూర్తి సమన్వయంతో పనిచేస్తూ భద్రతా ప్రమాణాల అమలు, సాంకేతిక మార్గదర్శకాలు, సిబ్బందికి శిక్షణ, ప్రభుత్వ నిబంధనల అమలులో అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలో వాటర్ టూరిజాన్ని మరింత సురక్షితంగా, ఆధునికంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి ఏపీటీడీసీ-ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు.

# నల్లమలలో అలనాటి అమరావతి ఆనవాళ్లు

- 13వ శతాబ్దపు శాసనం వెలుగులోకి..
- చారిత్రక ఆధారాలపై డిప్యూటీ సీఎం పవన్ హర్షం
- వారసత్వ సంపద గుర్తింపు, సంరక్షణ మన బాధ్యతని వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): నల్లమల అటవీ ప్రాంతంలో రాష్ట్ర అటవీశాఖ సహకారంతో భారత పురావస్తు సర్వేక్షణ సంస్థ (ఏఎస్ఐ) చేపట్టిన సర్వేలో నాటి ఆంధ్రుల రాజధానిగా వెలుగులీనిన అమరావతి చరిత్రను తెలియజేసే శాసనాలు వెలుగులోకి రావడం అద్భుత పరిణామమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. గత నెల 10వ తేదీన ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం మండల పరిధిలోని అయ్యంబొట్లపల్లె గ్రామం వెలుపల మొదలుపెట్టిన అన్వేషణలో తెలుగు లిపిలో చెక్కిన 13వ శతాబ్దానికి చెందిన శాసనం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు, అటవీ అధికారులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు.



కాకతీయ రాణి రుద్రమదేవి వద్ద సేనాపతిగా పనిచేసిన మల్లికార్జున నాయకుడు –నాటి ధాన్యకటకం, నేటి అమరావతిలోని బుద్ధదేవునికి కృష్ణానది తీరంలోని వెల్లపల్లి గ్రామాన్ని దానంగా ఇచ్చినట్టు సదరు శాసనం తెలియజేస్తున్నట్టు పురావస్తు శాస్త్రవేత్తలు వివరించారు.

ఈ అంశంపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. "మన చారిత్రక వారసత్వ సాక్ష్యాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తోన్న పురావస్తు శాస్త్రవేత్తలకు, వారికి సహకరిస్తున్న రాష్ట్ర అటవీశాఖ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు. అమరావతిపై చేస్తున్న అసత్య ప్రచారాలకు ఈ శాసనాలు బదులిస్తాయి. అంతేకాదు నేటి ఈ అమరావతిలోనే క్రీ.పూ. 4వ శతాబ్దం నుంచి క్రీ.శ. 13వ శతాబ్దం వరకు బౌద్ధం ఆనవాళ్లు, అమరావతి స్తూపం ఉన్నట్టు ఆధారాలు లభించాయి. ప్రపంచానికి శాంతి సందేశం అందించిన గొప్ప బౌద్ధ క్షేత్రంగా అమరావతి శతాబ్దాలపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందినట్టు తెలుస్తోంది. మన వారసత్వ సంపద గుర్తింపుతోపాటు సంరక్షణ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. నల్లమల అటవీ ప్రాంతంలో మరింత లోతైన పరిశోధనలకు అటవీశాఖ తరపున భవిష్యత్తులోనూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం. వన్య ప్రాణులకు ఇబ్బంది కలగకుండా మన ప్రాచీన వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అన్నారు.

# సమాజ విధ్వంసకులకు అండగా జగన్

- రాజ్యాంగ వ్యవస్థలపై దాడులను సమర్థిస్తున్నారు..
- గొడ్డలి పార్టీది బురద జల్లుడు రాజకీయం
- మెగా డీఎస్సీపైనా వైసీపీది తప్పుడు ప్రచారం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధ్వజం



మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ ఉద్దేశపూర్వకంగా రోజూ ఏదోక కార్యక్రమం తీసుకొని ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ లాంటి సమాజ విధ్వంసకులు చేసిన వ్యాఖ్యలను జగన్ ఖండించాల్సింది పోయి సమర్థిస్తున్నారని మండిపడ్డారు.

"మహిళలను, రాజ్యాంగ వ్యవస్థలను లక్ష్యంగాచేసుకుని అసభ్యంగా మాట్లాడేవారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటే...గొడ్డలి పార్టీవారికి అండగానిలబడి మాట్లాడుతోంది. సమాజంలో అశాంతి రేకెత్తిస్తున్న 'రావణ' అనే యూట్యూబర్‌పై యూఏపీఏ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేస్తే... దేశంలో పెద్దవిపత్తు వచ్చినట్లు,రావణ్ ఏదో స్వాతంత్ర్య సమరయోధుడు అయినట్లుగా జగన్ మాట్లాడటం సిగ్గుచేటు. గతంలో చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు తెలుగుదేశం పనైపోయిందని సంబరపడ్డారు. కానీ ప్రజలు గొడ్డలి పార్టీకి 11 సీట్లిచ్చి బుద్ధిచెప్పినా వారి బుద్ధి ఇంకామారలేదు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తోంది.అదే జగన్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు"అని దుయ్యబట్టారు.

"24 నెలల పాలనలోనే రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా సమానంగా ముందుకు తీసుకెళ్తున్నాం. గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రంపై పడిన చీకటి మబ్బులు తొలగిపోయి, ఇప్పుడిప్పుడే ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు తరలివస్తున్నాయి. గత 24 నెలల్లో జగన్మోహన్ రెడ్డి ఏనాడూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ప్రవర్తించలేదు. కనీసం అసెంబ్లీకి కూడా రావడం లేదు. అలాంటి వ్యక్తి ఈరోజు మళ్లీ రాజధాని గురించి మాట్లాడటం హాస్యాస్పదం. జగన్ రెడ్డికి అసలు అమరావతి సీఆర్‌డీఏ పరిమితుల గురించి కనీస అవగాహన కూడా లేదు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి అమరావతిని 'భ్రమరావతి' అని అవహేళన చేసి, మూడు రాజధానులంటూ రాష్ట్రాన్ని 15 ఏళ్లు వెనక్కి నెట్టారు. ఆనాడు మీరు చెప్పిన మూడు రాజధానుల లీలలను ప్రజలు ఘోరంగా తిరస్కరించారు. భవిష్యత్తులో జగన్ రెడ్డి లాంటి దుర్మార్గులు ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయకూడదనే లక్ష్యంతో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉభయ సభల్లో అమరావతి బిల్లును పాస్ చేసి దానికి పూర్తి చట్టబద్ధత కల్పించాం. ఈ చట్టబద్ధత ఉండటం వల్లే ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రతిష్టాత్మక ఐటీ సంస్థలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, డేటా సెంటర్లు అమరావతికి తరలివస్తున్నాయి" అని పేర్కొన్నారు.

"దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా పెట్టుబడులు వస్తున్నాయి. వైజాగ్‌కు గూగుల్ డేటా సెంటర్ వస్తే, అది తాము చేసిందేనని జగన్ రెడ్డి డబ్బా కొట్టుకుంటున్నారు. తన నియోజకవర్గానికి కూతవేటు దూరంలో ఉన్న జమ్మలమడుగులో ఐదేళ్లపాటు కేవలం శిలాఫలకాలకే పరిమితం చేసిన జిందాల్ స్టీల్ ప్లాంట్ పనులను, కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రారంభించింది. రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు ఎంత మేలు చేస్తున్నారు. ఈరోజు రాయలసీమ మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందంటే దానికి కారణం కృష్ణా నది నీళ్లను కుప్పంలోని చివరి ప్రాంతానికి సైతం తీసుకువెళ్లింది చంద్రబాబు విజనే"నని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

"గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కుప్పం ప్రజలను పీడిస్తే, ఈ రెండు సంవత్సరాల్లోనే కుప్పం రూపురేఖలను మార్చిన ఘనత చంద్రబాబుకి దక్కింది. చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా మొన్న మూడురోజులు ముఖ్యమంత్రితోకలిసి కుప్పంలో పర్యటించిన ప్పుడు, ఒకే రోజు రూ.11,000కోట్ల పెట్టుబడుల శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారంచుట్టాం. ప్రపంచంలోనే నంబర్ వన్ షూ తయారీ సంస్థ అయిన ఆడిడాస్ కంపెనీని కుప్పంలో నెలకొల్పుతున్నాం. రూ.900కోట్ల పెట్టుబడితో గుడిపాడు మండలంలో అత్యాధునిక చికెన్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.117కోట్ల వ్యయంతో దేశంలోనే లేని విధంగా మోడల్ బస్ టర్మినల్‌ను నిర్మిస్తున్నాం" అని పేర్కొన్నారు.

"చిన్న వయసులోనే రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టుబడుల పరంపరను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చే బాధ్యతను మంత్రి నారా లోకేష్ భుజాలపైన వేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రరాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబడబోతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపితే... క్వశ్చన్ పేపర్ లీక్ అయిందంటూ ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు. కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తున్నాం. గొడ్డలి పార్టీ అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని గ్రహించాలి" అని మంత్రి మండిపల్లి ఉద్ఘాటించారు.

# హస్తకళల ప్రోత్సాహమే సంకల్పం

- గ్రామీణ రూపాంతరమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- చేనేత, హస్తకళల అభివృద్ధి మంత్రి ఎస్ సవిత
- ఘనంగా ఏపీ హస్తకళా మహోత్సవం-2026



విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రంలో హస్తకళలను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర చేనేత, హస్తకళల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ, లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని బి.ఆర్. అంబేద్కర్ కళా వేదికలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం-2026 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, హస్తకళల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో హస్తకళలను ప్రోత్సహించడంతోపాటు గ్రామీణప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, అటవీశాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రతి స్టాల్‌ను సందర్శించి కళాకారుల సమస్యలను తెలుసుకోవడం వారికి కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. బొబ్బిలి వీణల తయారీదారులు ఎదుర్కొంటున్న కలప కొరతను తీర్చేందుకు రానున్న ఆగస్టు 15నాటికి వుడ్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లేపాక్షి ఆధ్వర్యంలో కళాకారుల ఉత్పత్తుల విక్రయాల కోసం తరంగ యాప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

దేశవ్యాప్తంగా హస్తకళలకు ప్రకటించిన 30 జాతీయ అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా 10 అవార్డులు దక్కడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ ప్రాజెక్ట్, నగరవనాలు ఏర్పాటు చేస్తూ పచ్చదనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద రికార్డు స్థాయిలో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గోకులం షెడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలను అమలు చేస్తూ హస్తకళాకారులు, చేనేత కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

చేనేత, హస్తకళల గౌరవ సలహాదారు సుచిత్ర యల్లా మాట్లాడుతూ.. రాష్ట్ర హస్తకళలు, చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ దిశగా స్పష్టమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని తెలిపారు. ఏర్రచందనం కళాఖండాలు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని చెప్పారు. రాష్ట్రానికి లభించిన 34 క్లస్టర్లు, జాతీయ అవార్డులు, జీఐ ట్యాగ్‌లు మన కళల గొప్పతనానికి నిదర్శనమన్నారు. సాంకేతికంగా ఎంత ముందుకెళ్లినా పర్యావరణ హిత, సురక్షిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు చేనేత వస్త్రాలు ధరిస్తే కళాకారులకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. నేటి యువతకు ఇక్కత్, కలంకారీ వంటి సంప్రదాయ కళలను పరిచయం చేస్తూ మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి కళాకారులు రూపొందించిన స్వామివారి విగ్రహాన్ని అమెరికాకు పంపగా విశేష ప్రశంసలు లభించడం మన కళాకారుల ప్రతిభకు గర్వకారణమని గుర్తుచేశారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ... ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మాటల్లోనే కాకుండా చేతల్లోనూ కళాకారుల పట్ల తన అభిమానాన్ని చాటుతున్నారని అన్నారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన హస్తకళల వస్తువులే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. హస్తకళలలో రాష్ట్రం గ్లోబల్ డెస్టినేషన్‌గా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చేనేత మరియు హస్తకళలు, పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత మరియు జౌళి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ... లేపాక్షి బ్రాండ్ టర్నోవర్ గత రెండేళ్లలో రూ.35 కోట్ల నుంచి రూ.60 కోట్లకు పెరగడం దీని ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. బొబ్బిలి వీణ వంటి ఉత్పత్తులు అంతర్జాతీయ గుర్తింపు పొందాయని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఈఆర్పీ ఆధారిత ఐటీ సొల్యూషన్ల ద్వారా వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్, మార్కెట్ ఇంటెలిజెన్స్, ఈ-కామర్స్ కార్యకలాపాలను ఆధునికీకరించామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డుల్లో దేశవ్యాప్తంగా ప్రకటించిన 30 అవార్డుల్లో 9 అవార్డులు ఆంధ్రప్రదేశ్‌కు రావడం విశేషమన్నారు. రాష్ట్ర చేనేతకు చెందిన 5, హస్తకళలకు చెందిన 11 ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. రాష్ట్రంలోని రెండు లక్షలకుపైగా హస్తకళాకారుల ఉత్పత్తులకు నాణ్యత పెంచడంతో పాటు వాటి వెనుక ఉన్న ప్రత్యేకతను వివరిస్తూ స్టోరీటెల్లింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. చిన్న కళాకారుల ఆర్థికాభివృద్ధికి లేపాక్షి బలమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గౌరవ అటవీ శాఖ సలహాదారు మల్లికార్జునరావు, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ డాక్టర్ పి.వి. చలపతిరావు, చేనేత, హస్తకళల కమిషనర్ రేఖా రాణి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ వీసీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహర్, హస్తకళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప 'ఉక్కు' ఘనత మాదే!

- క్రెడిట్ చోరీకి గొడ్డలి పార్టీ ఎగబడుతోంది..
- ఐదేళ్లలో ఒక్క ఇటుకా పేర్చని జగన్.. సీమ ద్రోహి
- వైఎస్ ఫ్యామిలీ దోపిడీ చరిత్ర ప్రజలకు తెలీంది కాదు..
- రాయలసీమ అభివృద్ధికి కూటమి చిత్తశుద్ధితో కృషి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్



మంగళగిరి (చైతన్య రథం): రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకెళ్తుందని, గతంలో శంకుస్థాపనలకే పరిమితమైన ఈ ప్రాజెక్టును ఇప్పుడు నిర్మాణ దశలోకి తీసుకువెళ్లడం ద్వారా రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, రాయలసీమ ప్రజల సెంటిమెంట్‌తో కోట్లు దండుకున్న జగన్ మోహన్ రెడ్డికి ఉక్కు కర్మాగారం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "రాయలసీమలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. తాగునీరు లేదు, సాగునీరు లేదు. ప్రధాన జీవనోపాధి అయిన పశుపోషణకు కూడా మేత లేక ప్రజలు వలసల బాట పట్టేవారు. ఆకలి కడుపులతో, పొట్ట చేత పట్టుకుని ఏదొక ఊరెళ్లి కూలి పని చేసుకొని బతుకుదామనే పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితులను మార్చాలని సంకల్పించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఆయనకి రాయలసీమ ప్రాంతం అంటే అపారమైన ప్రేమ ఉండేది. అక్కడి ప్రజల రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగా, వెలిగొండ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వచ్చిన చంద్రబాబు కూడా రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రధాన అవరోధంగా ఉన్నాయని గుర్తించారు. రాయలసీమను పరిశ్రమల కేంద్రంగా మార్చి యువతకు ఉపాధి కల్పిస్తే ఫ్యాక్షనిజం నుంచి యువతను దూరం చేయవచ్చని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబు. రాయలసీమలో ఉక్కు కర్మాగారం నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు" అని అన్నారు.

## ఉక్కు కర్మాగారం పేరుతో వైఎస్ ఫ్యామిలీ దోపిడీ పర్వం

"2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కడప స్టీల్ ప్లాంట్‌కు బ్రాహ్మణీ స్టీల్ పేరుతో శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణీ స్టీల్స్‌కు భూములు కేటాయించారు. అయితే ప్లాంట్‌కు అవసరమైన ముడిసరుకు పేరుతో బళ్లారిలోని ఐరన్ ఓర్ గనులను గాలి జనార్దన్ రెడ్డికి కేటాయించారు. ఆ రోజు కడపలో ఇచ్చిన దాదాపు పది వేల ఎకరాల భూములు ఇప్పటికీ వివాదాల్లోనే ఉన్నాయి. సీబీఐ కేసులు కూడా నడుస్తున్నాయి. బళ్లారిలో ఐరన్ ఓర్ పేరుతో అక్కడి ఖనిజ సంపదను విదేశాలకు తరలించి వేల కోట్లు సంపాదించారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కేటాయించిన 4 వేల ఎకరాలను తాకట్టు పెట్టారు. అక్కడ ఐరన్ ఓర్‌ను దోచుకున్నారు. రెడ్ గోల్డ్ ఎంటర్‌ప్రైజెస్, ఆర్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ వంటి కంపెనీల ద్వారా వేల కోట్ల రూపాయలు తీసుకుని, అందులో రూ.74 కోట్లను సాక్షి సంస్థలకు మళ్లించి సాక్షి పత్రిక, సాక్షి టీవీ ఏర్పాటు చేసిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదే. వైఎస్ ఫ్యామిలీ కోట్లు అయితే దండుకున్నారు కానీ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఒక తట్ట మట్టి కూడా పోయలేదు. ముడిసరుకు లేదు, ఫీజిబిలిటీ లేదు అంటూ సెయిల్ (SAIL) అభ్యంతరాలు వ్యక్తం చేసినా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2018 డిసెంబర్‌లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు" అని తెలిపారు.

## జగన్‌రెడ్డిది నయవంచన.. నమ్మక ద్రోహం

"కడపలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి యువతకు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి 2019 డిసెంబర్ 20న మరోసారి శంకుస్థాపన చేశాడు. మూడు సంవత్సరాల్లో ఫ్యాక్టరీ పూర్తవుతుందని, స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి మూడేళ్లపాటు ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ఒక్క ఫ్యాక్టరీ భవనం నిర్మించలేదు. కనీసం ఒక కాంపౌండ్ వాల్ కూడా నిర్మించలేదు. మూడేళ్ల తర్వాత 2023 ఫిబ్రవరిలో సున్నపురాళ్లపల్లె వద్ద మరోసారి శంకుస్థాపన చేశారు. ఒకే ప్రాజెక్టుకు రెండుసార్లు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేయాలని చూశాడు. ఐదేళ్లలో రెండుసార్లు శంకుస్థాపనలు చేసి కనీసం ప్రహరీ గోడ కూడా కట్టని రాయలసీమ ద్రోహి జగన్ మోహన్ రెడ్డి. తండ్రి ఒకసారి, తనయుడు రెండుసార్లు శంకుస్థాపనలు చేసి రాయలసీమ ప్రజలను ముచ్చటగా మూడుసార్లు మోసం చేయాలని ప్రయత్నించిన గొడ్డలి పార్టీ నేడు నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడుతోంది. దశాబ్దాల పాటు జగన్‌ను, అతని తండ్రిని నమ్మి, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా చేసిన కడప జిల్లా ప్రజలపై కనీస కృతజ్ఞత కూడా లేకుండా వారి ఆశలను వమ్ము చేసి కోట్లు దండుకున్నారు. ప్రజల సెంటిమెంట్‌ను రాజకీయంగా ఉపయోగించుకున్నారు కానీ వారి ఉక్కు కర్మాగారం ఆకాంక్షను మాత్రం సాకారం చేయలేదు. జగన్‌కు కృతజ్ఞత అనేది ఉంటే సీమ ప్రజలకు మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలి. దశాబ్దాలుగా ఆదరించిన ఈ ప్రాంత ప్రజలకు నిజం చెప్పండి" అని డిమాండ్ చేశారు.

## ఉక్కు నిర్మాణానికి కూటమి చర్యలు

"మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేశాం. అందులో భాగంగా నేడు కడపలో ఉక్కు కర్మాగారం పనులను పునఃప్రారంభించాం. ఫ్యాక్టరీకి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాం. మైలవరం డ్యామ్ నుంచి 2 టీఎంసీల పారిశ్రామిక నీటి కేటాయింపు చేశాం. రూ.40 కోట్ల వ్యయంతో జాతీయ రహదారి నుంచి స్టీల్ ప్లాంట్ వరకు 12 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని చేపట్టాం. కాంపౌండ్ వాల్ నిర్మాణం, 220 కేవీ విద్యుత్ సరఫరా, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాం. 2019లో జగన్ చేసింది శంకుస్థాపన మాత్రమే... నేడు మేము చేస్తున్నది నిర్మాణం. ఈ రెండింటి మధ్య తేడాను రాయలసీమ ప్రజలు స్పష్టంగా గుర్తించారు. మాకు క్రెడిట్ అవసరం లేదు. మాకు కావాల్సింది రాయలసీమ అభివృద్ధి... రాయలసీమ యువతకు ఉద్యోగాలు... ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో మార్పు" అని అన్నారు.

## నర్సీపట్నం పోలీస్ స్టేషన్ అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టి

●సుందరీకరణ, డ్రైనేజీ నిర్మాణాలపై అధికారులకు కీలక ఆదేశాలు



నర్సీపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్, చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం నర్సీపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌తో పాటు దాని చుట్టుపక్కల ఉన్న పరిసరాలను ఆయన అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్ అండ్ బీ డీఈ విద్యాసాగర్, పంచాయతీరాజ్ డీఈ ఈశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, డీఎస్పీ శ్రీనివాస్ తదితరులు స్పీకర్ వెంట ఉండి పరిస్థితిని వివరించారు. పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాలు అధ్వానంగా ఉండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే స్టేషన్ పరిసరాల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కు క్రీడా మైదానం, పటిష్టమైన ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు, స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన అంచనాలను వెంటనే తయారు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సైతం వీలైనంత త్వరగా పూర్తి చేసి తనకు నివేదించాలని అధికారులను ఆయన గట్టిగా ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధిపై తనకున్న చిత్తశుద్ధిని, ప్రజల మౌలిక వసతుల కల్పనపై ఉన్న శ్రద్ధను ఆయన ఈ పర్యటన ద్వారా మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ గఫూర్, రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ ఉమామహేశ్వరరావు తదితర పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్లలో యూట్యూబర్ ప్రశ్న రావణ్‌పై ఫిర్యాదు నమోదు

రణస్థలం (చైతన్యరథం): :ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం, శ్రీరాముడిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు యూట్యూబర్ ప్రశ్న రావణ్ (బచ్చలకూరి జోసెఫ్)పై చర్యలు తీసుకోవాలని ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి విశ్వక్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జేఆరపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును ఎస్సై చిరంజీవికి అందజేశారు. సనాతన ధర్మంపై ప్రశ్న రావణ్ ఆరోపణలు చేయడం, పవన్‌కళ్యాణ్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

●ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ సందర్శించారు. గ్రంథాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి, విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో సంప్రదాయ విద్యతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. ChatGPT, Gemini e+, ì AI ఆధారిత సాంకేతిక వేదికలను విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల తయారీ, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలు, ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా, డిజిటల్ నాలెడ్జ్ మరియు సాంకేతిక విజ్ఞానానికి కేంద్రాలుగా రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఉందని ఎం.ఎస్. బేగ్ అన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆధునిక వనరులు అందుబాటులోకి తీసుకురావడానికి గ్రంథాలయ పరిషత్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ గుమ్మా వెంకటేష్,సయ్యద్ అన్వర్, అస్లామ్,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వి. రవికుమార్, గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ మరియు గ్రంథాలయ సిబ్బంది శ్యామల పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● ప్రభుత్వ విప్‌కి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కురుపాం తాలూకా ప్రతినిధులు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరిని కలిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, 12వ పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల మంజూరు, సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపు, సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల్లో జాప్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలు గడిచినా 12వ పీఆర్సీ కమిషన్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం, నియమితులైన పీఆర్సీ చైర్మన్ రాజీనామా చేసిన అనంతరం కొత్త చైర్మన్‌ను నియమించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేయడం, మహిళా ఉద్యోగుల చైల్డ్ కేర్ లీవ్ నిబంధనల్లో మార్పులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాల వర్తింపు, కోవిడ్ సమయంలో మృతి చెందిన జిల్లా పరిషత్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పెన్షనర్లు, ఉద్యోగులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వంద శాతం పూర్తియిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

● త్వరలోనే సీఎం, ప్రధాని చేతులు మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించిన కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు



విజయనగరం (చైతన్యరథం): ఏరో డ్రోమ్ లైసెన్స్ మంజూరుతో అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం వంద శాతం పూర్తయిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇప్పటికే ఏపీ సీఎం కార్యాలయ అధికారులు సంప్రదించారని.. త్వరలోనే ఈ విమానాశ్రయాన్ని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. "భోగాపురం విమానాశ్రయం నిర్మాణం అద్భుతంగా జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎంఆర్ సంయుక్తంగా పని చేసి ఈ అద్భుతాన్ని సాధ్యం చేశాయి. సీఎం చంద్రబాబు డిసెంబర్ 2026లోగా నిర్మాణానికి డెడ్‌లైన్ విధించారు. అందుకు ఆరు నెలల ముందుగానే నిర్మాణం పూర్తి చేస్తున్నాము. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా నా ప్రాంతంలో జరుగుతున్న విమానాశ్రయం కావడంతో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కలిసి రెండేళ్లలోనే నిర్మాణం పూర్తి చేసింది. ఏరో డ్రోం లైసెన్స్ మంజూరుతో భోగాపురం నిర్మాణం శత శాతం పూర్తి అయింది. గడిచిన నెలరోజులుగా పౌర విమానయాన శాఖ ఆధ్వర్యంలో వెరిఫికేషన్ కార్యక్రమం నిర్విరామంగా సాగింది. ప్రారంభోత్సవం అయిన వారం రోజుల తరువాత పూర్తిస్థాయి కార్యకలాపాలు, రాకపోకలు కొనసాగుతాయి. టైర్ వన్ సిటీలలో ఏర్పాటయ్యే విమానాశ్రయాలకు దీటుగా అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పించాం. ఎగిరే చేప ఆకృతిలో 78,000 చదరపు అడుగుల పరిమాణంలో టెర్మినల్ భవనం నిర్మాణం జరిగింది. ఇంటీరియర్, ఎక్స్టీరియర్ వసతులు మరింత అందంగా.. స్థానిక సంస్కృతి అద్దం పట్టేలా తీర్చిదిద్దాము. దేశంలో ఇటీవల కాలంలో నిర్మాణమైన విమానాశ్రయాలలో భోగాపురం అత్యుత్తమమైనది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరిన తరువాత మొదటి ప్రాధాన్యతగా అని శాఖలను సమన్వయం చేసుకుంటూ నిర్మాణం పూర్తి అయింది.భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాలు పూర్తి అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత దోహదం అవుతుంది. స్థానిక రైతుల తోడ్పాటు తోనే ఇంత గొప్ప అద్భుతం కార్యరూపం దాల్చింది. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానం అయ్యే ఏడు రోడ్లను మరింత విశాలంగా, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేపడుతున్నాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం మీదుగా ఆరు లైన్ల జాతీయ రహదారి కోస్టల్ కారిడార్ కోసం ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అన్ని అనుమతులు పూర్తైన తరువాత రెండేళ్లలో నిర్మాణం పూర్తికి ప్రయత్నిస్తున్నాం. రాబోయే 25–50 ఏళ్ల అవసరాలకు వీలుగా.. సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో విమానాశ్రయం నిర్మాణం పూర్తి అయింది. స్థానిక యువతకు ఉపయోగపడేలా ఎడ్యుసిటీ నిర్మాణం కోసం భూమిని కేటాయించిన గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుకి ధన్యవాదాలు. సీఎం చంద్రబాబునాయుడు విజన్‌ను పరిపూర్ణంగా అమలు చేసే దిశగా.. భోగాపురం విమానాశ్రయం నిర్మాణం విషయంలో నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నా. మొత్తంగా 10 సార్లకు పైగా క్షేత్ర స్థాయి పర్యటనలు జరిపి.. ప్రతి దశలోనూ పురోగతిని స్వయంగా పరిశీలించాను" అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రి వెంట కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెలిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జీఎంఆర్ ప్రాజెక్ట్ హెడ్ రామరాజు, సీఈవో లక్ష్మీ వర్మ భాస్కర్, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే అదితి



విజయనగరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అదితి గజపతి రాజు అన్నారు. మంగళవారం విజయనగరం 19 డివిజన్కు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పలువురు ఆకర్షితులై తెదేపాలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని, పారిశ్రామికంగా ఏపీ దేశంలోనే ముందంజలో దూసుకుపోతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రోతు నర్సింగ్ రావు, గంటా రవి, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం స్థానిక బైపాస్ రోడ్డు జంక్షన్లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ అధ్యక్షుడు తోలేటి రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వైరాల అప్పారావు, జిల్లా ఇన్‌ఛార్జ్ బయ్యారపు రాజేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎంఆర్పీఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి దళిత జాతి ఐక్యతకు మందకృష్ణ మాదిగ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజంలో అసమానతలు ఇబ్బందులు తొలగించి రాజ్యాధికారం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత స్వార్థం పక్కనపెట్టి జాతి ఐక్యతకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన తనను మీరందరూ కాపాడుకోవాలని మీ బాధ్యత తీసుకుని అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కప్పల వెలుగు కుమారి, చాపల చినరాజు, ధారా యేసురత్నం, నీలాపు వెంకటేశ్వరరావు, రాయి అప్పన్న బాబు, వైరాల రమేష్, డాన్ సూరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. ఏపీలో భారీగా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తెలపడంపై ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 9,076 కోట్ల రూపాయల పెట్టుబడులతో 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ద్వారా 10,531 ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో యువతకు సువర్ణ అవకాశమని, మంచి స్కిల్స్ ఉన్న వారికి ఏపీని ఉద్యోగాలకు కేంద్రంగా మారుస్తున్నారని అన్నారు. మరో వైపు దక్షిణకొరియా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ దిగ్గజ సంస్థలతో భేటీ అయ్యారని తెలిపారు. హ్యూందాయ్ మోబిస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, శాంసంగ్ వంటి కంపెనీతో చర్చలు నిర్వహిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చెప్పుల తయారీ వంటి కంపెనీలను సైతం రాష్ట్రం నుంచి తరిమికొట్టారని మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటేనే భయం కలిగేలా పాలన సాగించారన్నారు. దీంతో అనేక మంది యువత ఉద్యోగావకాశాలను కోల్పోయారని, వైసీపీది దుర్మార్గపు పాలన అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, క్వాంటమ్ వ్యాలీ, గూగుల్ వంటి పెద్ద పెద్ద సంస్థలు తరలివచ్చాయని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. అప్పుడే ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

## బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలి : ఎమ్మెల్యే రోషన్



చింతలపూడి (చైతన్యరథం): బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ విద్యార్థులతో గడిపిన క్షణాలు మధురంగా మారాయి. పిల్లలందరితో కలిసి కూర్చుని చదువు, ఆటలు, కలల గురించి సరదాగా మాట్లాడారు. "బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలి. మీ లక్ష్యాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పిల్లలు కూడా తమ సమస్యలను, కోరికలను స్వేచ్ఛగా చెప్పుకున్నారు. ఇలాంటి చిన్న ముచ్చట్లు విద్యార్థుల్లో పెద్ద స్ఫూర్తిని నింపుతాయని. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. విద్యార్థుల చదువు, వసతి, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు ఎలా సిద్ధమవ్వాలి, భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి అనే విషయాలపై సలహాలు ఇచ్చారు. "కష్టపడి చదివితే ఏ ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చు. మీ కలలకు మేము తోడుగా ఉంటాం" అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావిగన్ కాదు.. మాయాగన్: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



మైలవరం (చైతన్యరథం): అమరావతి రాజధానిపై జగన్ మాట్లాడుతున్న మాటలకు, పిచ్చి తుగ్లక్ కూడా అసూయ పడేలా ఉన్నాయని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని జంగాలపల్లిలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గొడ్డలి పార్టీ నాయకుల్లో జగన్ మావిగన్ అజెండాతో ముందుకు వెళ్తాం అంటుంటే, సజ్జల విజయవాడే రాజధాని అంటున్నారని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 30 రాజధానులు కావాలంటూ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఇలా విషయపరిజ్ఞానం లేని జగనా, గత 5 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పరిపాలించింది అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. జగన్ పిచ్చి చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, అమరావతి ప్రతి ఆంధ్రుడి కల అని ఎమ్మెల్యే వసంత స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధిని నిలిపివేసింది జగన్ ప్రభుత్వమేనని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై విష ప్రచారం మానుకోవాలని, చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నిర్మాణం వేగంగా సాగుతోందని వెల్లడించారు. కేంద్ర సహకారంతో రాజధాని అభివృద్ధికి భారీ నిధులు వస్తున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. పరిశ్రమలతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అభివృద్ధిని కొనసాగించే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు ఇవ్వాలని, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే శక్తులను తిరస్కరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## మిత్ర ధర్మాన్ని పాటిస్తూనే... టీడీపీ శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): వచ్చే మూడేళ్లలో పార్టీ శ్రేణులు అభిప్రాయాలు, ఆలోచనలకు అనుగుణంగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, అధినేత చంద్రబాబులు పార్టీని సంస్కరించబోతున్నారని, యువరక్తం, అనుభవాల కలబోతతో పార్టీ మరింత బలపడుతుందని రాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ కో ఆర్డినేటర్, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని అనపర్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి, ప్రత్తిపాటితో కూడిన త్రిసభ్య కమిటీ అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎంపికపై శ్రేణుల అభిప్రాయాలు, ఆలోచనలు స్వీకరించింది. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని సంక్షేమం, అభివృద్ధిని మన నాయకుడు చంద్రబాబు ఈ రెండేళ్లలో రాష్ట్రానికి అందించారని, కూటమి ప్రభుత్వం తప్ప మరే పార్టీకి అధికార అవకాశం లేకుండా చేయాల్సిన బాధ్యత మూడు ప్రధాన పార్టీలపైనే ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించిన తిరుగులేని విజయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మిత్ర పక్షాలను సమన్వయం చేసుకునే సందర్భంలో అవసరమైతే టీడీపీ శ్రేణులు ఒక అడుగు తగ్గినా తప్పులేదన్నారు. మిత్రధర్మాన్ని పాటించడంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం
## మహిళా గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్లా మాధవి మహిళల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పన, పెన్షన్లు తదితర అంశాలకు సంబంధించిన పలు వినతిపత్రాలను మహిళలు ఎమ్మెల్యే గళ్లా మాధవి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఒక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దండమూడి శ్రేయ అనే విద్యార్థినికి ఏడాది పాటు అవసరమయ్యే విద్యా పుస్తకాలను తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల సహకారంతో ఎమ్మెల్యే గళ్లా మాధవి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ విద్యకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. అలాగే నల్లచెరువు ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు టీడీపీ ప్రభుత్వ హయాంలో కుట్టు మిషన్ శిక్షణ పొందామని, తమకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు.

## నందిగామ అభివృద్ధికి మరో మైలురాయి..
## త్వరలో రూ.103.26 కోట్ల మెగా తాగునీటి ప్రాజెక్టు : ఎమ్మెల్యే తంగిరాల



నందిగామ (చైతన్యరథం): నందిగామ ప్రజల దశాబ్దాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే రూ.103.26 కోట్ల భారీ తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో, మెగా ఇంజనీరింగ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనుల ప్రదేశాలను మంగళవారం అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న APUWS & SMIP పథకం ద్వారా నందిగామ పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు రూ.103.26 కోట్ల నిధులు కేటాయించగా, గుడిమెట్ల వద్ద కృష్ణా నది ఒడ్డున అత్యాధునిక ఇంటేక్‌వెల్, పంప్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నారు. అనాసాగరం వద్ద రోజుకు 12.50 మీణ సామర్థ్యంతో ఆధునిక నీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయనున్నారు. అలాగే అనాసాగరం, ముక్కపాటి కాలనీ, ఉమా కాలనీ ప్రాంతాల్లో ఒక్కొక్కటి 1000 కిలోలీటర్ల సామర్థ్యంతో, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో 800 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న భారీ ఓవర్ హెడ్ జలాశయాల నిర్మాణ ప్రదేశాలను ఎమ్మెల్యే అధికారులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు.

# గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో భారీ ఊతం : కేంద్ర మంత్రి పెమ్మసాని

**● ఆంధ్రప్రదేశ్‌కు VB-GRAM-G నుంచి తొలి విడతగా రూ.2,545.50 కోట్లు విడుదల**

గుంటూరు (చైతన్యరథం): వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) VB-GRAM-G పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు తొలి విడతగా రూ.2,545.50 కోట్లు విడుదలయ్యాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి అండ్ కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. విడుదలైన నిధుల్లో కూలీల వేతనాల కోసం రూ.1,414.16 కోట్లు, మెటీరియల్ వ్యయం కోసం రూ.942.77 కోట్లు, పరిపాలనా వ్యయాల కోసం రూ.188.50 కోట్లు కేటాయించారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వేదికగా ఇటీవలే VB-GRAM-G కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభించడం జరిగిందని, గ్రామీణాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు VB-GRAM-G కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోనున్నామని ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు. రాష్ట్రానికి తొలి విడతగా విడుదలైన రూ.2,545.50 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడంతో పాటు, శాశ్వత ఆస్తుల నిర్మాణం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. విడుదలైన నిధుల్లో రూ.1,414.16 కోట్లు కూలీల వేతనాలకు, రూ.942.77 కోట్లు మెటీరియల్ వ్యయాలకు, రూ.188.50 కోట్లు పరిపాలనా వ్యయాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత అభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తామన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి కల్పన, స్థిరమైన జీవనోపాధి అవకాశాల సృష్టి ద్వారా వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో నిలుస్తుందని పెమ్మసాని ఈ సందర్భంగా వివరించారు.

# అమృతసర్ పర్యటనలో డీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్... వినూత్న బ్యాకింగ్ సేవలపై అధ్యయనం



విజయవాడ (చైతన్యరథం): సహకార బ్యాంకింగ్ రంగంలో ఆధునిక విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న బ్యాంకింగ్ సేవలు మరియు సంస్థాగత సామర్థ్యాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ డీసీసీ బ్యాంకుల చైర్మన్ల ప్రతినిధి బృందంతో కలిసి పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ సెంట్రల్ కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమృత్‌సర్ డీసీసీ బ్యాంకు యాజమాన్యంతో వ్యాపారాభివృద్ధి, డిపాజిట్ల పెంపు, రుణాల నిర్వహణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, వినియోగదారుల–కేంద్రీకృత సేవలు, పాలనా విధానాలు, సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్, ఆర్థిక సమ్మిళితం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే అమృత్‌సర్ డీసీసీ బ్యాంకు అమలు చేస్తున్న ఉత్తమ బ్యాంకింగ్ విధానాలు, పూర్తి స్థాయి CBS వ్యవస్థ, RTGS/NEFT సేవలు, ATM నెట్‌వర్క్, సమాచార భద్రతా వ్యవస్థలు, రైతులకు అందిస్తున్న రుణ సేవలు తదితర అంశాలను ప్రతినిధి బృందం పరిశీలించి విలువైన సమాచారాన్ని సేకరించారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా సహకార బ్యాంకుల మధ్య విజ్ఞాన మార్పిడి మరింత బలోపేతమై, సభ్యులకు నాణ్యమైన సేవలు, రైతులకు మెరుగైన ఆర్థిక సహకారం, సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్ విస్తరణకు దోహదపడుతుందని నెట్టెం శ్రీ రఘురామ్ తెలిపారు.

# రూ.8.88 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బొండా



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయంలో 57, 63 డివిజన్లకు చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8,88,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ప్రజాసేవనే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నామని, అవసరమైతే డివిజన్ నాయకులతో కలిసి ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించి, త్వరితగతిన చెక్కులు మంజూరయ్యేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు గౌరవప్రదంగా చెక్కులు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. "బొండా ఉమకు అధికారం అలంకారం కాదు... బాధ్యత" అని పేర్కొన్న ఆయన, ప్రజల సంక్షేమం, అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, 2024 నుంచి 24 నెలల్లో సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు రూ.550 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

# ఎస్టీ కమీషన్ ఛైర్మన్ దృష్టికి గిరిజన సమస్యలు : మేడా రామకృష్ణ



అమరావతి (చైతన్యరథం): మంగళవారం ఏపీ రాష్ట్ర యస్టీ కమీషన్ చైర్మన్ ను కమీషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి యస్టీల సమస్యల మీద మాట్లాడటం జరిగిందని మేడా రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మేడా రామకృష్ణ మాట్లాడుతూ... ఎరుకుల బిడ్డల ఆరాధ్య దైవం గురుభక్తికి ప్రతీక "శ్రీశ్రీ ఏకలవ్యుడు మహారాజ్ "జయంతి ఈ ఏడాది జులై మాసంలో వచ్చే (తొలి ఏకాదశి శుక్ల పక్ష ఆషాడ మాసం) శ్రీ విశ్వావసు నామ సంవత్సరం "తొలి ఏకాదశి " నాడునా "ఏకలవ్యుడు జయంతి' కార్యక్రమం అధికారకంగా తమరి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదగా వేడుక జరగాలని యస్టీకమీషన్ చైర్మన్‌ను మేడా రామకృష్ణ కోరారు. రాష్ట్రంలో ఫేక్ యస్టీ సర్టిఫికెట్స్ మాఫియా లక్షల్లో డబ్బులు హేచ్చించి స్థానిక అధికారులతో కుమ్మకై యస్టీలు కాకపోయిన సరే ఫేక్ యస్టీ సర్టిఫికెట్స్ సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి వారిని అరికట్టకపోతే యస్టీల మనుగడకు ప్రమాదమన్నారు. భవిష్యత్తులో నిజమైన యస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మేడా రామకృష్ణ అన్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన శిక్షలు వేయాలని కమీషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏపీలో యస్టీలపై అన్యాయంగా దాడులు జరుగుతున్నాయి. ఇలాంటి వారిపై అట్రాసిటీ కేసులు సక్రమంగా అమలు అయ్యేలా చూడాలన్నారు. అంతే కాకుండా గత వైసీపీ ప్రభుత్వంలో యస్టీల రిజర్వేషన్ తుంగలో తొక్కరన్నారు. మళ్ళీ యస్టీల రూల్ అఫ్ రిజర్వేషన్ 6% అన్ని జిల్లాలలో సక్రమంగా అమలైయ్యేలాగా తమరు చొరవ చూపాలని యస్టీ కమీషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

**● రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోకల కొండయ్య... భార్యకి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా మంజూరైన రూ.5,00,000 ప్రమాద భీమా ఆర్థిక సహాయాన్ని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు లబ్ధిదారుల కుటుంబానికి అందజేశారు. చుండూరు మండలం, పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు తోకల కొండయ్య దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రమాద భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా అవసరమైన అన్ని పత్రాలను సేకరించి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కార్యాలయం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపించారు. తదనంతరం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నిర్వహించిన వెరిఫికేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో, తోకల కొండయ్య సతీమణి మార్తమ్మకి రూ.5,00,000 ప్రమాద భీమా ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆర్థిక సహాయ పత్రాన్ని తోకల మార్తమ్మకి అందజేస్తూ, పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం మరియు పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందించిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలబడటమే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని, కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

# చదువులతోనే సామాజిక ఎదుగుదల

**●విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల**



గుడివాడ (చైతన్యరథం): సమాజంలో పేద కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగడానికి, సామాజిక మార్పు సాధించడానికి చదువే మార్గమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. గుడివాడ సత్యనారాయణపురంలోని ఘంటసాల ఫంక్షన్ హాల్‌లో జైభీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నగదు పురస్కార కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ పట్టణంలోని మున్సిపల్ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 500లకు పైగా మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాము సొసైటీ తరపున నగదు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి విద్యార్థులను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యా బోధన ద్వారానే బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిద్దగలమని చెప్పారు. చదువు ఒక్కటే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపగలదని, ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించిన విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల మేరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.

# మోపిదేవి సుబ్రహ్మణేశ్వరుడి సేవలో శాప్ ఛైర్మన్



అవనిగడ్డ (చైతన్యరథం): కృష్ణా జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానాన్ని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు సందర్శించారు. ఆయనతో పాటు కృష్ణా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు దండమూడి చౌదరి మరియు జిల్లా తెలుగుయువత నాయకులు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదమంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా తెలుగు యువత నాయకులు రత్నగిరి, పాలడుగు ప్రణీత్, శ్రీధర్, మొర్ల శివ, కేదారసిపల్లి శ్రీను, గోవాడ శివ, కోట సాయి, తుమ్మచర్ల హరీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, రోగుల వార్డులు, ల్యాబ్, బాత్రూమ్‌లను పరిశీలించి అక్కడి పరిశుభ్రత, మందుల గది, స్టోర్ రూమ్, పేషంట్‌లకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషంట్‌కి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని ఎప్పటికప్పుడు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే రోగులు, వారి సహాయకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి చేరువగా, పట్టణంలోని, నిరుపేద కుటుంబాలకు, వారి దగ్గర చుట్టుప్రక్కల గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి అని తెలిపారు , బ్లడ్ బ్యాంక్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలి, అని తెలిపారు కీళ్ళ ఎముకలు సంబంధించిన పరికరాలకు 2 లక్షల రూపాయలు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటుగా ఆసుపత్రి డాక్టర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, ఆసుపత్రి కమిటీ సభ్యులు పట్టణ నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): హిందూ మతాధిపతులు, పూజారులను రావణ్ జోసెఫ్ తిడితే జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశభక్తి లేదని జోసెఫ్ ప్రత్యేకంగా చెబుతుంటే ఆయన్ను జగన్ సమర్థిస్తారా? అని నిలదీశారు. కేసుల విషయం న్యాయస్థానాలు చూసుకుంటాయని.. కేసులో బలం ఉంది కాబట్టే అతడిని రిమాండ్కు పంపారని పేర్కొన్నారు. ఈ విషయంలో వైకాపా అధినేత వైఖరి దుర్మార్గమని ఖండించారు. జోసెఫ్కు మద్దతిచ్చిన జగన్.. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ మత విశ్వాసాల మీద దాడి చేసిన వ్యక్తులు.. ఆ తర్వాత ఇతర మతాలపై దాడి చేయరని గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు.

# మత్స్యకారుల కోసం సెర్చ్ ఆపరేషన్ పొడిగింపు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ పొడిగించారు. మత్స్యకార కుటుంబాల విజ్ఞప్తితో ఆపరేషన్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటల వరకు కోస్ట్ గార్డ్ సహాయక చర్యలు జరగనున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ముగిసిన వెంటనే బాడీస్ ట్రేస్ వివరాలపై మెయిల్ పంపనున్నారు. మెయిల్ ఆధారంగానే మిస్సింగ్ కేసులకు సంబంధించి త్రిమెన్కమిటీ సర్టిఫికెట్ సేకరించనున్నారు. ఇదిలా ఉంటే శనివారం చేపలవేటకు వెళ్లి వస్తున్న సమయంలో బోటు గల్లంతు అవ్వడంతో ఈ ప్రమాదం జరిగింది. బోటులో ఏడుగురు ఉండగా ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. మరో ఆరుగురు మత్స్యకారుల కోసం ఇప్పటికే 72 గంటల పాటు నేవీ, కోస్ట్ గార్డ్, నేవీ గాలింపు చర్యలు చేపట్టాయి. అయినప్పటికీ గల్లంతైనవారి ఆచూకీ లభించలేదు. అయితే తమవారి ఆచూకీ కనుగొనాలని బాధితుల కుటుంబాలు వేడుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సెర్చ్ ఆపరేషన్ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ప్రజలకు ఉచిత సేవలు - విశేష స్పందన

వినుకొండ (చైతన్యరథం): వినుకొండ-నరసరావుపేట రోడ్డులోని వినుకొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటరు గుర్తింపు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉచిత సేవలను అందిస్తున్నారు. ఈ సేవలను వినుకొండ పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకుంటున్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఓటరు గుర్తింపు ప్రక్రియకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు దరఖాస్తుల నింపడం, అవసరమైన పత్రాల పరిశీలన, సందేహాల నివృత్తి వంటి సేవలను ఉచితంగా అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి లక్ష్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి



కోవూరు (చైతన్యరథం): కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మంగళవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే కూటమి ప్రభుత్వ తొలి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కు స్వాగతం పలికిన ఎంపీ కేశినేని చిన్ని

**●విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ఏపీ హస్త కళా మహోత్సవం**

**●డిప్యూటీ సీఎం పవన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ (అంబేద్కర్ కళా వేదిక) విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో ఏపీ హస్తకళ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్‌కు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని స్వాగతం పలికి పవన్ కళ్యాణ్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ అన్నిటిని డిప్యూటీ సీఎం పవన్ మరియు మంత్రి సవిత, ఎంపీ కేశినేని చిన్ని, ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, పలువురు ఉన్నతాధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లేపాక్షి హస్తకళ మహోత్సవం హస్తకళ ఎక్స్పో అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదగా ప్రారంభించుకోవడం మంచి పరిణామం అని తెలిపారు లేపాక్షి అనేది ఒక సంస్థ మాత్రమే కాదు అది ఆంధ్రప్రదేశ్ హస్తకళల వారసత్వం సంస్కృతి సాంప్రదాయం కళాకారుల సృజనాత్మక ప్రతీకాని ఎంపీ చిన్ని తెలిపారు రాష్ట్రంలో వేలాదిమంది హస్తకళాకారుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తున్న లేపాక్షిని ప్రపంచ స్థాయిలో మరింత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు సంప్రదాయ హస్తకళలను పరిరక్షిస్తూనే ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వాటిని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించేందుకు అన్ని రకాల చర్యలు ఈ కూటమి ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం లేపాక్షి బ్రాండ్ మరింత బలోపేతం చేయడం ఈ కామర్స్ వేదికల ద్వారా విక్రయాలు విస్తరించడం లక్ష్యంగా కార్యచరణ కొనసాగుతుందని తెలియజేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హస్తకళలను కళాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా వారికి ప్రోత్సాహం అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు భవిష్యత్తులో కళాకారులకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ చిన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి సవిత ఎంపీ కేశినేని చిన్ని, ఆంధ్రప్రదేశ్ హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పలువురు ఐఏఎస్‌లు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.70.64 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 112 మంది లబ్ధిదారులకు రూ.70,63,663 విలువైన వైద్య సహాయ చెక్కులను మంగళవారం గన్నవరంలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలాల వారీగా బాపులపాడు మండలానికి చెందిన 47 మందికి రూ.33,30,271, గన్నవరం మండలానికి చెందిన 40 మందికి రూ.26,20,132, ఉంగుటూరు మండలానికి చెందిన 19 మందికి రూ.10,93,214, విజయవాడ రూరల్ మండలానికి చెందిన ఆరుగురికి రూ.3,00,561 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్య సహాయం అందుతోందన్నారు. అత్యవసర వైద్య చికిత్సలకు ముందుగానే ఎల్‌వోసీలు జారీ చేయడంతో పాటు, చికిత్స అనంతరం ఖర్చు చేసిన మొత్తంలో అర్హత మేరకు ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోందని చెప్పారు. పేదలకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. గత 20 రోజుల వ్యవధిలోనే గన్నవరం నియోజకవర్గంలో 154 మంది లబ్ధిదారులకు రూ.94.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అధిక మొత్తంలో వైద్య ఖర్చులు చేసిన వారికి ప్రస్తుతం అందుతున్న సహాయాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ నెల 17న కేసరపల్లిలో హెచ్‌సీఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించనున్నామని, గన్నవరం నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెమీకండక్టర్, కంప్యూటర్ సైన్స్ తదితర రంగాలకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రారంభించేందుకు హెచ్‌సీఎల్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజు నుంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. అశోక్ లేలాండ్ పరిశ్రమను తిరిగి తీసుకుని వచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించామని, హెచ్‌సీఎల్ లానే మరిన్ని ఐటీ సంస్థలను గన్నవరానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సీ-డ్యాక్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని, అది ఏర్పడితే ప్రాంతీయ యువతకు అత్యాధునిక సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని వివరించారు. అలానే పోలవరం కుడి కాలువ-ఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్ల పరిపాలన అనుమతులు రావడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. అలాగే అత్కూరు-ఉంగుటూరు రహదారిపై ఏలూరు కాలువపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.20.75 కోట్ల పరిపాలన అనుమతులు లభించడం సంతోషకరమన్నారు. ఈ రెండు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్.. పంట బీమా పథకాల అమలుకు ఉత్తర్వులు



అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ శుభవార్త అందించింది. ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంతో పాటు, సవరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం కింద సాగు చేసిన పంటల వారీగా తమ వాటా ప్రీమియం చెల్లించిన రైతులకు మాత్రమే బీమా వర్తిస్తుంది. ఇందుకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా మొత్తాలను ఆయా ప్రభుత్వాలు భరించనున్నాయి. ఏయే జిల్లాల్లో ఏ బీమా సంస్థలు ఈ పథకాన్ని అమలు చేస్తాయి, ఏ పంటలకు ఇది వర్తిస్తుంది, నమోదు చేసుకోవడానికి చివరి తేదీలపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది.

**రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య, ఈ-క్రాప్ ధ్రువీకరణ**

పంటల బీమా పథకానికి నమోదు చేసుకోవడానికి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారంగా ప్రక్రియ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. 2026--27 నుంచి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకునే రైతులకు అగ్రిస్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదైన ఫార్మర్ ఐడీ తప్పనిసరిగా ఉండాలని కేంద్రం పేర్కొంది. అయితే, దీని నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇంకా ఆదేశాలు రాలేదు. ఒకవేళ కేంద్రం అనుమతిస్తే, ఈ ఫార్మర్ ఐడీతో సంబంధం లేకుండానే రైతులు నమోదు చేసుకోవచ్చు.

# హజ్ యాత్రికుల పాస్‌పోర్ట్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**●విజయవాడ పాస్‌పోర్ట్ అధికారికి రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా విజ్ఞప్తి**



విజయవాడ (చైతన్యరథం): 2027 పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ జనాబ్ హాజీ షేక్ హసన్ బాషా కోరారు. నిన్న (జూలై 06) ఆయన విజయవాడలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని సందర్శించి, అక్కడి ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. సెంట్రల్ హజ్ కమిటీ 2027 హజ్ యాత్రకు సంబంధించిన అప్లికేషన్ల గడువు ముగిసేలోపు, యాత్రకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరికీ పాస్‌పోర్ట్‌లు అందేలా చూడాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను అభ్యర్థించారు. హజ్ యాత్రికులకు సంబంధించిన కొత్త పాస్‌పోర్ట్ దరఖాస్తులను, అలాగే పాత పాస్‌పోర్ట్‌ల రెన్యూవల్స్‌ను ప్రాధాన్యత క్రమంలో (Priority) తీసుకొని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా క్లియర్ చేయవలసిందిగా పాస్‌పోర్ట్ ఆఫీసర్‌కు విజ్ఞప్తి చేశారు.

**పాస్‌పోర్ట్ సేవా కేంద్రం సేవలపై ప్రశంసలు:**

ఈ సందర్భంగా హజ్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ.. పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు, ముఖ్యంగా హజ్ యాత్రికులకు పాస్‌పోర్ట్ కార్యాలయ సిబ్బంది అందిస్తున్న సహకారం మరియు వారి పనితీరు అత్యంత పారదర్శకంగా, వేగంగా ఉందన్నారు. అదే ఉత్సాహంతో రాబోయే హజ్ యాత్ర దరఖాస్తుదారులకు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు.

**ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రికి, అలాగే యువ నాయకులు, ఐటీ అండ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కి హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల పవిత్ర హజ్ యాత్రకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హజ్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# తిరుపతిలో వైసీపీ అలజడులు సృష్టించే కుట్ర : గొల్ల నరసింహ యాదవ్

**●టీడీపీ ఎమ్మెల్యే నానిపై అన్యాయంగా చెవిరెడ్డి మంద అక్రమ కేసు పెట్టాలని బలప్రదర్శన**

**● ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తారని భూమన అభినయరెడ్డి వైసీపీ అబద్ధపు ప్రచారం**



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి ప్రశాంతతను దెబ్బ తీసే విధంగా వైసీపీ నాయకులు కుట్రలు చేస్తుందన్నారని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనలో తిరుపతిని హత్యలు, లూటీలు, గంజాయి, దర్శనాల పేరుతో యాత్రికులకు మోసాలు, సివిల్ వర్క్‌లో కమిషన్ల కోసం కక్కుర్తి, వంటి కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పైన కంప్లైంట్ ఇవ్వడానికి ఇద్దరూ లేదా ముగ్గురు వెళితే చాలని, ఎస్పీ ఆఫీసు ముందు బలప్రదర్శన దేనికి అని ప్రశ్నించారు.తిరుమల తిరుపతికి వచ్చే భక్తులను ఇబ్బంది కలిగించడం కాదా? అన్నారు.డీఎస్పీ పైన ఏవిధంగా దాడి చేస్తారని, వారి విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించిన తీరు, తిరుపతి, చంద్రగిరి ప్రజలు హర్షించరన్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనే లేదని, ప్రజలను రెచ్చగొట్టే విధంగా అభినయ్ రెడ్డి కార్యక్రమాలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి లేని ఆలోచనలు ఊహించుకొని కార్యక్రమం చేయడమేంటన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తారని ప్రజలను నమ్మించే ప్రయత్నం భూమన అభినయ్ రెడ్డి చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు సంస్థల నుంచి అద్దెకు తీసుకుని నడిపే కార్యక్రమాన్ని వక్ర భాష్యం చెప్పడం తగదని తెలిపారు. సోషల్ మీడియాలో హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు పెడితే, ఖండించాల్సిన జగన్ మోహన్ రెడ్డి పోస్టులు పెట్టిన వారికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వీరి ఉనికిని కాపాడుకోవడానికి వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజలు మీకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా పక్కన పెట్టారని, ఇంకా మీరు బుద్ధి మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# ప్రతి యూనిట్‌లోను పార్టీ సమావేశాలు నిర్వహించాలి

**●యూనిట్ ఇన్ ఛార్జ్‌లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**●ఎస్ఐఆర్ విషయంలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచన**

**●అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, తీర్మానాలు చేయాలన్న ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని 6మండలాల్లోని 59మంది యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రేపు బుధవారం యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశం నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయని.. ఆ మేరకు నియోజకవర్గ పరిధిలోని 59యూనిట్లలోనూ సమావేశాలు జరగాలన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలను కలుపుకొని సమావేశాలు నిర్వహించి.. మీ పోలింగ్ బూత్, గ్రామ, యూనిట్ స్థాయిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి, సమస్యలు ఏమైనా ఉన్నాయా? వంటి వాటి మీద చర్చించాలన్నారు. అలాగే పనులు చేపట్టాల్సిన అంశాలపై తీర్మానాలు చేసి మై టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. బీఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫామ్‌లు బిఎల్ఓలకు అందజేసేలా చూడాలన్నారు. కొన్నిచోట్ల అవగాహన లేక ప్రజలు వీటికి దూరంగా ఉంటున్నారని.. అయితే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన పార్టీపై ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోసారి బిఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. క్లస్టర్, మండల ఇన్‌ఛార్జ్‌లు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# సర్‌పై అపోహలు వద్దు : ఎమ్మెల్యే దుగ్గుపాటి



కమలానగర్ (చైతన్యరథం): సర్‌పై కొందరు అనవసర అపోహలు సృష్టిస్తున్నారని.. తమకు ఓటు హక్కు పోతుందని ప్రజలు ఆందోళన చెందవద్దని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. నగరంలోని మారుతి నగర్ 4వ క్రాస్లోని పీహెచ్సీ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. సర్ ప్రక్రియపై కొందరికి అవగాహన లేక ఆందోళన చెందుతున్నారన్నారు. ఇది పూర్తిగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. రాజకీయాలకు ఎక్కడా సంబంధం లేదన్నారు. సర్ కార్యక్రమం 100శాతం పూర్తయ్యేలా ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

# రాయలసీమకు స్టీల్ ప్లాంట్ ఒక చారిత్రాత్మకం

**● హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి**



డోన్ (చైతన్యరథం): రాయలసీమ అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ ఒక చారిత్రాత్మక ముందడుగు అని నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, అనుబంధ పరిశ్రమలు ఏర్పడి స్థానిక యువతకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పారిశ్రామిక వాతావరణం బలోపేతం అవడంతో పాటు రవాణా, గిడ్డంగులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సేవా రంగాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటమే కాకుండా రైతులు, వ్యాపారులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. రాయలసీమను పారిశ్రామికంగా ముందంజలో నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, స్టీల్ ప్లాంట్ ఆ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మేధావులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని స్టీల్ ప్లాంట్ ద్వారా కలిగే ఆర్థిక, పారిశ్రామిక, ఉపాధి అవకాశాలపై చర్చించారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

కర్నూలు (చైతన్యరథం): ప్రజల సమస్యలను అర్జీదారులు పూర్తి సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంతో పాటు ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. సిరి మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సూచించారు. అధికారులందరూ క్రమం తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరవ్వాలని, గైర్హాజర్‌ను ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# పౌరుల డేటా భద్రత అత్యంత కీలకం




◆ సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ బలోపేతం లక్ష్యం
◆ ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ
◆ సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాప్‌లో కీలక అంశాలపై చర్చ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో అమలవుతున్న సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను సమీక్షించి రాష్ట్ర ప్రభుత్వ డేటా భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా సచివాలయంలో ఏపీటీఎస్ అధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ పై వర్క్‌షాప్ జరిగింది. ముఖ్యఅతిథిగా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సేవలను వేగంగా డిజిటలైజ్ చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో పౌరుల వ్యక్తిగత సమాచారం, ఆరోగ్య వివరాలు, విద్య, భూ రికార్డులు, సంక్షేమ పథకాలు, ఆర్థిక లావాదేవీల వంటి అత్యంత కీలకమైన ప్రభుత్వ డేటాను రక్షించడం ప్రభుత్వ అత్యున్నత బాధ్యతగా మారిందని పేర్కొన్నారు.

**అత్యుత్తమ ప్రమాణాలపై చర్చ**

రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ శాఖ ప్రస్తుతం సైబర్ భద్రత ఏ విధంగా అమలు చేస్తోంది, ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంటోంది, వాటిని అధిగమించేందుకు ఎలాంటి ఆధునిక భద్రతా వ్యవస్థలు అవసరమనే అంశాలపై ఈ వర్క్‌షాప్‌లో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. అన్ని శాఖల్లో అత్యుత్తమ సైబర్ సెక్యూరిటీ ప్రమాణాలు అమలు చేయడం, డేటా భద్రతను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగులంగా తీర్చిదిద్దడం, భవిష్యత్ అవసరాలను అనుగుణంగా రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సైబర్ దాడుల స్వరూపం రోజురోజున మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు సాంకేతిక



పరిజ్ఞానం పెంచుకోవడంతో పాటు నిరంతర పర్యవేక్షణ, శిక్షణ, అవగా హన, వేగవంతమైన స్పందన వ్యవస్థలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ పాలన ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**ఆగస్టులో దేశవ్యాప్త సైబర్ సెక్యూరిటీ సదస్సుకు సన్నాహాలు**

భారతదేశంలో సైబర్ మోసాలు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వం సమీక్షలు నిర్వహిస్తోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా నేషనల్ సైబర్ సెక్యూరిటీ టీంతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఆగస్టు నెలలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దేశవ్యాప్త సైబర్ సెక్యూరిటీ సదస్సు సన్నాహాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల సైబర్ భద్రత ప్రమాణాలను సమీక్షిస్తున్నామని తెలిపారు. వర్క్‌షాప్‌లో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ డేటా భద్రతను మరింత బలోపేతం చేయడం, అన్నీ ప్రభుత్వ శాఖల్లో ఏకరీతి సైబర్ సెక్యూరిటీ ప్రమాణాలను అమలు చేయడం, కీలక డిజిటల్ మౌలిక వసతుల రక్షణ, భారతదేశంలోని రాష్ట్రాల మధ్య ఉత్తమ విధానాల మార్పిడి, జాతీయ స్థాయిలో సమన్వయంతో సైబర్ భద్రతా కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు.




**వర్క్‌షాపులో చర్చించిన అంశాలు**

ప్రభుత్వ శాఖల్లో నిరంతర సైబర్ భద్రతా పర్యవేక్షణ, రిస్క్ అసెస్మెంట్, స్టేట్ డేటా సెంటర్లు, స్వాన్ నెట్‌వర్క్ భద్రత, సైబర్ ఘటనలను వేగవంతమైన స్పందన వ్యవస్థలు, పాత అప్లికేషన్ల ఆధునికీకరణ, డేటా రక్షణ, గోప్యతా ప్రమాణాలు, అన్ని శాఖల్లో సీఐఎస్‌వోల నియామకం, అధికారులకు సైబర్ భద్రతపై శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**కార్యాచరణ ప్రణాళిక సిద్ధం**

వర్క్‌పావ్‌తో రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖల్లో అమల వుతున్న సైబర్ సెక్యూరిటీ విధానాలను ప్రజంటేషన్ల రూపంలో వివరించారు. అనంతరం ఆరు గ్రూపులుగా విభజించి ఆయా అంశాలపై సవివరంగా చర్చించారు. గ్రూపుల నుంచి వచ్చిన సూచనలు, సిఫార్సులను సమగ్రంగా సమీక్షించి భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సైబర్ భద్రత విధానాన్ని మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సమావేశంలో ఏపీటీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ, ఏపీ ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ సందీప్ కృపాకర్ గుండాల, సైబర్ క్రైమ్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అదిరాజ్ సింగ్ రానా, మదన్‌రాజ్, రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల ఉన్నతాధికారులు, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, ఎన్ఐసీ ప్రతినిధులు, ఏపీటీఎస్ సైబర్ సెక్యూరిటీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# మేరీల్యాండ్‌లో ఆర్ట్ వర్క్ చిత్రాలతో ఆకట్టుకున్న చిన్నారులు

◆ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో శిక్షణ



మేరీల్యాండ్: తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తెలుగు పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఉచిత ఆన్‌లైన్ ఆర్ట్ వర్క్ నిర్వహించింది. 'నాట్స్' మేరీల్యాండ్ చాప్టర్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగిన ఈ ఉచిత ఆన్‌లైన్ ఆర్ట్ వర్క్‌షాప్ కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. చెన్నైకి చెందిన ప్రముఖ చిత్రకారుడు గోపీకృష్ణ మూర్తి ఈ వర్క్‌షాప్‌లో చిత్రకళపై శిక్షణ ఇచ్చారు. కళారంగంలో 17 ఏళ్ల సుదీర్ఘ అనుభవం, అనేక పురస్కారాలు అందుకున్న గోపీకృష్ణ పెన్సిల్ డ్రాయింగ్‌లోని మెళకువలను ఎంతో సులభంగా, దశల వారీగా వివరించారు. ఆయన బోధనా శైలిపై శిక్షణలో పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు. అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో కళాభిమానులు ఈ వర్క్‌షాప్‌లో భాగస్వాములయ్యారు. ముఖ్యంగా 5 నుంచి 13 ఏళ్ల వయసున్న చిన్నారులు పెన్సిల్ డ్రాయింగ్‌లో ప్రాథమికాంశాలను ఉత్సాహంగా నేర్చుకున్నారు. పిల్లలతో పాటు పెద్దలు కూడా ఎంతో ఆసక్తిగా డ్రాయింగ్స్ వేసి తాము గీసిన చిత్రాలను చూసి మురిసిపోయారు. ఈ తరగతులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా భవిష్యత్తులో కూడా కళాత్మక విద్యను కొనసాగించాలనే స్ఫూర్తి నింపాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో నాట్స్ మేరీల్యాండ్ చాప్టర్ సభ్యులు వాకుల్ మోరే, విశ్వ మార్ని, హారిణి నర్ల, సువర్ణ కీలక పాత్ర పోషించారు. కుటుంబాలకు ఉపయోగకరమైన, విజ్ఞానదాయకమైన కార్యక్రమాలను అందించడంలో తమ వంతు కృషి చేస్తూ పిల్లల్లోని దాగి ఉన్న సృజనాత్మకతకు ఈ వర్క్‌షాప్ వేదికగా నిలిచింది. చిత్రకళా శిక్షణను తెలుగు వారికి అందించడంలో కృషి చేసిన నాట్స్ మేరీ ల్యాండ్ నాయకులను నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు రాజ్ అల్లాడ ప్రత్యేకంగా అభినందించారు.





## విరిగిపడ్డ కొండచరియలు.. వయనాడ్‌లో ఐదుగురు మృతి

**- మట్టి, బురద కింద పలువురు**

కేరళం రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న భారీ వర్షాలకు వయనాడ్ జిల్లా మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద మంగళవారం కొండచరియలు విరిగిపడి ఐదుగురు కార్మికులు మృతిచెందగా, బురద కింద కూరుకుపోయిన ఆరుగురిని స్థానికులు రక్షించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన మరికొంతమంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మలప్పురం, వయనాడ్ జిల్లాలను కలిపే సొరంగ మార్గం నిర్మాణ పనులు జరుగుతున్న మీనాక్షి వంతెన సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

ఈ ప్రమాదంపై కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్ స్పందించారు. జిల్లా మంత్రులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సహాయక, పునరావాస చర్యలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు.వయనాడ్‌కు వెళ్లి సహాయక,పునరావాస చర్యలను పర్యవేక్షించాలని మంత్రులు అనిల్‌కుమార్, సిద్ధిక్‌కు ఆదేశాలు జారీచేశారు. దీంతో ఉన్నతాధికారులు అగ్నిమాపక, పోలీసు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందాలను రంగంలోకి దింపి సహాయక చర్యలు చేపట్టారు.

వయనాడ్‌లో సోమవారం నుంచి భారీ వర్షాలు పడుతుండగా సొరంగం పనులను అదే రోజు నుంచి ప్రాజెక్టు అధికారులు నిలిపివేశారు. ఆ ప్రాంతంలో 24 గంటల వ్యవధిలోనే సుమారు 265 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావడంతో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. సొరంగ మార్గం ప్రాజెక్టు కోసం పనిచేసే కార్మికులు నివసించే వసతి గృహంపై కొండ చరియలు పడ్డాయి. అలాగే, కొన్ని నివాస గృహాలు, హోమ్‌స్టేలపైనా భారీగా మట్టి, రాళ్లు వచ్చిపడ్డాయి. దీంతో ఐదుగురు కార్మికులు మృతిచెందారు.మరోవైపు శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు, స్థానికులు ఉండొచ్చని సహాయక చర్యలుచేపట్టిన అధికారులు భావిస్తున్నారు. అనేక వాహనాలు, ఇళ్లు దెబ్బతినగా.. నష్టాన్ని అధికారులు ఇంకా అంచనావేయలేదు.కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. వయనాడ్లో 2024లోనూ కొండ చరియలు బీభత్సంసృష్టించిన సంగతి తెలిసిందే. నాడు ముండక్కై, చూర్మాలా ప్రాంతాల్లో బండరాళ్లు విరిగిపడి 298 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## సీజేపీకి ఢిల్లీ హైకోర్టులో ఊరట

ఢిల్లీ హైకోర్టులో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి పెద్ద ఊరట లభించింది.సీజేపీకి చెందిన ఎక్స్ ఖాతాను పునరుద్ధరించాలని కేంద్రప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. నీట్ పేపర్ లీక్, రీ-టెస్ట్ సమయాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులలో గందరగోళం సృష్టించే అవకాశం ఉందనే కారణంతో ఆ పార్టీ ఎక్స్




ఖాతాపై నిషేధం విధించినట్లు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి తెలిపారు. నీట్ పరీక్ష ఇప్పటికే ముగిసినందున.. నిషేధం తొలగించాలని కోర్టుఆదేశించింది. తమ పార్టీ ఎక్స్‌ఖాతాను పునరుద్ధరించాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈఆదేశాలు జారీ చేసింది. అనధికారిక పొలిటికల్ క్యాంపెయిన్‌నుప్రారంభించిన వారం రోజుల్లోనే తమ 'ఎక్స్' ఖాతాను నిలిపివేశారని దీప్కే పిటిషన్లో తెలిపారు. నిలిపివేసే సమయానికి ఆ ఖాతాకు దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. సీజేపీ పేరిట వెబ్సైట్ కూడా ప్రారంభించారు. హైకోర్టు తాజా ఉత్తర్వులతో కాక్రోచ్ జనతా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మరో 24 నుంచి 48 గంటల్లో సీజేపీ అధికారిక 'ఎక్స్' హ్యాండిల్ తిరిగి యాక్టివేట్ అయ్యే అవకాశం ఉంది.

# ఇండోనేషియాకు బ్రహ్మోస్, అస్త్ర క్షిపణులు

- **సంయుక్తంగా 'సబాంగ్' పోర్టు అభివృద్ధి**
- **ఆ దేశంతో భారత్ కీలక ఒప్పందాలు**
- **ప్రధాని మోదీకి ఇండోనేషియా అత్యున్నత పురస్కారం**



ఇండోనేషియాలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ, సాంకేతిక రంగాల్లో కీలక ఒప్పందాలు జరిగాయి. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన మన సూపర్ సోనిక్ క్షిపణి బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. తాజాగా ఈ క్షిపణుల కోసం భారత్‌లో ఇండోనేసియా ఒప్పందం చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ జకార్తా పర్యటనలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రహ్మోస్ తో పాటు 'అస్త్ర' క్షిపణుల సరఫరా కోసం ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

మూడు దేశాల పర్యటనలో భాగంగా ఇండోనేసియాలో ఉన్న ప్రధాని మోదీ.. మంగళవారం ఆ దేశాధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్రిటికల్ మినరల్స్, టెక్నాలజీ, ఆహార భద్రత, సముద్ర జలాల భద్రత, ఔషధాలు, మిలిటరీ వంటి రంగాల్లో పరస్పర సహకారం కోసం ఈ ఒప్పందాలు కుదిరాయి.

ఇండోనేసియా సైన్యానికి బ్రహ్మోస్ క్షిపణులను అందించేందుకు భారత్ అంగీకరించింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో జకార్తా భద్రతా సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ఈ క్షిపణులు దోహదం చేయనున్నాయి.

భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఎయిర్ టు ఎయిర్ 'అస్త్ర' క్షిపణులను ఇండోనేసియా దిగుమతి చేసుకోనుంది. 'సిందూర్'లో ఈ క్షిపణుల సమర్థతను చూసి వీటి కొనుగోలుకు జకార్తా ఆసక్తి చూపించింది.

కీలక ఖనిజాల సరఫరా గొలుసును మరింత బలోపేతం చేసేలా.. ఇండోనేసియాలోని స్టీల్, నికెల్, రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ తయారీలో భారత్ పెట్టుబడులు పెట్టనుంది.

వ్యూహాత్మక మలక్కా జలసంధికి సమీపంలో, భారత్ కు చెందిన గ్రేట్ నికోబార్ పోర్టు ప్రాజెక్టుకు కేవలం 100 మైళ్ల దూరంలో ఉన్న ఇండోనేసియాలోని 'సబాంగ్' రేవు అభివృద్ధిపై ఇరు దేశాలు ముందడుగు వేశాయి. సబాంగ్ పోర్టును సంయుక్తంగా అభివృద్ధి చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. మలక్కా జలసంధికి సమీపంలో ఉండే ఈ పోర్ట్.. భారత్‌కు వ్యూహాత్మకంగా కీలకమైనది..

ఇండోనేసియా అవసరాల కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తయారీకి భారత్ సాంకేతిక సాయం అందించేందుకు అంగీకరించింది.

### మోదీకి అత్యున్నత పురస్కారం..

ఇదిలా ఉండగా.. తమ దేశానికి విచ్చేసిన ప్రధాని మోదీని ఇండోనేసియా ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించింది. 'బింటాంగ్ ఆదిపూర్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేసియా' పురస్కారంతో గౌరవించింది.. ఆ దేశాధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో...ఈ పురస్కారాన్ని మోదీకి అందజేశారు.

'మహాసాగర్' విధానం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, స్థిరత్వాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇండోనేషియా పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో పర్యటించనున్నారు.

## 38 మందికి ఉరిశిక్ష ఖరారు

**- అహ్మదాబాద్ బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు తీర్పు**



దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది.

2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70నిమిషాల వ్యవధిలో 21చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56మంది మరణించగా, 246మంది తీవ్రగాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది.

ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్, సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా'ింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో (38 మందికి) ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.

## 'అయోధ్య' కానుకలు భద్రం

అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కానుకలన్నీ భద్రంగా ఉన్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. మార్చి 31, 2026 నాటికి ట్రస్ట్ ఆధీనంలో 32.259 కేజీల బంగారం.. 1,518.925 కేజీల వెండి వస్తువులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించింది. విరాళాల చోరీ వివాదం నేపథ్యంలో రామాలయ ట్రస్ట్ కానుకల లెక్కలు తేల్చింది. చోరీకి గురయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగిన బంగారు రామ చరిత మానస్, వజ్రాల నెక్లెస్, వెండి పాదుకలను ట్రస్ట్ సభ్యులు మీడియా సమక్షంలో ప్రదర్శించారు.

ప్రతి కానుకకూ దాతల వివరాలతో సహా రికార్డులు ఉన్నాయని ట్రెజరర్ స్వామిగోవింద్ దేవ్‌గిరి తెలిపారు. ఏటా స్వతంత్ర సీఏ సంస్థతో భౌతికతనిఖీలు నిర్వహిస్తున్నట్లువెల్లడించారు. భక్తులు ఇచ్చిన 849 కేజీల వెండి వస్తువులను భారత ప్రభుత్వ మింట్ ద్వారా కరిగించి, శుద్ధి చేసి భద్రపరిచామని గోవింద్ పేర్కొన్నారు. కాగా, విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రాలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తాత్కాలిక జనరల్ సెక్రటరీగా కృష్ణ మోహన్‌ను నియమించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సీఈఓ నియామకానికి నిర్ణయం తీసుకుంది.సిట్ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని, తప్పు చేసిన వారిని వదిలేది లేదని ట్రస్ట్ స్పష్టం చేసింది.



## డీఎంకేకు సుప్రీంలో ఎదురుదెబ్బ

తమిళనాడులో ఎన్నికల ముందు కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో డీఎంకే వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు సీఎం విజయ్ ఈ నెల 10న కరూర్ పర్యటనకు వెళుతున్న నేపథ్యంలో తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలతోమాట్లాడకుండా..బహిరంగ ప్రకటనలు చేయకుండా విజయ్‌ను నిరోధించాలని డీఎంకే చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. సీఎం పర్యటనలను తామునియంత్రించాలా..అని జస్టిస్ కె.వి.విశ్వనాథన్,జస్టిస్ అలోక్‌తో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని పౌరులందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని.. ఆస్వేచ్ఛపై ఆంక్షలువిధించాలా..అంటూ పిటిషనర్‌ను ప్రశ్నించింది. రాజకీయ ప్రత్యర్థి పిటిషన్‌ను ఎలా అంగీకరిస్తామని సుప్రీం కోర్టు నిలదీసింది. కరూర్ తొక్కిసలాట విషయంలో స్వయంగా సీబీఐ విచారణకు ఆదేశించింది తామే అని చెబుతూ.. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చొద్దని హెచ్చరించింది. ఈ ఘటనలో విజయ్ కూడా నిందితుడే అని డీఎంకే తరపు న్యాయవాది వాదించారు. కాగా ఘటనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్లో విజయ్ ని నిందితుడిగా పేర్కొనలేదని స్పష్టం చేస్తూ.. డీఎంకే పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. తమిళనాడు సీఎం విజయ్ ఈ నెల 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు.మృతుల కుటుంబాలను కలిసి.. వారికి కారుణ్య నియామకాలు, ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పర్యటనకు అనుమతిఇవ్వొద్దని ప్రతిపక్ష డీఎంకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది.

# ఒప్పందానికి రాకుంటే...అంతం చేస్తాం

**- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**

ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన దూకుడు వైఖరిని ప్రదర్శించారు. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశానికి మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "మర్యాదగా మాతో ఒప్పందానికైనా రావాలి.. లేదంటే కథ ముగించేస్తాం అంటూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా– ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మరణించగా.. ప్రస్తుతం ఇరాన్లో ఆయన అంత్యక్రియల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇరాన్‌తో తాము శాంతి ఒప్పందమైనా చేసుకుంటామని, లేదంటే ఆ అధ్యాయాన్ని పూర్తిగా ముగిస్తామని కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ అమెరికా అనుకుంటే.. కొన్ని గంటల్లో ఇరాన్ దేశ మౌలిక సదుపాయాలను పూర్తిగా కుప్పకూల్చే సామర్థ్యం తమకు ఉందంటూ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు వీలుగా 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, గత వారం జరిగిన పరోక్ష అమెరికా–ఇరాన్ చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో ట్రంప్ ఈ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్, తాము మిలిటరీ చర్య కంటే దౌత్యపరమైన ఒప్పందానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 'నేను ఒప్పందానికే మొగ్గు



చూపుతాను. ఎందుకంటే అక్కడి 9.1 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడటం నాకు ఇష్టం లేదు. కానీ మా శక్తి ఏంటో వారికి తెలుసు. మేము అనుకుంటే కేవలం ఒక గంటలోనే వారి భారీ బ్రిడ్జిలు కూల్చేయగలం. వారు భారీ ఖర్చుతో నిర్మించుకున్న ఆధునిక ఎనర్జీ ప్లాంట్లు, విద్యుత్ కేంద్రాలను ఒక పూట లోపే పూర్తిగా తుడిచిపెట్టేయగలం. ప్రతి ప్లాంట్ మాయమైపోతుంది, ఆ విషయం వారికి కూడా బాగా తెలుసు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో, గతంలో ఇరాన్‌కు భారీగా నిధులు అందేవని, కానీ ఇప్పుడు వారి దగ్గర డబ్బులు లేవని, అమెరికా కూడా వారికి ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని ట్రంప్ చెప్పుకొచ్చారు. అలాగే ఇరాన్ వద్ద ఎట్టిపరిస్థితుల్లోనూ అణ్వాయుధాలు ఉండటానికి వీల్లేదని ట్రంప్ స్పష్టం చేశారు. మేం ఆ దేశం నుంచి రేడియోధార్మిక పదార్థాలను, శుద్ధిచేసిన యురేనియంను స్వాధీనం చేసుకోబోతున్నాం. ఇరుదేశాల మధ్య యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ఉన్న ధరల కంటే ప్రస్తుతం క్రూడాయిల్ ధరలు బ్యారెల్కు మరింత తగ్గాయి. మేం కొన్ని రాయితీలు సాధించాం. వాటిని వారు కొనసాగించాల్సిందే" అని ఆయన పేర్కొన్నారు.

గత నెలలోనే అమెరికా– ఇరాన్ మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరి.. కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం తన దూకుడు తగ్గించడం లేదు. జూలై 3న జరిగిన ఖమేనీ అంత్యక్రియలకు ఇరాన్ అగ్రనాయకత్వం, మతాధికారులు భారీగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే

ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఆర్మేనియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. జూలై 4న 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న అమెరికాకు అసలు నాగరికత, చరిత్ర లేవని ఎద్దేవా చేసింది. "మనుషులను చంపగలరు... కానీ ఆదర్శాలను కాదు. మీరు అయతుల్లా ఖమేనీని చంపి ఉండొచ్చు, కానీ నిజానికి మీరు ఒక సెంట్ సీసాను పగలగొట్టారు.. దాంతో ఆ సువాసన ఇప్పుడు అన్ని వైపులా వ్యాపించింది. ఈ విషయాలు మీకు అర్థం కావు... ఎందుకంటే అమెరికాకు అటు నాగరికత లేదు, ఇటు చరిత్ర లేదు, అసలు గౌరవమే లేదు. ఖమేనీ అంత్యక్రియలకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసైనా అమెరికా వాస్తవాన్ని గ్రహించాలని ఇరాన్ ఈ సందర్భంగా హితవు పలికింది.

# సింధు జలాలు ఆపితే యుద్ధమే

**- పాకిస్థాన్ ప్రేలాపనలు**

సింధూ జలాలను భారత్ నిలిపివేయడంతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్థాన్ పిచ్చి ప్రేలాపనలకు దిగుతోంది. ఈ చర్యను తమ దేశంపై యుద్ధంగానే పరిగణిస్తామని, భారత్‌కు తగిన బుద్ధి చెబుతామని బీరాలు పలుకుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన 276వ కోర్ కమాండర్ల సమావేశంలో పాకిస్థాన్ రక్షణ దళాల అధిపతి ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ జలాల ఒప్పందం ప్రకారం తమ దేశానికి రావాల్సిన సింధూ జలాల వాటాను పొందేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, అవసరమైతే యుద్ధమైనా చేస్తామని వాచాలత్వాన్ని ప్రదర్శించారు. ఆసిమ్ మునీర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ఆదేశాలు, దేశ ప్రజల ఆకాంక్షల మేరకు సింధూ జలాల కోసం పోరాడుతామని సైన్యం తెలిపింది. 2025 ఏప్రిల్ 24 నాటి జాతీయ భద్రతా కమిటీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సింధూ జలాలను ఆపే ఎటువంటి ప్రక్రియనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని తెలిపింది.

నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని.. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరని భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. అదే విధంగా తాలిబన్ల నియంత్రణలో ఉన్న అఫ్గానిస్థాన్‌లోని భూభాగాలను ఉపయోగించుకుని ఉగ్రవాదులు పాక్ లోని పలు ప్రదేశాలపై దాడులు చేస్తుండడం పట్ల సైన్యం ఆందోళన వ్యక్తం చేసింది.



ఉగ్రవాదం నుంచి తమ ప్రజలను రక్షించుకోవడానికి సాయుధ దళాలు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొంది. కశ్మీరీలకు పాకిస్థాన్ మద్దతు ఎప్పటికీ ఉంటుందని పునరుద్ఘాటించింది.

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ల మధ్య 1960లో ఒప్పందం జరిగింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ స్పష్టం చేసింది. 2028 జూన్ నాటికి సింధు నదీ జలాల ప్రవాహాన్ని పాకిసాన్‌కు పూర్తిగా నిలిపివేస్తామని భారత జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఇటీవల ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే పాక్ మంత్రులు, అధికారులు దీని పై స్పందిస్తూ.. అవాకులు,చవాకులు పేలుతున్నారు.

# సిరియా రాజధానిలో వరుస పేలుళ్లు...

**ఫ్రాన్స్ అధ్యక్షుడికి తప్పిన ముప్పు**



*సిరియా రాజధాని డమాస్కస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. డమాస్కస్‌లో మంగళవారం వరుస పేలుళ్లు తీవ్ర కలకలం రేపాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆ దేశ పర్యటనలో ఉండగా.. ఆయన బస చేసిన హోటల్ వద్దే ఈ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అయితే, ఈ ఘటనలో ఆయన క్షేమంగా బయటపడినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్–షరాతో సమావేశమయ్యేందుకు అధ్యక్ష భవనంలోకి మెక్రాన్ వెళ్లిన వెంటనే సమీపంలోని ఫోర్ సీజన్స్ హోటల్ వద్ద పేలుళ్లు సంభవించడం గమనార్హం. సుదీర్ఘ కాలంగా అంతర్యుద్ధంతో నలిగిపోయిన సిరియా.. ఇటీవల అక్కడ పాలకులు మారిన తర్వాత పునర్నిర్మాణంపై దృష్టి సారించింది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే గతంలో పలు దేశాలు విధించిన అనేక ఆంక్షలను ఎత్తివేయడానికి పాశ్చాత్య దేశాలను ఒప్పించడంలో కీలక పాత్ర వహించిన మెక్రాన్.. అల్–షరా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ఆ దేశంలో కీలక పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతినిధుల బృందంతో కలిసి డమాస్కస్‌లోని ఫోర్ సీజన్స్ హోటల్లోనే బస చేశారు. మెక్రాన్ పర్యటన కొనసాగుతున్న సమయంలోనే.. హోటల్ కు సమీపంలో రెండు పేలుళ్లు సంభవించాయి. చెత్తడబ్బాలో ఒకటి, పార్కింగ్ చేసిన కారులో మరో పేలుడు జరిగినట్లు సిరియా అధికారిక మీడియా తెలిపింది. ఈ ఘటనలో నలుగురు భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. అయితే, డమాస్కస్‌లోని జస్టిస్ ప్యాలెస్ సమీపంలోని ఓ కేఫ్ లో ఇటీవలే భారీ పేలుడు సంభవించగా.. పది మంది ప్రాణాలు కోల్పోయారు.*

# గాజాలో హమాస్ పాలనకు ముగింపు



పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. గాజా స్ట్రిప్‌లో తన పాలనకు ముగింపు పలుకుతున్నామని ప్రకటించింది. ఇప్పటివరకూ అక్కడ హమాస్ తరఫున పాలన సాగించిన వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. అమెరికా సారథ్యంలోని శాంతి మండలి ఏర్పాటు చేసిన నేషనల్ కమిటీ ఫర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ గాజాకు (ఎన్‌సీఏజీ) పరిపాలనను అప్పగించేందుకు సిద్ధమని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి సారథ్యంలో ఏర్పాటైన టెక్నికల్ కమిటీకి పాలన బాధ్యతలను అప్పగిస్తామని తెలిపింది. రోజువారీ కార్యకలాపాల నిర్వహణ కోసం కేవలం సాంకేతిక, వృత్తి నిపుణులు మాత్రమే విధుల్లో కొనసాగుతారని హమాస్ ప్రభుత్వ మీడియా కార్యాలయం జనరల్ డైరెక్టర్ ఇస్మాయిల్ అల్–తవాబ్తా తెలిపారు. అయితే, కీలకమైన నిరాయుధీకరణ, భద్రతా బాధ్యతలను అంతర్జాతీయ దళాలకు అప్పగించడం వంటి అంశాలను మాత్రం ప్రస్తావించలేదు. శాంతి స్థాపన దిశగా ఇచ్చిన హామీలకు ఇజ్రాయెల్ కూడా కట్టుబడి ఉండాలని హమాస్ పేర్కొంది. దీంతో గాజాలో పౌర పాలనకు మార్గం సుగమమైంది. హమాస్ నియమించిన పాలకవర్గం 2007 నుంచి గాజాలో వ్యవహారాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

హమాస్ ప్రకటనపై ఎన్‌సీఏజీ స్పందించింది. గాజా పగ్గాలను చేపట్టేందుకు తాము సిద్ధమేనని పేర్కొంది. గాజాలో తమ పాలన విజయవంతం కావడానికి ఒకే చట్టం, ఒకే పరిపాలన వ్యవస్థ కీలకమని పేర్కొంది. ఈ పరిణామంపై బోర్డ్ ఆఫ్ పీస్ శాంతి మండలి కూడా స్పందించింది. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని బట్టి తాము తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

గాజాలో శాంతి స్థాపనకు హమాస్, ఇజ్రాయెల్ మధ్య గతేడాది అక్టోబర్‌లో ఒప్పందం కుదిరింది. అమెరికా చొరవతో ఈ ఒప్పందం కుదిరింది. గాజాలో పాలనను పౌర పాలకులకు అప్పగించాలనేది ఇందులోని ప్రధాన డిమాండ్. హమాస్ ఆయుధాలను వదిలిపెట్టాలనేది మరో ముఖ్య అంశం.

# ఫుట్‌బాల్ అంటే అంతే..



ఫిఫా ప్రపంచ కప్ టోర్నమెంట్ నుంచి కప్ ఫేవరెట్ పోర్చుగల్ నిష్క్రమించింది. పోర్చుగల్‌తో జరిగిన రౌండ్ 16 మ్యాచ్లో స్పెయిన్ 1-0 తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో విజయంతో స్పెయిన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోగా.. పోర్చుగల్ ఇంటిదారి పట్టింది. దీంతో ఫిఫా ప్రపంచ కప్ గెలవాలనుకున్న ఆ జట్టు స్టార్ క్రిస్టియానో రొనాల్డో కల కలగానే మిగిలిపోయింది. తనకు ఇదే చివరి ప్రపంచకప్ అని అంతకుముందే

**- పోర్చుగల్ స్టార్ ప్లేయర్ రొనాల్డో నిర్వేదం**

**- స్పెయిన్‌పై 1-0 తేడాతో ఓటమి.. ఫిఫా వరల్డ్‌కప్ నుంచి నిష్క్రమణ**

రొనాల్డో ప్రకటించాడు. తమ జట్టు వరల్డ్ కప్ నుంచి నిష్క్రమించిన తర్వాత అతడు తీవ్ర భావోద్వేగానికి గురై.. కంటతడి పెట్టాడు. ప్రపంచ కప్ తర్వాత రొనాల్డో ఫుట్‌బాల్ ఆటకు పూర్తిగా వీడ్కోలు పలుకుతాడని అతడి సోదరి పేర్కొంది. అయితే, స్పెయిన్ తో మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన అతడు అలాంటి ప్రకటన ఏమీ చేయలేదు. తాను ఇకపై ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోనని తెలిపాడు. ఈ విధంగా ప్రపంచ కప్ నుంచి నిష్క్రమిస్తుండటం నాకు బాధగా ఉంది. నా సర్వశక్తులూ ఒడ్డి పోరాడా. అత్యుత్తమ కృషి చేశా. అందుకే ప్రశాంతమైన మనసుతోనే వెనుదిరుగుతున్నా. ఇది నా చివరి ప్రపంచ కప్. ఇకపై ఆలోచించుకోవడానికి, నా కుటుంబంతో గడపడానికి నాకు సమయం దొరుకుతుంది. నేను ఆవేశంలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోను. పోర్చుగల్ తరపున మూడు టైటిళ్లు గెలిచా. నేను జట్టులోకి రాకముందు మా జట్టు ఒక్క టైటిల్ కూడా సాధించలేదు. మా జాతీయ జట్టు ఇప్పటివరకు గెలిచిన అతిపెద్ద టైటిల్ 2016లో సొంతం చేసుకున్న యురోపియన్ చాంపియన్ షిప్. నిజం చెప్పాలంటే అది నాకు ప్రపంచ కప్ తో సమానం" అని రొనాల్డో పేర్కొన్నాడు.

ప్రపంచ కప్ నుంచి జట్టు నిష్క్రమించిన వెంటనే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్న పోర్చుగల్ కోచ్ రాబర్టో మార్టినెజ్‌ను రొనాల్డో ప్రశంసించాడు. మార్టినెజ్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా ఇష్టం. ఆయన గొప్ప వ్యక్తి. పోర్చుగల్ జట్టు కోసం చేసిన కృషి ప్రశంసనీయం. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయనకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒక ప్రధాన టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడం ఎప్పుడూ బాధాకరమే. నా దృష్టిలో మేము బాగానే ఆడాము. ఫలితం ఎలాగైనా వచ్చి ఉండవచ్చు. కానీ ఫుట్‌బాల్ అంటే అంతే. మళ్లీ తేరుకుని ముందుకు సాగాలని రొనాల్డో ముగించాడు.

పోర్చుగల్ 2016 యురోపియన్ చాంపియన్ షిప్‌చ 2019, 2026 యూఈఎఫ్‌ఏ నేషన్స్ లీగ్ టైటిళ్లు సాధించడంలో క్రిస్టియానో కీలకపాత్ర పోషించాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పురుషుల విభాగంలో అత్యధిక గోల్స్ (146, 232 మ్యాచ్లు) చేసిన రికార్డు రొనాల్డో పేరిటే ఉంది.

# క్వార్టర్స్‌కు బెల్జియం.. అమెరికా ఇంటికి

**- ఫిఫా వరల్డ్‌కప్‌లో 4-1తో గెలుపు**




ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆతిథ్య దేశం అమెరికాకు చుక్కెదురయింది. బెల్జియంపై ఓటమితో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. ప్రీక్వార్టర్ ఫైనల్లో బెల్జియం 4-1 తేడాతో అమెరికాను చిత్తుగా ఓడించింది. ఈ విజయంతో బెల్జియం క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. బెల్జియం జట్టు ఆటగాడు చార్లెస్ డి కెటెలారే రెండు గోల్స్ చేయడంతో పాటు మరో గోల్‌కు సహకరించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అమెరికా తరపున మాలిక్ టిల్మన్ ఒక ఫ్రీ కిక్ ద్వారా ఏకైక గోల్ సాధించాడు. అమెరికా ఓటమిపై కోచ్ మారిసియో పోచెట్టినో అసహనం వ్యక్తం చేశాడు. కోపంతో బెంచ్ ముందున్న ర్యాక్‌ను తన్నగా దానిపై ఉన్న నాలుగు వాటర్ బాటిళ్లు ఎగిరిపడ్డాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకుని మరీ ఫిఫా సస్పెన్షన్ విధించిన ఆటగాడు బాలోగన్‌ను జట్టులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయినా అమెరికా చిత్తుగా ఓడిపోవడం గమనార్హం. ట్రంప్ సస్పెన్షన్ ఎత్తివేయించి తీసుకొచ్చినా.. బాలోగాన్ వల్ల జట్టుకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# అగ్రస్థానంలో శ్రీచరణి




ఐసీసీ మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్, తెలుగు అమ్మాయి శ్రీ చరణి సంచలనం సృష్టించింది. బౌలింగ్ విభాగంలో శ్రీ చరణి 759 పాయింట్లతో ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇటీవలే ముగిసిన మహిళల టీ 20 ప్రపంచకప్‌లో కేవలం ఐదు మ్యాచ్ ల్లోనే 14 వికెట్లు పడగొట్టి టోర్నమెంట్ లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా శ్రీ చరణి నిలిచింది. అంతేకాకుండా ఐసీసీ ప్రకటించిన 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్లోనూ చోటు దక్కించుకున్న ఏకైక భారత క్రికెటర్‌గా శ్రీ చరణి నిలిచింది. శ్రీ చరణి తర్వాత సోఫీ ఎకెలోన్ (ఇంగ్లండ్, 723 పాయింట్లు), చార్లీడీన్ (ఇంగ్లండ్, 722 పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ 8వ స్థానంలో కొనసాగుతోంది.

బ్యాటింగ్ విభాగానికొస్తే.. టాప్-10లో ముగ్గురు భారతీయ బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన (746 పాయింట్లు) ఐదో స్థానంలో కొనసాగుతుండగా, షెఫాలీ వర్మ (717 పాయింట్లు) ఆరో స్థానంలో, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (677 పాయిట్లు) పదో స్థానంలో కొనసాగుతోంది.

మహిళల టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆస్ట్రేలియా ఓపెనర్ బెత్ మూనీ మరోసారి నంబర్ వన్ ర్యాంకును కైవసం చేసుకుంది. టీ20ల్లో ఈ ఫీట్ సాధించడం బెత్ మూనీకి ఇది ఐదోసారి. ప్రపంచకప్ ఫైనల్లో 64 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడిన బెత్ మూనీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కొల్లగొట్టింది.

ఇక ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ఏడోసారి చాంపియన్‌గా నిలిచింది. ఆల్ రౌండర్ల విభాగంలో విండీస్ క్రికెటర్ హేలీ మాథ్యూస్ నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోగా, అమేలి కెర్ (న్యూజిలాండ్), చమేరి ఆటపట్టు (శ్రీలంక) రెండు,మూడు స్థానాల్లో ఉన్నారు. భారత్ నుంచి దీప్తి శర్మ 5వ స్థానంలో కొనసాగుతోంది.




# అది ఫేక్ ప్రకటన..

మొన్నటివరకు భారత టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌ను టీమ్ నుంచి తప్పించడమే కాకుండా సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై సూర్యకుమార్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ టీమ్ ఇండియా మేనేజ్మెంట్‌ను విమర్శించినట్లు ఒక ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే దానితో ఎలాంటి సంబంధం లేదని యాదవ్ క్లారిటీ ఇచ్చాడు. అలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని అభిమానులకు సూచించాడు. భారత జట్టు గొప్ప విజయాలు సాధించాలని.. టీమ్ ఇండియాకు తన మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలిపాడు. జట్టు కూర్పు పట్ల చాలా సంతోషంగా ఉన్నా. టీమ్ ఇండియాకు మంచి జరగాలని కోరుకుంటాను. కుర్రాళ్లు ఎంతో గొప్పగా రాణిస్తున్నారు. వారికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ.. నీ ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ప్రతి క్షణాన్నీ ఆస్వాదించు. దేశాన్ని గర్వపడేలా చేయాలి. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఒక ప్రకటన నా దృష్టికి వచ్చింది. అదంతా ఫేక్. నకిలీ వార్తలను నాకు ఆపాదిస్తున్నారు. ఆ ప్రకటనను నేను చేయలేదు. అసత్య ప్రచారాలను నమ్మొద్దు. భారత క్రికెట్, సహచర ఆటగాళ్లకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని సూర్యకుమార్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు.

# న్యూజిలాండ్‌లో టీమిండియా పర్యటన..

**బీసీసీఐ కీలక నిర్ణయం**

త్వరలో.. అక్టోబర్ 22 నుండి డిసెంబర్ 1 వరకు.. న్యూజిలాండ్‌లో జరుగబోయే పూర్తిస్థాయి సిరీస్‌కు ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక ప్రణాళికను సిద్ధం చేసింది. సీనియర్ జట్టు పర్యటనకు ముందే 'ఏ' జట్టును న్యూజిలాండ్‌కు పంపించాలని నిర్ణయించింది. 'ఏ' జట్టులో కొందరు కీలక టెస్టు జట్టు సభ్యులను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. వారికి న్యూజిలాండ్ పరిస్థితుల్లో వీలైనంత మ్యాచ్ ప్రాక్టీస్ అందించాలన్నదే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.

ప్రస్తుతం భారత టెస్టు బ్యాటర్లలో రిషబ్ పంత్ మినహా శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, తదితరులకు న్యూజిలాండ్లో టెస్టు అనుభవం చాలా తక్కువగా ఉంది. కొందరికి అసలు లేదు. అక్కడ స్వింగ్, సీమ్‌కు నుకూలించే పిచ్‌లపై ముందుగానే ఆడడం ద్వారా వారు పరిస్థితులను అర్థం చేసుకుని మెరుగైన ప్రదర్శన చేసే అవకాశం ఉంటుంది. న్యూజిలాండ్ పిచ్లపై బంతి ఎక్కువగా స్వింగ్ అవుతుండటంతో విదేశీ బ్యాటర్లకు పరుగులు చేయడం ఎప్పుడూ సవాలుగానే ఉంటుంది. అందుకే సీనియర్ ఆటగాళ్లను కూడా ఇండియా-ఏ జట్టులో చేర్చి ముందుగానే అక్కడికి పంపాలని బీసీసీఐ యోచిస్తోంది. ఈ పర్యటనలో ఇండియా-ఏ జట్టు మూడు లిస్ట్-ఏ మ్యాచ్లు, రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్లు ఆడనున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే, భారత్- న్యూజిలాండ్ మధ్య ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులతో కూడిన మల్టీ ఫార్మాట్ సిరీస్ జరగనుంది. ఇందులో వన్డే సిరీస్ 2027 ప్రపంచకప్‌నకు జట్టు కూర్పును ఖరారు చేయడంలో ఉపయోగపడనుండగా, రెండు టెస్టులు ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 ఫైనల్ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

చైతన్య రథం సినిమా
బుధవారం 8 జూలై 2026 X




# ‘జన నాయగన్’.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు...

తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్'.. ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉంటోంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తయిందని.. 'ఏ' సర్టిఫికెట్ జారీ అయ్యిందని, జులై 23న విడుదల కానుందనే వార్తలు జోరుగా ప్రచారమయ్యాయి. కొన్ని కట్స్‌తో కూడిన ఓ సర్టిఫికెట్ కూడా నెట్‌లో ప్రత్యక్షమై వైరల్‌గా మారింది. దీనిపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ఎట్టకేలకు స్పందించింది. అవన్నీ తప్పుడు వార్తలని స్పష్టం చేసింది. "సోషల్ మీడియాలో షేర్ అవుతోన్న సెన్సార్ రిపోర్ట్ ఫేక్. బోర్డు ఈ చిత్రం చూసి మాకు కొన్ని సవరణలు సూచించింది. మేం ఆ మార్పులు చేస్తున్నాం. అవి పూర్తయ్యాక తిరిగి సెన్సార్‌కు పంపుతాం. త్వరలోనే ఈ పనులు పూర్తయి.. సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామనే నమ్మకం ఉంది" అని నిర్మాణ సంస్థ తెలిపింది. హెచ్ వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు.

మరోవైపు ఈ సినిమా లీక్‌పై చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు బెయిల్ కోరుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆన్‌లైన్‌లో లీకైన 'జన నాయగన్' చిత్రాన్ని 1.20 కోట్ల మంది వీక్షించినట్లు ఈ సందర్భంగా పోలీసులు కోర్టుకు వివరించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే ఆధారాలను గల్లంతు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. నిందితుల బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.




# ‘పెద్ది’కి వ్యతిరేకం అంటారనే..

యాక్షన్ కింగ్ అర్జున్ నటించిన హిట్ మూవీ 'బ్లాస్ట్ జోన్'కు సరైన ప్రమోషన్లు చేయకపోవటంపై ఆ సినిమాను తెలుగులో రిలీజ్ చేసిన ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందించారు. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న సినిమాలెన్నో. ఇంకాస్త ప్రచారం చేసి ఉంటే ఎక్కువమందికి చేరువయ్యేదని చాలా మంది అనుకుంటారు. ఇటీవల కాలంలో అలా వచ్చి వెళ్లిన చిత్రమే 'బ్లాస్ట్ జోన్'. యాక్షన్ కింగ్ అర్జున్, ప్రీతి ముకుందన్, అభిరామి కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. తెలుగులో ఈ మూవీని నాగవంశీ విడుదల చేశారు. ఆయన తాజా చిత్రం 'లెనిన్' ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మాట్లాడారు. ఇందులో భాగంగా 'బ్లాస్ట్ జోన్'ను ప్రమోట్ చేయలేకపోవడానికి కారణంతో పాటు, అనేక విషయాలను పంచుకున్నారు. "బ్లాస్ట్ జోన్" మూవీకి ప్రచారం చేసే సమయం లేదు. సరిగ్గా అప్పుడే రామ్ చరణ్ 'పెద్ది' విడుదలైంది. నేను అప్పుడు "బ్లాస్ట్ జోన్" కు ప్రమోషన్ చేస్తే, కావాలనే అలా చేశానే ప్రచారం చేసేవారు. ఒకవేళ 'పెద్ది' విడుదల అయిన తర్వాత మొదలు పెడితే, ఆ సినిమాను డ్యామేజ్ చేయడానికి "బ్లాస్ట్ జోన్" కు ప్రచారం చేస్తున్నానని విమర్శలు వచ్చేవి. పైగా 'పెద్ది' చిత్ర నిర్మాత సతీష్ కిలారు నాకు స్నేహితుడు. ఆయన బ్యానర్‌లో 'పెద్ది' మొదటి సినిమా. 'బ్లాస్ట్' రెండు వారాల ముందు వచ్చి ఉంటే, ఇంకాస్త డబ్బులు వచ్చేవి. అయినా కూడా మంచి వసూళ్లు వచ్చాయి. ఓటీటీలోనూ మంచి టాక్ తెచ్చుకుంది. నేను కూడా రామ్ చరణ్‌తో సినిమా తీయాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నా. ఎందుకో కుదరలేదని నాగవంశీ చెప్పారు.

### పాప్ కార్న్ ధరలకు భయపడే..

టికెట్ రేట్లు పెరగడం వల్ల ఆడియన్స్ తగ్గలేదని, దానికన్నా పాప్ కార్న్ ధరలకు భయపడి థియేటర్లకు ప్రేక్షకులు రావడం లేదని నాగవంశీ అన్నారు. ఇటీవల కాలంలో ప్రేక్షకులు రివ్యూలు, రేటింగ్స్ కన్నా కూడా మౌత్ టాక్‌ను బట్టి థియేటర్లకు వస్తున్నారని చెప్పారు. అందుకు ఉదాహరణ 'మా ఇంటి బంగారం' అన్నారు. ఇలాంటి ఫ్యామిలీ జానర్ మూవీలు తీస్తే, ప్రేక్షకులు తప్పక థియేటరు వస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్ద హీరోల్లో ఒకరైనా ఏడాదికి ఒక ఎంటర్టైనింగ్ మూవీ తీయాలన్నారు. తమ బ్యానర్‌పై సిద్ధు జొన్నలగడ్డతో ఓ రూరల్ కామెడీ మూవీ తీస్తున్నట్లు తెలిపారు. ఇందులో హీరోకు ఓ సూపర్ నేచురల్ పవర్ ఉంటుందని వెల్లడించారు.

# భారీ యాక్షన్ షెడ్యూల్లో ‘మెగా 158’

చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతోన్న మెగా 158 (వర్కింగ్ టైటిల్)గా ప్రచారంలో ఉన్న సినిమాపై చిత్ర బృందం తాజా అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోందని తెలిపింది. మునుపెన్నడూ చూడని భారీ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని.. చిరును కొత్త కోణంలో చూస్తారని వెల్లడించింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ సారథ్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. సినిమాకు ఈ సీన్స్ హైలైట్‌గా నిలవనున్నాయి. చిరు ఇందులో రిస్క్ తో కూడిన స్టంట్స్ చేస్తున్నారని.. త్వరలో దీని టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. 'వాల్తేర్ వీరయ్య' విజయం తర్వాత చిరంజీవి – బాబీ కాంబోలో ఈ చిత్రం రానుండడంతో అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే పొల్లాచ్చిలో ఓ కీలక షెడ్యూల్ని పూర్తి చేసుకుంది. అక్కడ కొంత టాకీతో పాటు కొన్ని యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్లు ప్రచార చిత్రాన్ని కూడా విడుదల చేశారు.





# అందుకే ‘సత్లుజ్’ నిలిపివేత...

దేశ భద్రత, బాధ్యతాయుత అంశాలను దృష్టిలో పెట్టుకుని.. ఐటీ రూల్స్ 2021 ప్రకారం ఓటీటీ నుంచి 'సత్లుజ్' మూవీని తొలగించేలా ఆదేశించినట్లు కేంద్ర అధికార వర్గాలు తెలిపాయి.

ఓటీటీ నుంచిదీనిని తొలగించడంతో.. ఈ అంశం సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అయింది. పంజాబ్ లోని పలు రాజకీయ పార్టీలు, శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) సైతం సినిమాను విడుదల చేయాల్సిందే నని పట్టుబట్టాయి. మరోవైపు ఈ మూవీ ఎక్కడ, ఏవిధంగా లభ్యమైతే.. ఆ విధంగా చూడాలని నటుడు, గాయకుడు దిల్జిత్ దొసాంజె ప్రేక్షకులను కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికార వర్గాలు ఓటీటీ నుంచి మూవీని తొలగించిన అంశంపై స్పష్టత ఇచ్చాయి.

"సెన్సార్ బోర్డు సూచనలను వారు పక్కన పెట్టి, గుట్టుచప్పుడు కాకుండా కొత్త టైటిల్ తో ఓటీటీలో విడుదల చేశారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఓటీటీ వేదికలు సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) పరిధిలోకి రావు. దీంతో వివరణ ఇవ్వాల్సిందిగా 'జీ 5'కి నోటీసులు పంపి, వెంటనే వీక్షణకు అందుబాటులో లేకుండా తొలగించాలని కోరాం. ఇది కేవలం భద్రతాపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని జారీ చేసిన ఆదేశాలు మాత్రమే. బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సదరు ఓటీటీని కోరాం. ఒకవేళ చిత్ర బృందం సత్లుజ్‌ను విడుదల చేయాలనుకుంటే థియేటర్, ఓటీటీ నియమ నిబంధనలను పాటించి విడుదల చేసుకోవచ్చు' అని అధికార వర్గాలు తెలిపాయి.




ప్రస్తుతం ఓటీటీ కంటెంట్ ఏదీ కూడా సీబీఎఫ్‌సీ పరిధిలోకి రాదు. ఐటీ చట్టంలోని డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ రూల్స్ –2021 పార్ట్ 3కిందకు వస్తుంది. 'సత్లుజ్' మూవీఇప్పటికే సెన్సార్‌కు వెళ్లగా 127 కట్స్ చెప్పారు. అంతకు ముందు పెట్టిన'పంజాబ్ 95'టైటిల్ కూడా మార్చాలని సూచించారు. అన్ని మార్పులు చేస్తే సినిమా ఒరిజినల్ కథ దెబ్బతింటుందని నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు. ఆ వివాదం కోర్టులో ఉండగానే ఈ నెల 3న ఈ మూవీ జీ 5 ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రావడం గమనార్హం. పంజాబ్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త 'జస్వంత్ సింగ్ ఖల్రా' జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. దీని పై కేంద్రం స్పందించటంతో 48 గంటల్లోనే ఓటీటీలో ఈ సినిమా ప్రదర్శన నిలిచిపోయింది.

# కయాదు బాటలోనే మమితా బైజు

ఈ రోజుల్లో సినిమా సెలబ్రిటీలకు, ముఖ్యంగా హీరోయిన్లకు సోషల్ మీడియా అనేది ఒక పెద్ద వరం. సినిమా ప్రమోషన్స్ నుంచి పర్సనల్ ఫోటో షూట్స్ వరకు ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండటానికి ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికలను విపరీతంగా వాడుతుంటారు. అయితే, నాణేనికి రెండో వైపు ఉన్నట్లు.. అదే సోషల్ మీడియా ఇప్పుడు హీరోయిన్లకు పెద్ద శాపంగా మారుతోంది. మితిమీరిన ట్రోలింగ్, నెగెటివిటీ, వ్యక్తిగత జీవితంపై వచ్చే రూమర్స్ భరించలేక చాలామంది డిజిటల్ మీడియా నుంచి దూరంగా వెళుతున్నారు. మొన్నటికి మొన్న యంగ్ బ్యూటీ కయాదు లోహర్ .. సోషల్ మీడియాకు బ్రేక్ ఇవ్వగా.. ఇప్పుడు అదే బాటలో క్రేజీ హీరోయిన్ మమితా బైజు కూడా నడవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

'ప్రేమలు' సినిమాతో సౌత్ ఇండియాలోనే ఓవర్ నైట్ సెన్సేషన్‌గా మారిన మమితా బైజు ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తమిళ, తెలుగు ఇండస్ట్రీలలో ఆమెకు భారీ ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ఇక నిన్ననే ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా మారి తెరకెక్కిస్తోన్న చిత్రంలో మమితానే లీడ్ హీరోయిన్‌గా త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. ఇక ఈ సమయంలో మమితా సోషల్ మీడియాకి బ్రేక్ చెప్పడం సంచలనంగా మారింది. గ్లామర్ ఫీల్డ్‌లో ఉంటూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్న అకౌంట్లను పక్కన పెట్టడం అంటే సాధారణ విషయం కాదు. ' నా సోషల్ మీడియా అకౌంట్స్ అన్నింటికీ కొన్నిరోజులు నేను దూరంగా ఉంటున్నాను. నాకు సంబంధించిన అప్‌డేట్స్ అన్నీ మా టీమ్ కవర్ చేస్తోంది' అని మమితా తెలిపింది.

